www.velthuru.com
RNI TEL TEL/ 2019 / 78609
రంగారెడ్డి
VELTHURU TELUGU DAILY

# వెలుతురు

తెలుగు దినపత్రిక
మంగళవారం 13 మే 2025
సంపుటి :06 సంచిక : 342 , పేజీలు : 12 వెల:రూ.5/-
TELANGANA, ANDHRA PRADESH



## ఇందిరాగాంధీ లాగా పాక్‌ను కట్టడి చేయలేక పోయారు

- పోరాటం కార్యరూపం దాల్చకుండానే కాల్పుల విరమణ
- ఒక్క ట్వీట్‌తో సైన్యాన్నికట్టి పడేస్తే ఎలా: మంత్రి పొన్నం

2 లో..

## గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో సిఎం రేవంత్ భేటీ

- ఆర్టీ కమిషన్ల నియామకం..అందాల పోటీలపై వివరణ



2 లో..

## తెలంగాణలో పెట్టుబడుల వెల్లువ

- ఏడాదిన్నరలో 3లక్షల కోట్ల పెట్టుబడులు
- లక్ష వరకు ఉద్యోగావకాశాల కల్పన
- ఐటి కంపెనీ ప్రారంభోత్సవంతో సిఎం రేవంత్



**హైరాబాద్,మే12( వెలుతురు):** తాము అధికారం చేపట్టిన తరవాత తెలంగాణకు 3లక్షల కోట్ల పెట్టుబడులు సాధించామని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. అలాగే ఐటి తదితరరంగాల్లో లక్ష ఉద్యోగాల కల్పనకు అవకాశాలు కల్పించామన్నారు. సాఫ్ట్‌వేర్, లైఫ్‌సైన్సెస్ రంగాల్లో హైదరాబాద్ జీసీసీ హబ్‌గా మారిందని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని నానక్‌రామ్‌గూడలో సొనాటా సాఫ్ట్‌వేర్ సంస్థను ముఖ్యమంత్రి రేవంత్ ప్రారంభించి

2 లో..

## కాల్పుల విరమణ వెనక వాణిజ్య బెదరింపులు

- స్వయంగా ప్రకటించిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్



2 లో..

## నిరంతరాయంగా ఉపగ్రహ పర్యవేక్షణ

- 10 భారతీయ ఉపగ్రహాలకు 24 గంటలు పని
- ఇస్రో చైర్మన్ వి.నారాయణన్ వెల్లడి



**న్యూఢిల్లీ,మే12( వెలుతురు):** పాకిస్థాన్‌తో తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్న ప్రస్తుత పరిస్థితుల్లో దేశ సరిహద్దుల తీరప్రాంతాన్ని పర్యవేక్షించడానికి, రక్షించడానికి 10 భారతీయ ఉపగ్రహాలు 24 గంటలు నిర్విరామంగా పనిచేస్తున్నాయని ఇస్రో చైర్మన్ వి.నారాయణన్ తెలిపారు. కీలకమైన నిఘా డేటాను అందించడం ద్వారా పౌరులను రక్షించడంలో ఈ ఉపగ్రహాలు వ్యూహాత్మక పాత్ర పోషిస్తాయని అన్నారు.

2 లో..

# ఖబర్దార్ పాక్...చీల్చి చెండాడుతాం

- ఉగ్రవాదులను ఉసిగొల్పితే చావుదెబ్బ కొడతాం
- ఉగ్రవాదుల మాటున అణు బెదిరింపులను సహించం
- మీతో చర్చలంటూ సాగితే..ఉగ్రవాదం..పివోకే పైనే
- ఇందులో మూడో వ్యక్తి జోక్యాన్ని కూడా సహించం
- నీళ్లూ..రక్తం కలసి ఒకేచోట పారలేవు
- ఉగ్రవాదంతో వాణిజ్యం కలసి సాగలేదు
- ఆపరేషన్ సిందూర్ విజయవంతం
- పాక్‌లో ఉగ్రవాదులను చావుదెబ్బకొట్టాం
- ఉగ్రతండాలను తుదముట్టించాం
- ఉగ్రవాదులకు అండగా నిలిస్తే...ఇలాగే సమాధానం ఇస్తాం
- త్రివిధ దళాలు ఎప్పుడూ దాడులకు సిద్ధమే
- మన సైనికి శక్తిని చాటిన దళాలకు సెల్యూట్
- జాతిని ఉద్దేశించి ప్రధాని మోడీ ఉద్వేగ పూరిత ప్రసంగం






**న్యూఢిల్లీ,మే12( వెలుతురు):** ఆపరేషన్ సింధూర్‌ను తాత్కాలికంగానే పక్కన పెట్టాం..పూర్తిగా ఆపేయలేదని, ఎలాంటి టెర్ర్ అటాక్ జరిగినా ఇక దానిని యుద్ధంగానే పరిగణిస్తామని ప్రధాని మోడీ ఘాటుగా హెచ్చరించారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా పాక్ భూభాగంలో టెర్రరిస్ట్ క్యాంపులను ధ్వంసం చేశామని ప్రకటించారు. అలాగే మన సత్తా ఏమిటో ప్రపంచానికి, ముఖ్యంగా పాకిస్థాన్‌కు చాటామిన అన్నారు. ఈ క్రమంలో సైనిక దళాలకు ఆన సెల్యూట్ చేశారు. పాక్‌తో చర్చలంటూ జరిగితే... టెర్రరిజం, ఆక్రమిత కాశ్మీర్‌పైనే ఉంటుందన్నారు. ఇందులో మూడో వ్యక్తి జోక్యాన్ని కూడా సహించబోమన్నారు. ఆపరేషన్ సిందూర్ తరవాత ప్రధాని మోడీ సోమవారం రాత్రి జాతిని ఉద్దేశించి ఉద్వేగపూరిత ప్రసంగం చేశారు. టెర్రరిజం,

## బిఆర్‌ఎస్,బిజెపిలు రెండూ ఒక్కటే

- ఒకరి స్క్రిప్టు మరొకరు చదువుతారు
- వారికి ప్రజల పట్ల చిత్తశుద్ధి లేదు
- మంత్రి పొంగులేటి ఘాటు విమర్శలు



**ఖమ్మం,మే12( వెలుతురు):** బిజెపి, బిఆర్ఎస్ రెండు పార్టీలు ఒక్కటేనని, లోపాయకారిగా వారి వ్యవహారాలు ఉంటాయని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఒకరి స్క్రిప్టును మరొకరు చదువుతారని అన్నారు. జిల్లా అభివృద్ధిలో తాము చేపట్టిన

2 లో..

## తెలంగాణ అప్పులపై శ్వేతపత్రం విడుదల చేయాలి

- టీజీఐఐసీని పబ్లిక్ లిమిటెడ్ కంపెనీగా మారుస్తూ రహస్య జీవో
- లక్షా 75 వేల ఎకరాలను కుదవ బెట్టే యత్నంలో సిఎం
- మీడియా సమావేశంలో కవిత సంచలన వ్యాఖ్యలు



**హైదరాబాద్,మే12( వెలుతురు):** తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న అప్పులపై శ్వేతపత్రం విడుదల చేయాలని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. మరోవైపు కంచ గచ్చిబౌలి భూములను కుదువ పెట్టి రూ.10 వేల కోట్లు అప్పు తెచ్చారని చెప్పారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కవిత మాట్లాడారు.రేవంత్ ప్రభుత్వం రూ.1.80 లక్షల కోట్ల అప్పులు చేసింది. రూ.80 వేల కోట్లు మాత్రమే అప్పులు, వడ్డీల కోసం చెల్లించారు. మిగిలిన రూ.లక్ష కోట్లు ఎక్కడికి పోయాయి? ప్రభుత్వ అప్పులు, వ్యయంపై శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు.

2 లో..

## నేడు పాలిసెట్ ప్రవేశ పరీక్ష

- నిముషం ఆలస్యం అయినా అనుమతి లేదు




**హైదరాబాద్,మే12( వెలుతురు):** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాలిటెక్నిక్ కళాశాలల్లో ఇంజనీరింగ్, వ్యవసాయ, ఉద్యానవన, వెటర్నరీ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాలకు మంగళవారం పాలిసెట్ ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నారు. ఈ పరీక్ష కోసం రాష్ట్రవ్యాప్తంగా 276 పరీక్షా

2 లో..

## సిఎం రేవంత్‌పై ఈటెల అనుచిత వ్యాఖ్యలు

- మండిపడ్డ పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్
- భాషను మార్చుకోవాలసి సూచన



**హైదరాబాద్,మే12( వెలుతురు):** మల్కాజ్‌గిరి బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ దిగజారి మాట్లాడుతున్నారని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డిపై ఈటల రాజేందర్ వాడిన బాష చాలా దారుణంగా ఉందని మండిపడ్డారు. సోమవారం గాంధీభవన్‌లో మీడియాతో మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడారు. ఈటల రాజేందర్‌కు పదవి రాకుండా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అడ్డుపడుతుంటే ఆ ఫ్రస్టేషన్‌ను సీఎం రేవంత్‌రెడ్డిపై ఈటల రాజేందర్ చూపిస్తున్నారని మహేష్ కుమార్ గౌడ్ విమర్శలు చేశారు. దేవాలయాల భూములను కబ్జా చేశారని ఈటలపై కేసు నమోదు అయిందని మహేష్ కుమార్ గౌడ్ చెప్పారు. సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నందుకు తమ ప్రభుత్వం పడిపోతుందో ఈటల చెప్పాలని ప్రశ్నించారు. బీఆర్ఎస్‌లో

2 లో..

## ఆనాడు ఇందిర ఎవరి ఒత్తిళ్లకు తలొగ్గలేదు

- ఆమె అపరకాళిక అని వాజ్‌పేయ్ పొగిడారు
- కాంగ్రెస్ వర్కింగ్ ప్రసిడెంట్ జగ్గారెడ్డి



**హైదరాబాద్,మే12( వెలుతురు):** ప్రస్తుతం భారత్–పాకిస్తాన్ యుద్ధంపై చర్చ కంటే ఎక్కువ ఇందిరా గాంధీ ఉన్నప్పుడు జరిగిన యుద్ధం గురించే ఎక్కువగా మాట్లాడుతున్నారని టీ–పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తెలిపారు. 1971లో భారత్– పాక్ మధ్య భయంకర యుద్ధం జరిగింది.. అప్పుడు ప్రధాని ఇందిరమ్మ తీసుకున్న నిర్ణయాలు.. ధైర్యాన్ని యావత్ ప్రపంచం మెచ్చుకుంది.. ఇందిరా గాంధీ యుద్ధం చేసే సమయంలో కూడా ప్రతిపక్షంతో కూడా

3 లో..

## నర్సుల సేవలు అనన్య సామాన్యం

### రోగుల పాలిట వారు మాతృమూర్తులు

### పలువరు నర్సులను సత్కరించిన పవన్ కళ్యాణ్

**గుంటూరు,మే12( వెలుతురు):** వైద్యరంగంలో నర్సులు అందిస్తున్న సేవలు అనన్య సామాన్యమని డిప్యూటి సిఎం పవన్ కల్యాణ్ కొనియాడారు. ఫ్లోరెన్స్ నైటింగేల్ స్ఫూర్తితో.. రోగులకు స్వస్థత కలిగేలా వృత్తికి గౌరవాన్ని తీసుకువస్తున్నారని పేర్కొన్నారు. నిస్వార్థంగా వారు అందించే సేవలు వెలకట్టలేనివన్నారు. నర్సుల చేతి స్పర్శ కూడా రోగిలో మానసిక స్థయిర్యంతో పాటు సాంత్వన కలిగిస్తుందని తెలిపారు.

అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో పిఠాపురం నియోజక వర్గం పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో పని



3 లో..

## హైడ్రా దూకుడుతో పేదలు ఆగం

- చెప్పినా వినని వారిని సైకో అంటారు
- ఈటెల్ రాజేందర్ హాట్ కామెంట్స్



**హైదరాబాద్,మే12( వెలుతురు):** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపై బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ తీవ్రంగా మండిపడ్డారు. హైడ్రాతో ముఖ్యమంత్రి దారుణంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. 1965లో అల్వాల్ లో 50 ఏళ్ల క్రితం ఏర్పడ్డ ఓ కాలనీ ఉంది.. ఈ కాలనీకి ఇంటింటికీ నోటీసులు ఇవ్వడమే కాకుండా.. చివరికి గుడులకు కూడా నోటీసులు ఇచ్చారని

2 లో..

(మొదటి పేజీ తరువాయి..)

## గవర్నర్ జిష్టుదేవ్ వర్మతో సిఎం రేవంత్ భేటీ

హైదరాబాద్,మే12( వెలుతురు):
గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. సోమవారం రాజ్ భవన్ లో గవర్నర్ ను కలిసిన ఆయన రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల గురించి వివరించారు. దేశంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో అయినట్లు- తెలుస్తోంది.దీంతో పాటు- ఆర్టీఐ ఫైళ్ల క్లియరెన్స్ పై గవర్నర్ తో చర్చించిన సీఎం.. మిస్ వరల్డ్ 2025 వేడుకలకు ఆహ్వానించినట్లు- సమాచారం. దేశ సరిహద్దుల్లో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల మధ్య హైదరాబాద్ లో మిస్ వరల్డ్ వేడుకలు జరుగుతున్న క్రమంలో ఈ భేటీ ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ భేటీలో సీఎం రేవంత్ తో పాటు మంత్రి శ్రీధర్ బాబు కూడా పాల్గొన్నారు. ఇదిలా ఉండగా .. శనివారం సాయంత్రం గచ్చిబౌలీ స్టేడియంలో మిస్ వరల్డ్ 2025 72వ ఎడిషన్ అందాల పోటీల కోలాహలం మొదలయ్యింది. ఈ ఏడాది తెలంగాణ రాష్ట్రం ఆథిత్యం వహిస్తుండగా.. మే 10 నుంచి 31 వరకు హైదరాబాద్ వేదికగా జరగనున్న ఈ వేడుకను ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోంది. ఈ పోటీల్లో 120 పైగా దేశాల అందగత్తెలు, ప్రతినిధులు పాల్గొన్నారు.

## తెలంగాణలో పెట్టుబడుల వెల్లువ



మాట్లాడారు. ఏఐరెడీ డేటా సెంటర్లు, తయారీ రంగాలకు హైదరాబాద్ కేంద్రంగా మారిందన్నారు. కొత్తగా రూ.3 లక్షల కోట్ల పెట్టుబడులు, లక్షకు పైగా ఉద్యోగాలు సృష్టించినట్లు చెప్పారు. మరిన్ని ప్రపంచ స్థాయి కార్యక్రమాలను నిర్వహించాలని ప్రభుత్వం యోచిస్తోందని అన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, పెట్టుబడులు, ఉద్యోగాల కల్పన, సంక్షేమం సమతుల్యంగా సాగుతున్నాయని వివరించారు. ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా ఎదగడంలో అందరి సహకారం కోరుతున్నామన్నారు. ఈ సందర్భంగా సొనాటా సాఫ్ట్‌వేర్ సంస్థ యాజమాన్యం, ఉద్యోగులు అందరికీ శుభాభినందనలు తెలిపారు. సొనాటా సాఫ్ట్‌వేర్ అత్యాధునిక పర్యావరణ వ్యవస్థలను రూపొందించడం గర్వకారణమన్నారు. మైక్రోసాఫ్ట్, కాగ్నిజెంట్, టెక్, ఇన్ఫోసిస్, విప్రో వంటి ఐటీ- దిగ్గజాలు తమ క్యాంపస్‌లను విస్తరిస్తున్నాయని అన్నారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు, సీనియర్ సిటిజన్ల సంక్షేమం కోసం పనిచేస్తూనే.... పరిశ్రమలకు మద్దతు ఇస్తూ ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి చేస్తోందన్నారు. డిసెంబర్ 2023 నుంచి ఇప్పటి వరకు రాష్ట్రానికి కొత్తగా రూ. 3 లక్షల కోట్ల పెట్టుబడులు, 1 లక్షకు పైగా ఉద్యోగాలు సృష్టించామని 2025లో దావోస్‌లో తెలంగాణ రూ. 1.78 లక్షల కోట్ల పెట్టుబడులు రాబట్టి నంబర్ 1 రాష్ట్రంగా నిలిచిందని చెప్పారు. దేశీయంగా, అంతర్జాతీయంగా పెట్టు- బడుల ఆకర్షణలో అగ్రస్థానంలో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు పాల్గొన్నారు.

## ఇందిరాగాంధీ లాగా పాక్‌ను కట్టడి చేయలేక పోయారు

సిద్దిపేట,మే12( వెలుతురు) :
మన సైనికులు చేసిన పోరాటం ఎటువంటి కార్యరూపం దాల్చక ముందే..ఏకపక్షంగా ప్రభుత్వం కాల్పుల విరమణ ప్రకటించిందని సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లో మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ.. ముక్తకంఠంతో సైన్యానికి దేశం మొత్తం సంఘీభావం తెలిపినా, కేంద్ర ప్రభుత్వం పోరాటం ఆపివేయడం తీవ్రంగా కలిచివేసింది అన్నారు. ఒక్క ట్విట్టర్ తో దేశ సార్వభౌమత్వాన్ని ప్రశ్నార్థకంగా ప్రధాని మోడీ మిగిల్చారు.. ఇందిరాగాంధీలా దాయాది దేశాన్నీ కట్టడి చెయ్యలేక పోయారు అని సెటైర్లు వేశారు. అనాడు చిన్న చిన్న ఘటనలు జరిగితే.. అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ ను ప్రశ్నించిన మోడీ.. ఇప్పుడు చేసింది ఏంటని పొన్నం ప్రభాకర్ అడిగారు. అయితే, కేంద్ర ప్రభుత్వం చర్యలకు దేశ ప్రజలు, కాంగ్రెస్ అధిష్టానం అన్ని రకాలుగా మద్దతు ఇస్తామంటే, ట్విట్టర్ పోస్టుకు స్పందించడం అందరిని కలిచి వేసిందన్నారు. ఇక, యుద్ధ విరమణ ఎందుకు జరిగిందో పార్లమెంట్ వేదికగా చర్చలు జరగాలని రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గే కోరుతున్నారు.. చర్చలు లేకుండా ఒక ట్విట్టర్ పోస్టుతో యుద్ధ విరమణ ఎందుకు చేయాల్సి వచ్చిందో ప్రధాని మోడీ వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇక, అసదుద్దీన్ ఒవైసీ, ఎంఐఎం వాళ్ళు కూడా పాకిస్తాన్ పై చేసే దాడులకు మద్దతిస్తే, విరమణ చేసే పరిస్థితి ఎందుకు వచ్చింది అన్నారు. ఎందుకు పోరాటాన్ని అపారాని దేశ వ్యాప్తంగా చర్చ కొనసాగుతుంది.. ఒక భారతదేశ పౌరుడిగా నేను ప్రధానినీ ప్రశ్నిస్తున్నాను అని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

## కాల్పుల విరమణ వెనక వాణిజ్య బెదరింపులు

న్యూఢిల్లీ,మే12( వెలుతురు):
భారత్- పాకిస్థాన్ కాల్పుల విరమణకు అంగీకరించాయని, దీనికి తమ యంత్రాంగం మధ్యవర్తిత్వం వహించిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ వ్యవహారంలో ఆయన మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. ఉద్రిక్తతలకు తెరదించని పక్షంలో వాణిజ్యం నిలిపేస్తానంటూ ఇరుదేశాలకూ స్పష్టం చేశానని.. ఈ క్రమంలో అవి అంగీకారానికి వచ్చాయని మీడియా సమావేశంలో వెల్లడించారు. వాణిజ్యం అనే అస్త్రాన్ని తాను వాడినట్లుగా ఇతరులెవరూ వాడలేదన్నారు. భారత్- పాక్‌ల మధ్య కాల్పుల విరమణకు మా యంత్రాంగం మధ్యవర్తిత్వం వహించింది. తద్వారా రెండు అణ్వస్త్ర దేశాల మధ్య ప్రమాదకర ఘర్షణకు ముగింపు పలికింది. ఇరుదేశాల నాయకత్వం దృఢంగా, శక్తిమంతంగా ఉంది. పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకున్నారు. ఈ విషయంలో మేం చాలా సాయం చేశాం. వాణిజ్యం విషయంలోనూ అండగా ఉన్నాం. 'మీతో (భారత్, పాక్) వాణిజ్య సంబంధాలు బలోపేతం చేసుకోనున్నాం. ఉద్రిక్తతలకు ముగింపు పలకండి. అలా అయితేనే.. ముందడుగు వేస్తాం. లేకపోతే.. ఎటు-వంటి వాణిజ్యం చేయబోం' అని చెప్పాను. దీంతో ఆ రెండు దేశాలు సానుకూలంగా స్పందించాయని ట్రంప్ తెలిపారు. తాను వాడినట్లు- ఇతరులెవరూ వాణిజ్యాన్ని ఉపయోగించలేదని చెప్పారు. ఇరు దేశాలతో కలిసి కశ్మీర్ సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానని అంతకుముందు ట్రంప్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఆయన తన తొలి విడత పాలన సమయంలో కూడా కశ్మీర్ విషయంలో మధ్యవర్తిత్వం వహించడానికి సిద్ధపడ్డారు. నాటి పాక్, భారత్ ప్రధానుల వద్ద దీన్ని ప్రస్తావించారు. కానీ, భారత్ నాడు మూడో పక్షం జోక్యాన్ని సున్నితంగా తిరస్కరించింది. దీంతో ట్రంప్ ఈ విషయంలో పెద్దగా వ్యాఖ్యలు చేయలేదు.

## నిరంతరాయంగా ఉపగ్రహ పర్యవేక్షణ

మణిపూర్‌లోని ఇంఫాల్‌లో జరిగిన సెంట్రల్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ- 5వ స్నాతకోత్సవంలో ఇస్రో చైర్మన్ ప్రసంగిస్తూ ... భారతదేశపు 7,000 కిలో మీటర్ల సముద్ర తీరం, ఉత్తర భూభాగాలపై నిరంతరం నిఘా ఉంచాల్సిన అవసరం గురించి వివరించారు. మన దేశ భద్రతను నిర్ధారించుకోవాలంటే, మన ఉపగ్రహాల ద్వారా సేవలందించాలన్నారు. మన సముద్ర తీర ప్రాంతాలను మనం పర్యవేక్షించాలన్నారు. మనం మొత్తం ఉత్తర భాగాన్ని నిరంతరం పర్యవేక్షించాలని నారాయణన్ అన్నారు. శాటిలైట్లు-, డ్రోన్ -టె-క్నాలజీ లేకుండా భారతదేశం పూర్తి భద్రతా కవరేజీని సాధించలేమని నారాయణన్ స్పష్టం చేశారు. ప్రస్తుత భౌగోళిక రాజకీయ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, ముఖ్యంగా 'పొరుగువారు' ముప్పును కలిగిస్తున్నందున, రక్షణ సంసిద్ధతకు అంతరిక్ష ఆధారిత నిఘా చాలా కీలకంగా మారింది. జాతీయ భద్రతపై ఇస్రో తీసుకుంటు-న్న చర్యలను, పోషిస్తున్న కీలక పాత్రను ఆయన వివరించారు. భద్రతాపరమైన అంశాలతో పాటు- ఇస్రో ఉపగ్రహాలు వ్యవసాయం, -టె-లీ-ఎడ్యుకేషన్, -టె-లీ-మెడిసిన్, వాతావరణ అంచనాలు, పర్యావరణ పర్యవేక్షణ, ఆహార భద్రత వంటి అనేక పౌర సేవల్లోనూ కీలక పాత్ర పోషిస్తున్నాయని ఆయన వివరించారు. ముఖ్యంగా విపత్తుల సమయంలో నష్టాన్ని గణనీయంగా తగ్గించడంలో ఉపగ్రహాలు కీలకపాత్ర పోషిస్తున్నాయని చెప్పారు. గతంలో విపత్తుల వల్ల వేలాది మంది ప్రాణాలు కోల్పోతే నేడు ఆ పరిస్థితి లేదని గుర్తుచేశారు. అంతరిక్ష రంగంలో భారత్ సాధించిన ఘన విజయాలను ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. చంద్రయాన్-1 ద్వారా చంద్రుడిపై నీటి జాడలను కనుగొన్న తొలి దేశంగా భారత్ నిలిచిందని నారాయణన్ గర్వంగా ప్రకటించారు. ఇప్పటివరకు 34 దేశాలకు చెందిన 433 ఉపగ్రహాలను భారత్ విజయవంతంగా ప్రయోగించిందని తెలిపారు.

# ఖబర్దార్ పాక్...చీల్చి చెండాడుతాం

భారత్‌పై దాడులు, అమాయక ప్రజల ఉచకోతలను ప్రధానంగా ప్రస్తావించారు. పలహల్‌గామ్ ఊచకోత వ్యక్తిగతంగా తనను ఎంతగానో కలచివేసిందన్నారు. ప్రజలంతా ఒక్కటిగా ఈ ఘటనపై శాస్తి జరగాలని కోరుకున్నారని, ప్రజల ఆకాంక్షల మేరకు భారత రక్షణ దళాలు వందమంది టెర్రరిస్టులను సమూలంగా సర్వనాశనం÷- చేశాయని అన్నారు. ఉగ్రవాదులు కలలో కూడా ఊహించనంత దారుణంగా మన సైన్యం వారిని దెబ్బతీసిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. సైనికుల పరాక్రమం, సాహసాలకు సెల్యూట్ చెప్పారు. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాకిస్థాన్ చర్యలపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా తుద ముట్టిస్తామని స్పష్టం చేశారు. అణ్వాయుధాల ఆధారంగా ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తే సహించేది లేదని పాకిస్థాన్‌ను గట్టిగా హెచ్చరించారు. భారత్ నిర్ణయాలకు అనుగుణంగానే చర్చలు సాగుతాయని, ఇందులో ఎలాంటి అనుమానం లేదని ప్రకటించారు. గడిచిన నాలుగు రోజులుగా భారత సైన్యం సామర్థ్యాన్ని, సంయమనాన్ని చూస్తున్నాం. నిఘా వర్గాల సామర్థం, శాస్త్రసాంకేతిక సామర్థ్యాన్ని దేశం చూసింది. మన దేశం అసమాన వీరత్వాన్ని ప్రదర్శించింది. సైన్యం సాహసం, పరాక్రమాన్ని దేశం చూసింది. భారత రక్షణ దళాలు చూసిన ధైర్య సాహసాలు దేశానికి తలమానికం. పహల్గాంలో ఉగ్రవాదులు మతం పేరి అడిగి మరీ కుటుంబ సభ్యుల ముందు కాల్చి చంపారు. ఈ ఉగ్రదాడితో దేశమంతా నివ్వెరపోయింది. ఉగ్రవాద దాడులపై ప్రతి హృదయం జ్వలించింది. పౌరులు, పార్టీలు అన్నీ ఏకతాటిపైకి వచ్చి ఉగ్రవాదానికి వ్యతిరేకంగా నిలబడ్డాయి. భారతీయ మహిళల నుదిటిపై సిందూరం తుడిచేసే వారికి ఎలాంటి బుద్ధి చెప్పాలో అదే ఆపరేషన్ సిందూర్. ఉగ్రవాదులు కలలో కూడా ఊహించనంత దారుణంగా భారత్ దెబ్బతీసింది. ఉగ్రవాదుల శిబిరాలపై భారత మిసైళ్లు, డ్రోన్లు కచ్చితమైన లక్ష్యంతో దాడులు నిర్వహించాయి. బహావల్‌పూర్, మురుద్కే లాంటి తీవ్రవాద స్థావరాలపై దాడి చేసి భీతావహ పరిస్థితిని భారత్ సృష్టించింది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఉగ్రవాదులు, ఉగ్రవాద సానుభూతిపరులకు ఏం చేస్తుందో భారత్ చెప్పింది. పాక్ గర్వంగా చెప్పుకొనే మిసైళ్లను ధ్వంసం చేశాం. పాకిస్థాన్ విమానాలు గాల్లోకి ఎగరలేని పరిస్థితిని భారత్ తీసుకొచ్చింది. భారత్ చర్యలకు బెంబేలెత్తిపోయిన పాకిస్థాన్ కాల్పుల విరమణకు ప్రపంచం మొత్తాన్ని వేడుకుంది. పాక్ డీజీఎంవో కాల్పుల విరమణ చర్చలకు పరిగెత్తుకుంటూ వచ్చారని అన్నారు. ఓ రకంగా చెప్పాలంటే కాళ్ల బేరానికి వచ్చారని అన్నారు. రెండున్నర దశాబ్దాలుగా పాక్‌లో విచ్చలవిడిగా తిరుగుతున్న ఉగ్రవాద తండాలను ఒక్క దెబ్బతో భారత్ తుడిచిపెట్టింది. భారత్‌కు వ్యతిరేకంగా పాక్ నుంచి కుట్రలు పన్నుతున్న ఉగ్రతండాలను తుదముట్టించింది. భారత్ దెబ్బకు పాక్ నిరాశనిస్పృహల్లో కూరుకుపోయింది. అచేతనావస్థకు చేరుకుంది. దాడులతో ఏటూ పాలుపోని పాక్.. భారత్‌లోని జనావాసాలు, పాఠశాలలపై దాడికి దిగింది. పాక్ నుంచి ప్రయోగించిన డ్రోన్లు, మిసైళ్లను భారత్ క్షిపణి రక్షణ వ్యవస్థ సరిహద్దులు దాటకుండానే కూల్చేసింది. పాక్ రక్షణ వ్యవస్థలను భారత క్షిపణులు ఛిన్నాభిన్నం చేశాయి. పాక్ గర్వంగా చెప్పుకునే మిసైళ్లు, రక్షణ వ్యవస్థల్ని నిర్వీర్యం చేసింది. పాక్ వైమానిక స్థావరాలు, రాడార్ స్టేషన్లలో భారత్ మిసైళ్లు విధ్వంసం సృష్టించాయి. పాక్ యుద్ధ విమానాలు గాలిలోకి తిరగలేని స్థితిని భారత్ కల్పించంది. ఇందులో భారత స్వయం సమృద్ధికి సంబంధించిన టెక్నాలజీ కూడా ఉందన్నారు. ప్రపంచానికి తాము ఇదే చెప్పదల్చుకున్నామని అన్నారు. ఇకముందు టెర్రరిజంతో బ్లాకమెయిల్ చేస్తే ఊరుకునేది లేదన్నారు. పాక్ కూడా టెర్రిజానన్ని పక్కన పెట్టకుంటే అదే ఓనాడు ఆదేశాన్ని కబలిస్తుందని కూడా హెచ్చరించారు. ఎలాంటి దుస్సాహసానికి పాక్ తెగబడినా భారత్ దళాలు చావు దెబ్బ కొట్టేందుకు సిద్ధంగా ఉన్నాయి. సర్జికల్ ÷-టస్ట్రైక్స్, బాలాకోట్ దాడులు, ఆపరేషన్ సిందూర్.. ఉగ్రవాదంపై భారత్ వైఖరిని విస్పష్టంగా చెప్పాయి. ఉగ్రవాదంపై భారత్ షరతుల మేరకే చర్చలు ఉంటాయి. భారత్ నిర్ణయాలకు అనుగుణంగానే చర్చలు సాగుతాయి. పాకిస్థాన్ అణు బ్లాక్‌మెయిలింగ్ ఇక సహించేది లేదు. అణుశక్తి, అణ్వాయుధాల ఆధారంగా ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తే, భారత్ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించదు. ఉగ్రవాదం ఏ రూపంలో ఎక్కడ ఉన్నా భారత్ తుదముట్టించి తీరుతుందని ప్రధాని మోదీ ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్థాన్‌కు గట్టిగా హెచ్చరికలు పంపారు. ఇకపోతే భవిష్యత్‌లో పాక్‌తో టెర్రిరిజం, పివోకేలపైపే చర్చలు సాగుతాయన్నారు. అలాగే రక్తం, నీళ్లు ఒకేచోట్ ప్రవహించవన్నారు. ఉగ్రవాదం, వాణిజ్యం కలసి సాగలేవన్నారు. భారత ప్రజల రక్షణ విషయంలో రాజీలేదన్నారు. ఈరోజు బుద్ధ పూర్ణిమ అంటూ..శాంతితో పాటు శక్తి కూడా కలసి ఉంటుందన్నారు. ఈ యుగం ఉగ్రవాదానికి చోటు లేదన్నారు. అలాగే యుద్ధాలకు కూడా వర్తించదన్నారు. శాంతిని భారత్ ఎప్పుడూ కోరుకుంటుందని, అలాగని చేతులు ముడుచుకుని కూర్చోదన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో బలగాలు ఎంతో ధైర్యాన్ని ప్రదర్శించాయని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. మన సైన్యం చూపిన తెగువకు సెల్యూట్ చేస్తున్నానన్నారు. ఈ సందర్భంగా భారత సైన్యానికి, శాస్త్రవేత్తలకు సెల్యూట్ చేస్తున్నట్లు- ప్రధాని మోదీ ప్రకటించారు. అమాయక పౌరులను ఉగ్రవాదులు పొట్టన పెట్టుకున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మన దేశం వీరత్వాన్ని చాటుకుందన్నారు. మన మహిళల సిందూరాన్ని దూరం చేస్తే.. ఏమవుతుందో చూపించామని చెప్పారు. ఉగ్రవాదులపై దాడులకు సైన్యానికి పూర్తి స్వేచ్ఛ ఇచ్చామని గుర్తు చేశారు. సైన్యం చేసిన దాడికి పాకిస్థాన్ సైతం నివ్వెర పోయిందన్నారు. పాకిస్థాన్ నిఘా, సాంకేతికత భారత్ ముందు తేలిపోయిందని పేర్కొన్నారు. ఉగ్రవాదులను నియంత్రించాల్సిన పాక్ మనపై ఎదురు దాడి చేసిందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. పాకిస్థాన్ మన స్కూల్స్, ఆస్పత్రులు, గురుద్వారాలను టార్గెట్ చేసిందని వివరించారు. పాకిస్థాన్ డ్రోన్లు, మిస్సైల్స్ కూల్చివేశామని ప్రధాని మోదీ తెలిపారు. పాక్ మిస్సైల్స్ భారత్‌లోకి రాలేకపోయాయన్నారు. మనం మాత్రం పాకిస్థాన్ గుండెల్లో బాంబులు పేల్చామని చెప్పారు. పాకిస్థాన్‌లోని ఎయిర్‌బేస్‌లను సైతం ధ్వంసం చేశామన్నారు. మన దెబ్బకు పాకిస్థాన్ విలవిలలాడిపోయిందని ప్రధాని మోదీ గర్వంగా చెప్పారు. భారత్‌ను ఎదుర్కో లేక ప్రపంచ దేశాల సాయాన్ని పాకిస్థాన్ కోరిందని ఈ సందర్భంగా ప్రధాని మోదీ గుర్తు చేశారు. పాకిస్థాన్ చర్యలను బట్టే మన చర్యలు ఉంటాయని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. పాకిస్థాన్ ఎలాంటి దుస్సాహసానికి పాల్పడ్డా తిప్పికొడతామన్నారు. పాక్ అణు బ్లాక్ మెయిలింగ్‌ను ఎట్టి పరిస్థితుల్లో సహించబోమని తెలిపారు. త్రివిధ దళాలు అన్ని విధాలుగా సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు. ఉగ్రవాదం అంతానికి అన్నిరకాల వ్యూహాలతో సిద్ధంగా ఉన్నామని ప్రధాని మోదీ ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు. పాక్ తోక జాడిస్తే తీవ్ర పరిణామాలు తప్పవంటూ ఆ దేశాన్నిహెచ్చరించారు. భారత్ ఎప్పుడూ శాంతినే కోరుకుంటుందని ప్రధాని మోదీ స్పష్టం చేశారు.

## బిఆర్ఎస్,బిజెపిలు రెండూ ఒక్కటే

కార్యక్రమాల గురించి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రస్తావిస్తూ, బీజేపీ-బీఆర్ఎస్ పార్టీలపై తీవ్రమైన విమర్శలు చేశారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ఒక్కటేనని అన్నారు. ఒకరు స్క్రిప్ట్ రాస్తే మరొకరు మాట్లాడతారని ఆయన ఆరోపించారు. ప్రతిపక్ష పాత్ర పోషించడంలో తప్పులేదు. కానీ విమర్శలు చేస్తే వాటికి నిజాయితీ ఉండాలి. ప్రజలు అన్నం తినలేదన్నట్టు- బిల్డప్ ఇవ్వడం తప్ప మరొకటి కాదని స్పష్టం చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన మంత్రి.. సీతారామ ప్రాజెక్టుకు కరెంట్ కూడా ఇవ్వలేని స్థితిలో ఉండే ప్రభుత్వం ప్రజల అవసరాలపై ఎంత చిత్తశుద్ధితో పని చేసిందో చెప్పకనే చెప్పిందని అన్నారు. భూమికి బదులుగా భూమి ఇవ్వాలన్నదే ప్రభుత్వ ఉద్దేశ్యమని, కానీ తాత్కాలికంగా నగదు రూపంలో సాయం అందిస్తున్నామన్నారు మంత్రి పొంగులేటి. రెండు మూడు రోజుల్లో అందరికీ సాయం అందుతుంది. స్థలాలు పోతున్న వారికి పరిహారం ఇచ్చేలా ఏర్పాట్లు- చేస్తున్నామని తెలిపారు. ఆర్థిక పరిస్థితి బలహీనంగానే ఉన్నా, సుమారు రూ.680 కోట్లతో 16-17 కిలోమీటర్ల రి-ట్రైనింగ్ వాల్ నిర్మిస్తున్నామని ఆయన వెల్లడించారు. ఇప్పటికే 9 కిలోమీటర్ల పనులు మొదలయ్యాయి. రెండు పక్కల డ్రెయిన్, బీటీ- రోడ్ కూడా నిర్మిస్తున్నారు అని అన్నారు. గత ఆగస్టులో మున్నేరు వాగు పరివాహక ప్రాంతాల్లో వేలాది కుటు-ంబాలు వరదల్లో ఇబ్బంది పడ్డాయని, సీఎం రేవంత్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, నేను, భట్టి విక్రమార్క కలిసి ఐదు ఆరు రోజులు అక్కడే పర్యవేక్షించా మన్నారు. ఈ ప్రభుత్వం, గత ప్రభుత్వాలాగా జీవో ఇవ్వడంలో కాదు.. పనులు మొదలు పెట్టడంలో నిబద్ధత చూపుతోంది అన్నారు. ఇల్లు కోల్పోయిన పేదలకు స్థలాలు, ఇళ్లు అందిస్తాం. ఇరిగేషన్ భూములు ఉన్నవారు వాటిని ఇవ్వాలి. ప్రభుత్వంలో ఉద్యోగులు కూడా మా కుటుంబ సభ్యులేనని అన్నారు. సమస్యలను ఒప్పుకోకుండా ఎదుర్కోవడం సరైన పద్ధతి కాదు అని వ్యాఖ్యానించారు.

## తెలంగాణ అప్పులపై శ్వేతపత్రం విడుదల చేయాలి

తెలంగాణ ఆత్మగౌరవాన్ని కించపరిచేలా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారని భారాస ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. టీజీఐఐసీలో 1.75 లక్షల ఎకరాలను కేసీఆర్ అందుబాటులో ఉంచారని చెప్పారు. ప్రస్తుత ప్రభుత్వం ఆ భూమిని కుదువపెట్టాలని కుట్ర చేస్తోందని విమర్శించారు. టీజీఐఐసీని పబ్లిక్ లిమిటెడ్ కంపెనీగా మారుస్తూ రహస్య జీవో ఇచ్చారని ఆరోపించారు. అన్ని భూములను స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో కుదువపెట్టేలా జీవో తీసుకొచ్చారన్నారు. టీజీఐఐసీని పబ్లిక్ లిమిటెడ్ కంపెనీగా మారిస్తే ఎందుకు దాచారో సీఎం జవాబివ్వాలని డిమాండ్ చేశారు. స్టాక్ ఎక్ఛ్సేంజ్‌లో పెట్టాక 1.75 లక్షల ఎకరాలకు ఎవరిది బాధ్యతని ప్రశ్నించారు. నిపుణుల సిఫార్సు లేకుండా చేస్తే జీవోను ఉపసంహరించుకోవాలి. భూములు కుదువ పెట్టి.. వచ్చిన డబ్బు పక్కదారి పట్టించడమే ఈ ప్రభుత్వ లక్ష్యంగా కనిపిస్తోందని మండిపడ్డారు. లక్షా 75వేల ఎకరాలను తాకట్టు- పెట్టేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్లాన్ వేశారని, తన వద్ద నిర్దిష్టమైన ఆధారాలు ఉన్నాయని పేర్కొన్నారు. కంపెనీ హోదాను మార్చడం ద్వారా మరిన్ని వేల కోట్ల రుణం పొందాలన్నది ప్రభుత్వ ఆలోచన అని అన్నారు. తెలంగాణ భూములను స్టాక్ ఎక్సేంజిలో కుదువపెట్టే కుట్ర జరుగుతోందని, పెద్ద మొత్తంలో అప్పులు తీసుకోడానికి టీ-జీఐఐసీ ద్వారా ద్వారాలు తెరిచారని కవిత అన్నారు. కంపెనీ హోదా మార్పు విషయాన్ని ప్రజలకు చెప్పకుండా ఎందుకు దాచిపెట్టారని ఆమె ప్రశ్నించారు. తెలంగాణ భూములను స్టాక్ ఎక్సేంజ్‌లో తాకట్టు- పెట్టాల్సిన అవసరం ఏమొచ్చిందన్నారు. స్టాక్ ఎక్సేంజ్‌లో నష్టం జరిగితే తెలంగాణలో జమా చేసుకున్న భూముల భవితవ్యం ఏమిటని ప్రశ్నించారు. తెలంగాణ ప్రజల భవిష్యత్తుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కనీస ఆలోచన చేయకపోవడం దారుణమన్నారు. టీ-జీఐఐసీని పబ్లిక్ లిమిటెడ్ కంపెనీగా మార్చే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కవిత డిమాండ్ చేశారు. గత 16 నెలల కాంగ్రెస్ పాలనలో సీఎం రేవంత్ రెడ్డి రూ 1.8 లక్షల కోట్లకుపైగా అప్పులు చేశారని, తెచ్చిన అప్పులతో ఒక్క పథకాన్ని కూడా సంపూర్ణంగా అమలు చేయలేదని, అభివృద్ధికి వెచ్చించలేదని విమర్శించారు. తులం బంగారం ఇవ్వలేదని, మహాలక్ష్మీ పథకాన్ని అమలు చేయలేదని, ఏమీ చేయలేదని తీవ్ర స్థాయిలో విమర్శించారు. గతంలో చేసిన అప్పులకు కేవలం రూ. 80 వేల కోట్లు మాత్రమే ఈ ప్రభుత్వం తిరిగి చెల్లించిందని ఎమ్మెల్సీ కవిత అన్నారు. నేను పార్టీ బలోపేతం కోసమే పని చేస్తున్నా. 47 నియోజకవర్గాల్లో పర్యటనలో వచ్చిన అభిప్రాయాలే చెబుతున్నా. పార్టీపై ప్రజల్లో నమ్మకం పెరుగుతోంది. పార్టీలో నాపై కొందరు దుష్ప్రచారం చేస్తున్నారు.. అది సరికాదు. సమయం వస్తే అన్నీ బయటకు వస్తాయి. నన్ను రెచ్చగొడితే ఇంకా గట్టిగా స్పందిస్తాను. నాపై దుష్ప్రచారం విషయంలో పార్టీ స్పందిస్తుందని భావిస్తున్నానని కవిత తెలిపారు.

## నేడు పాలిసెట్ ప్రవేశ పరీక్ష

కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు కన్వీనర్ తెలిపారు. పాలిసెట్ - 2025కు రాష్ట్రవ్యాప్తంగా 1,06,716 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నట్లు- పేర్కొన్నారు. మంగళవారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు పాలిసెట్ పరీక్ష జరుగుతుందని, విద్యార్థులను పరీక్షా కేంద్రంలోకి ఒక గంట ముందుగానే అంటే ఉదయం 10 గంటలకే అనుమతిస్తామని తెలిపారు. విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. పరీక్ష ప్రారంభం అయిన తర్వాత ఒక్క నిమిషం ఆలస్యమైనా విద్యార్థులను పరీక్షా కేంద్రంల్లోకి అనుమతించమని స్పష్టం చేశారు. పాలిసెట్‌కు హాజరయ్యే విద్యార్థులలో హాల్ టికెట్‌పై ఫోటో ప్రింట్ కానివారు ఒక పాస్‌పోర్టు సైజు ఫోటో, ఏదైనా గుర్తింపు కార్డు తీసుకురావాలని తెలిపారు. విద్యార్థులు తమ వెంట పెన్సిల్, ఏరైజర్, బ్లూ లేదా బ్లాక్ బాల్ పెన్ తప్పక తీసుకొని రావాలని సూచించారు. పరీక్ష కేంద్రంలోకి సెల్ ఫోన్ కానీ, ఏ ఇతర ఎలక్ట్రానిక్స్ వస్తువులు కానీ అనుమతించబడవని పేర్కొన్నారు. ఇంజనీరింగ్ డిప్లొమా చేయాలనుకునే వారు గణితం 60 మార్కులు, భౌతిక శాస్త్రం 30 మార్కులు, రసాయన శాస్త్రం 30 మార్కులకు పరీక్ష రాయవలసి ఉంటుందని, వ్యవసాయం, ఉద్యానవన, వెటర్నరీ డిప్లొమా చేయాలనుకునే వారు అదనంగా జీవశాస్త్రంలో మరో 30 మార్కులకు పరీక్ష రాయవలసి ఉంటు- ందని తెలిపారు. ఆన్సర్ షీట్ లోని రెండు వైపుల వివరాలను పూర్తి చేసి సంతకం చేయవలసి ఉంటుంది. ఇక పరీక్ష కేంద్రాన్ని గుర్తించడానికి విద్యార్థులు ఈ సూచనలను అనుసరించాలి. అందులో మొదటగా ఆండ్రాయిడ్ స్మార్ట్ ఫోన్ల ద్వారా గూగుల్ ప్లే స్టోర్ నుండి యాప్ ను డౌన్లోడ్ అండ్ ఇన్‌స్టాల్ చేసి, పరీక్షా కేంద్రం లోకేషన్, సెంటర్ తెలుసుకోవచ్చని అన్నారు.

## హైడ్రా దూకుడుతో పేదలు ఆగం

పేర్కొన్నారు. ఒక తరం త్యాగం చేస్తే.. రెండో తరం ఇల్లు కట్టుకుంది.. మూడో తరం చదువుకుంటోంది అని గుర్తు చేశారు. బాలాజీ నగర్, అరుంధతి నగర్ లో ఇలా ఉంది పరిస్థితి.. ఇక, ప్రజల జీవనంలో మంచి మార్పు వస్తదని ముఖ్యమంత్రిని చేస్తే.. నేను ఎవరు చెప్పినా వినను.. నాకు నేను నిర్ణయం తీసుకుంటానంటున్నాడు.. హైడ్రా పేరుతో పక్కా ఇల్లు కూలగొట్టుడే.. అడ్డమొచ్చిన వాళ్లను బుల్డోజర్లతో తొక్కవలసిందే అన్నట్లుగా రేవంత్ రెడ్డి స్టేట్ మెంట్ ఇస్తున్నాడని ఎంపీ ఈటల అన్నారు. ఇంటెలిజన్స్ వ్యవస్థ అయినా ఇక్కడి ప్రజల పరిస్థితి చెప్తుంటరు కదా.. అయినా సీఎం రేవంత్ ఎందుకు వినడం లేదని బీజేపీ ఎంపీ ఈటల ప్రశ్నించారు. ఎవరు చెప్పినా వినని వారిని నాయకుడు అనరు.. సైకో అంటారని విమర్శించారు. ఇక, ప్రజలు కంటి మీద కునుకు లేకుండా బాధపడుతూ.. ఆత్మహత్య చేసుకుంటుంటే.. నవ్వే వాళ్లను సైకో అంటారు.. కోర్టుల్లో అడ్వకేట్లు- వాదిస్తరు.. అంతిమ న్యాయనిర్ణేత జడ్జిది ఉంటది.. ప్రజాస్వామ్యంలో ఏ పార్టీ కర్తవ్యం ఆ పార్టీకి ఉంటది.. ఆయా పార్టీల ఎజెండా ఆయా పార్టీలకు ఉంటది.. కానీ, అంతిమంగా న్యాయ నిర్ణేతలు ప్రజలే ఉంటారు అని ఎంపీ ఈటల రాజేందర్ సూచించారు.

## సిఎం రేవంత్‌పై ఈటెల అనుచిత వ్యాఖ్యలు

తరిమేస్తే బీజేపీలోకి ఈటల రాజేందర్ పోయారని అన్నారు. మళ్లీ బీఆర్ఎస్‌లోకి వెళ్లే ఆలోచనలో ఈటల రాజేందర్ ఉన్నారని ఆరోపించారు. ఒక్క విజిల్ వేస్తే ఈటల సంగతి ఏంటో తమ కార్యకర్తలు చూసుకుంటారని హెచ్చరించారు. రాష్ట్రాన్ని దోచుకున్న దొంగల్లో ఈటల ఒకరని ఆరోపించారు. ఈటల రాజేందర్, మాజీ మంత్రి కేటీ-ఆర్ వాఖ్యలు ఒకేలా ఉన్నాయని మహేష్ కుమార్ గౌడ్ విమర్శలు చేశారు. విమర్శలు చేసేమందుకు జాగ్రత్తగా మాట్లాడాలని అన్నారు. బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డిని విమర్శించడంపై మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. ఆయన ఏ కులం అనేది క్లారిటీ- ఇవ్వాలని డిమాండ్ చేశారు. ముదిరాజా లేక రెడ్డి నా అనేది.. బీజేపీలో పదవులు రాలేదని మాపై అక్కసు ఎందుకని ప్రశ్నించారు. ఈటల అంటే నాకు కొంచెం గౌరవం ఉండేది.. కేసీఆర్, ఈటల వల్లనే కదా రాష్ట్రం అప్పుల పాలైంది అని ఆరోపించారు. నువ్వు భూములు కబ్జా చేయలేదా? కేసులు లేవా? అని అడిగారు. నీ హయంలోనే కదా భూములు కబ్జా అయ్యింది.. బీజేపీలో ఈటల ఇమడలేక పోతున్నారు.. కేసీఆర్ వైపు ఈటల చూస్తున్నట్టు ఉంది ఆయన మాటలు చూస్తుంటే.. సీనియర్ నాయకుడివి... సీఎం మీద అట్లా మాట్లాడొచ్చా?.. మీ భాష అక్షేపణీయం.. ఇన్నేళ్ల రాజకీయ జీవితంలో ఏం నేర్చుకున్నారు అని మహేష్ గౌడ్ పేర్కొన్నారు. ఈటల రాజేందర్ సంస్కారవంతంగా మాట్లాడాలి కదా? అని పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ పేర్కొన్నారు. కేసీఆర్ అలీబాబా 420 టీంలో నువ్వు ఒక మెంబర్ వే అని ఆరోపించారు. కేటీఆర్ లాగే మాట్లాడుతున్నాడు ఈటల.. రాష్ట్ర అభివృద్ధికి అడ్డుపడుతుంది కిషన్ రెడ్డి, ఈటల కాదా?.. బీసీ అని చెప్పుకుంటారు మీరు... కానీ మిమ్మల్ని ఎవరు బీసీ బిడ్డలుగా గుర్తించడం లేదు.. తెలంగాణ ప్రభుత్వం చేసిన కులగణన కేంద్రం వద్దకు ఎందుకు తీసుకు వెళ్లలేదని అడిగారు. ఒక్క ముదిరాజ్ బిడ్డని అయినా రాజకీయంగా ఎదగనిచ్చారా అని ప్రశ్నించారు. ప్రభుత్వం తప్పులు చేస్తే చెప్పండి సరిదిద్దుకుంటాం.. కానీ, భాష, పద్ధతి మార్చుకో అని ఈటల రాజేందర్ కు ఎమ్మెల్సీ మహేష్ గౌడ్ వార్నింగ్ ఇచ్చారు.

### ఆనాడు ఇందిర
## ఎవరి ఒత్తిళ్లకు తలొగ్గలేదు

విమర్శలు రాకుండా చేశారని పేర్కొన్నారు. ఈ మధ్య జరగుతున్న పాకిస్తాన్-ఇండియా మధ్య యుద్ధంతో ఇందిరా గాంధీ జ్ఞాపకం వచ్చిందన్నారు. రాజకీయాలకు అతీతంగా ఇందిరమ్మ నిర్ణయాలపై ఇప్పుడు చర్చ జరుగుతుంది అని జగ్గారెడ్డి తెలిపారు. అయితే, అమెరికా అప్పట్లో కూడా యుద్ధం ఆపాలని చూసింది.. కానీ ఇందిరాగాంధీ ఊరుకోలేదని జగ్గారెడ్డి పేర్కొన్నారు. భారతదేశ ప్రజల నిర్ణయంలో తలదూర్చొద్దని బాహాటంగానే చెప్పారు.. తప్పని పరిస్థితిలో పాకిస్తాన్ ప్రధాని తల వంచారని గుర్తు చేసుకున్నారు. ఇక, అప్పుడు ఇందిరమ్మను అటల్ బిహార్ వాజ్ పాయ్.. అపర కాళీ అని ప్రశంసించారు.. పార్లమెంట్ లో రాజకీయాలకు అతీతంగా వాజ్ పాయి ఇందిరా గాంధీని పొగిడారు అని చెప్పుకొచ్చారు. కులం, మతం కాదు.. అందరూ ఆమెను అభినందించారని చెప్పుకొచ్చారు. ఇందిరా గాంధీ వస్తున్నారంటే.. మూడు రోజుల ముందే సభ పెట్టే స్థలంలో ప్రజలు ఉండే వారు.. నేను చిన్నగా ఉన్నప్పుడు ఆర్ఎస్ఎస్ శాఖకి పోయేవాడ్ని.. మా ఇంట్లో మా అమ్మ దుర్గామాత ఫోటో పక్కన ఇందిరా గాంధీ ఫోటో పెట్టి పూజించేది అన్నారు. గొప్ప కోసం కాదు.. నిజాలు కాబట్టి చెప్తున్నాను అని మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి చెప్పారు. ఇక, ఆ రోజుల్లో ఇందిరా గాంధీ అంటే ఇండియా గాంధీ అని పిలిచే వాళ్లు అని టీ-పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తెలిపారు. రాహుల్ గాంధీ కుటు-ంబం చరిత్ర ఇది.. ఇప్పుడు జరుగుతున్న యుద్ధంపై కంటే ఎక్కువ చర్చ ఇందిరమ్మ చేసిన యుద్ధం గురించి మాట్లాడుతున్నారు.. కాగా, బీజేపీ మాట్లాడే దానికి తోక, తొండం ఉండదు.. బీజేపీ వాళ్లకు ఏడ్వడం ఎక్కువ, చేయడం తక్కువని సె-టైర్లు వేశారు. అమెరికా వద్దంటే ఇప్పుడున్న బీజేపీ ప్రభుత్వం ఎందుకు యుద్ధం ఆపిందని ప్రశ్నించారు. మరోవైపు, బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ సీఎం రేవంత్ ని విమర్శించడం అంటే కాంగ్రెస్ పార్టీని తిట్టినట్లేనని చెప్పుకొచ్చారు. ప్రతీ పనికి మాలిన మాటలకు కౌంటర్ ఇవ్వాల్సిన అవసరం లేదు.. నేను 19 ఏండ్ల క్రితం కౌన్సిలర్ నీ.. అప్పుడు ఈటల ఎక్కడ ఉన్నాడని ప్రశ్నించారు. నేను రౌడీలకు రౌడీ నీ.. మంచోడికి మంచివాడిని అన్నారు. కేసీఆర్ పార్టీ పెట్టకపోతే...ఈ-టె-ల ఎవరు?.. ఎవరో పుణ్యమాని లీడర్ అయ్యావు నువ్వు అని జగ్గారెడ్డి విమర్శలు గుప్పించారు.

## నర్సుల సేవలు అనన్య సామాన్యం

చేస్తున్న స్టాఫ్ నర్సులతో ఆయన సమావేశం అయ్యారు. ఉత్తమ సేవలు అందించిన ఎనిమిది మందిని సత్కరించారు. వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. నిస్వార్థంగా నర్సులు అందించే సేవలు వెలకట్టలేనివని ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. విధి నిర్వహణలో ఎంతోమంది రోగుల ప్రాణాలు కాపాడుతున్న నర్సుల సేవలను ఎవరూ మరిచిపోరని ఆయన ప్రశంసించారు. విధి నిర్వహణలో ఎంతో మంది రోగుల ప్రాణాలు కాపాడుతున్న నర్సుల సేవలను ఎవరూ మరచిపోరు. మీరు పడే శ్రమ, కష్టం నాకు తెలుసు. కొవిడ్ సమయంలో ప్రాణాలను సైతం లెక్క చేయకుండా విధులు నిర్వర్తించిన విధానం మరువలేం. ఇటీవల సింగపూర్‌లో నా కుమారుడు మార్క్ శంకర్ ప్రమాదానికి గురై ఆసుపత్రిలో ఉన్న సమయంలో అక్కడ నర్సులు చేసిన సేవలు చూసినప్పుడు మరోసారి మీ కష్టం గుర్తుకువచ్చింది. మిమ్మల్ని కలసి మీరు అందించే సేవలు మరచిపోలేనివి అని చెప్పి కృతజ్ఞతలు చెప్పాలనుకున్నాను. అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని పురస్కరించుకుని కలిసే అవకాశం రావడం ఆనందాన్నిచ్చింది. నా దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను వైద్యఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ దృష్టికి తీసుకువెళ్తానని తెలిపారు. ఇదిలావుంటే అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా ఏపీ వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ సోషల్ మీడియా ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. నర్సుల వృత్తికి గౌరవాన్ని, ఖ్యాతిని తెచ్చిన ఫ్లోరెన్స్ నైటింగేల్ జయంతిని పురస్కరించుకొని అంతర్జాతీయ నర్సుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల ఆరోగ్య సంరక్షణలో నర్సుల కృషి, సేవ అమోఘమని కొనియాడారు. పేషంట్లను సొంత మనిషిలా చూసుకుంటూ.. అవసరమైన చికిత్సలో ఆసరాగా నిలుస్తున్న నర్సులు.. చిరునవ్వుతో, మానవత్వంతో సేవలందించే ప్రతి నర్సుకీ హృదయపూర్వక వందనాలు అని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు.

## భూభారతి పైలట్ మండలాల్లో వేగవంతంగా భూసమస్యల పరిష్కారం

*ఆ నాలుగు జిల్లాల కలెక్టర్లతో రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వీడియో కాన్ఫరెన్స్*



**హైదరాబాద్ వెలుతురు మే 12 :**
భూ భారతి చట్టాన్ని ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్న మద్దూర్, లింగంపేట, వెంకటాపూర్, నెలకొండపల్లి నాలుగు మండలాల్లో వచ్చిన దరఖాస్తులను క్షుణంగా పరిశీలించి త్వరితగతిన భూ సమస్యలను పరిష్కరించాలని రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. భూభారతి అమలుపై సోమవారం నాడు ములుగు, కామారెడ్డి, ఖమ్మం, నారాయణపేట జిల్లా కలెక్టర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారి నేతృత్వంలో తెలంగాణ ప్రభుత్వం దార్శనికతతో తీసుకువచ్చిన భూభారతి చట్టం తో భూ సమస్యల పరిష్కారానికి మార్గం సులువు అయిందన్నారు. రైతులు ఏ కోర్టుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా రెవెన్యూకార్యాలయంలోనే వాళ్ళ సమస్యకు పరిష్కారం లభిస్తుందని. ప్రజల వద్దకే అధికారులు వచ్చి పైసా ఖర్చు లేకుండా వారి భూ సమస్యలను పరిష్కారం చూపిస్తుందని అన్నారు.

దరఖాస్తులపై లోతైన పరిశీలన

రెవెన్యూ సదస్సు లలో వచ్చిన దరఖాస్తులలో వేటినైనా తిరస్కరించాల్సి వస్తే లోతుగా, క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణయం తీసుకోవాలని. దరఖాస్తులను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ చేయాలని సూచించారు. ఈ రోజు నుంచి తహశీల్దార్లకు ఆన్‌లైన్ నమోదు సౌకర్యం కల్పించాం. నాలుగు జిల్లాల పరిధిలో వచ్చిన దరఖాస్తులు, ప్రధాన సమస్యలపై చర్చించి నెలాఖరు కల్లా ఒక పరిష్కారానికి రావాలి. దరఖాస్తుల పరిశీలనకు సంబంధించి ఇతర ప్రాంతాల నుంచి అవసరమైన నైపుణ్యవంతులైన సిబ్బందిని పంపించేలా చర్యలు తీసుకోవాలని సమావేశంలో పాల్గొన్న ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్‌కు మంత్రిగారు సూచించారు.

ఇందిరమ్మ ఇండ్ల విషయంలోకూడా ఎప్పటికప్పుడు అర్హుల జాబితాలను ఆయా జిల్లాల ఇన్‌ఛార్జి మంత్రులకు పంపించి ఆమోదం తీసుకోవాలి. అంతేగాక వీలైనంత త్వరగా ఇండ్ల నిర్మాణం ప్రారంభించేలా చూడాలి. సమావేశంలో సిసిఎల్ఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ మకరంద్ కూడా పాల్గొన్నారు.

# ప్రజలకు మరింత చేరువగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు

- అమలు లోకి మరో 25 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్
- ప్రజలకు సంతృప్తికర సేవలే అంతిమ లక్ష్యం
- రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**హైదరాబాద్ వెలుతురు మే 12:**
ప్రజలకు అత్యుత్తమ సేవలు అందించాలన్న లక్ష్యంతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను ప్రజలకు మరింత చేరువచేస్తున్నట్లు రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్న ప్రభుత్వ ఆలోచనలు, ఆకాంక్షలకు అనుగుణంగా అధికారులు పని చేయాలని కోరారు. రెండవ దశలో భాగంగా రాష్ట్రం లో 25 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో సోమవారం నాడు స్లాట్ బుకింగ్ విధానం ప్రారంభమైంది. మొదటి దశలో ని 22 సబ్ రిజిస్టర్ కార్యాలయాలలో, రెండో దశలో 25 సబ్ రిజిస్టర్ కార్యాలయాలలో స్లాట్ బుకింగ్ విధానాన్ని మంత్రి గారు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ ఈరోజుతో 47 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఈ విధానం అమలులోకి వచ్చిందని, వచ్చేనెలలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ విధానం అమలు చేస్తామన్నారు. రిజిస్ట్రేషన్‌కు వచ్చి గంటల తరబడి చెట్ల కింద నిరీక్షించి క్యూ లైన్లలో నిల్చోనే పరిస్థితికి అడ్డుకట్ట వేసేందుకు, సమయాన్ని ఆదా చేసేందుకు, పారదర్శకతను తీసుకురావడానికి ఈ స్లాట్ బుకింగ్ విధానాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. త్వరలో క్యూలైన్లకు గుడ్‌బై చెప్పే రోజులు వస్తాయని దళారులు ప్రమేయం కూడా ఉండబోదన్నారు. ఈ స్లాట్ బుకింగ్ ద్వారా కేవలం 15 నిమిషాలలోనే రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి అవుతుండడం పట్ల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. రిజిస్ట్రేషన్ శాఖ అధికారిక వెబ్ సైట్ registration.telangana.gov.in స్లాట్ బుకింగ్ మాడ్యూల్ ద్వారా ఏరోజు వీలుంటే ఆరోజు ఆ సమయానికి వచ్చి రిజిస్ట్రేషన్ చేయించుకునేలా స్లాట్ బుకింగ్ ఉపయోగపడుతుందని అలాగే సేవల్లో జాప్యం, సిఫార్సులు, దళారుల జోక్యం లేకుండా ప్రజలు మెరుగైన సేవలు అందుతాయని అన్నారు. ప్రజల సౌకర్యార్థం అవసరమైన చోట రిజిస్ట్రార్ల సంఖ్యకూడా పెంచుతున్నామని మంత్రిగారు వివరించారు.



**స్లాట్ బుకింగ్ అనుభవాలు:-**

### 10 నిముషాల్లోనే రిజిస్ట్రేషన్ పూర్తి

( సంతోష్‌కుమార్ రెడ్డి - ఉప్పల్ ఎస్.ఆర్. వో ఆఫీస్)

ఉప్పల్ సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో నా ఇంటి రిజిస్ట్రేషన్ కోసం శుక్రవారమే స్లాట్ బుకింగ్ చేసుకున్నాను. ఐఐసిటీ కాలనీ-బోడుప్పల్ లో ఉంటున్న నేను రిజిస్ట్రార్ ఆఫీసుకు వెళ్లినంత సమయం కూడా అక్కడ రిజిస్ట్రేషన్ ఆఫీసులో పట్టలేదు. కేవలం 10 నిముషాల్లోనే రిజిస్ట్రేషన్ పూర్తయింది. మొత్తం అరగంట వ్యవధిలోనే డాక్యుమెంటు తీసుకొని వచ్చేశాం. నిజంగా ఈ విధానం చాలా బాగుంది. దీనివలన ఎక్కడా ఇబ్బంది పడలేదు సరికదా సమయం చాలా ఆదా అయింది. సో హ్యాపీ

### 2-3 రోజులు పట్టే పని ఇప్పుడు అరగంటలోనే

: ఎ. శ్రీలత ( కాప్రా- ఎస్.ఆర్. వో ఆఫీస్)

వడ్డేపల్లికి చెందిన మేము సోమవారం కాప్రా ఎస్.ఆర్. వో ఆఫీస్ లో స్లాట్ బుకింగ్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకున్నాం. గతంలో రిజిస్ట్రేషన్‌కు ఒక రోజంతా ఉండేవారం. తరువాత 2 నుంచి 3 రోజుల తర్వాత మాకు రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు ఇచ్చేవారు. ఇప్పుడది లేదు రిజిస్ట్రేషన్ 15 నిముషాల్లో పూర్తవడం, మరో 15 నిముషాల్లో డాక్యుమెంట్లు సిద్ధం కావడం చాలా బాగుంది. రద్దీ లేకుండా ప్రశాంత వాతావరణంలో పని పూర్తయింది. దీనినే కొనసాగించడం ఎంతో ఉత్తమం

### ఒకేసారి రిజిస్ట్రేషన్ - మ్యుటేషన్ చాలా సౌకర్యవంతం

: సరళ ఎన్. సరళ ( హనుమకొండ -ఎస్.ఆర్. వో ఆఫీస్)

హనుమకొండ ఎస్.ఆర్. వో ఆఫీస్ లో సోమవారం ప్రారంభమైన స్లాట్ బుకింగ్ వలన ఒకేసారి రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ కూడా జరగడం చాలా సౌకర్యంగా అనిపించింది. గతంలో రిజిస్ట్రేషన్ ఒక తంతు అయితే మ్యుటేషన్ మరో తంతుగా మూడు రోజులకు మించి జరిగేది. కానీ కొత్త స్లాట్ విధానం వలన మా ప్లాట్ రిజిస్ట్రేషన్ , మ్యుటేషన్ కూడా జరిగిపోయింది. డాక్యుమెంట్ రైటర్ సాయంతో మేం స్లాట్ బుక్ చేసుకున్నాం. మాకు ఎక్కడా అదనపు ఖర్చులు లేవు. ఈ రోజు ఉదయం స్లాట్ బుక్ చేసుకున్నాం. ఇదే రోజు మొత్తం పని పూర్తయింది. సూపర్ సిస్టమ్!

### అధికారుల సహకారం బాగుంది

: ( ఎ. భారతమ్మ కల్వకుర్తి ఎస్. ఆర్.వో ఆఫీస్)

కల్వకుర్తి ఎస్. ఆర్.వో ఆఫీస్ లో సోమవారం మా ఇంటిస్థలం కొనుగోలుకు సంబంధించిన రిజిస్ట్రేషన్ జరిగింది. నిన్ననే స్లాట్ బుక్‌చేయించాం. గతంలోలా డాక్యుమెంట్ రైటర్ల హవా కనిపించలేదు. అధికారులు చాలా బాగా సహకరించారు. పని చాలా తొందరగా పూర్తయింది. మొదటి నుంచి స్లాట్ బుకింగ్ కు అవసరమైన డాక్యుమెంట్లను అప్‌లోడ్ చేయడం వంటి పనుల కారణంగా హడావుడి లేకుండా రిజిస్ట్రేషన్ జరిగిపోయింది. ఇటువంటి విధానాలు ప్రజలకు ఉపయోగపడుతున్నాయని మాతో పాటు రిజిస్ట్రేషన్‌కు వచ్చిన వారు కూడా చెబుతున్నారు.



ఉప్పల్ ఎస్.ఆర్. వో కార్యాలయంలో సోమవారం స్లాట్ బుకింగ్ తో రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకొని ఎస్ ఆర్ వో నుంచి డాక్యుమెంట్లు అందుకుంటున్న సంతోష్‌కుమార్ రెడ్డి దంపతులు

# ఆపరేషన్ సింధూర్ విజయవంతం

- ఉగ్రస్థావరాలు లక్ష్యంగా భారత్ దాడి
- పాక్లోని పౌరులకు నష్టం కలగకుండా దాడులు
- ఆధునిక వ్యవస్థతో పాక్‌ను నిర్వీర్యం చేశాం
- అణుస్థావరంపై దాడి తమ లక్ష్యంలో లేదు
- ఎయిర్ మార్షల్ ఎ.కె.భార్తీ వెల్లడి





**న్యూఢిల్లీ,మే12( వెలుతురు):**
పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో భారత్ చేపట్టిన ఆపరేషన్ విజయవంతమైందని ఎయిర్ మార్షల్ ఎ.కె. భార్తీ వెల్లడించారు. ఉగ్రవాద స్థావరాలే లక్ష్యంగా దాడులు చేశామన్నారు. పాక్‌లో సామాన్య పౌరులకు ఎటువంటి నష్టం జరగలేదని తెలిపారు. పాక్ వైపు నుంచి దాడులను సమర్థవంతంగా తిప్పికొట్టామన్నారు. సోమవారం న్యూఢిల్లీలో ఏర్పాటు- చేసిన విలేకర్ల సమావేశంలో పలువురు ఆర్మీ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఆ క్రమంలో ఎయిర్ ఫోర్స్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలటరీ ఆపరేషన్స్ ఎయిర్ మార్షల్ ఎ.కె.భార్తీ మాట్లాడుతూ.. మన సైన్యానికి, ప్రజలకు పెద్దగా నష్టం జరగకుండా చూశామని ఆయన పేర్కొన్నారు. దాయాది దేశంలో జరిగిన నష్టానికి పాకిస్థాన్ ఆర్మీదే బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు. అత్యాధునిక క్షిపణి రక్షణ వ్యవస్థతో పాక్ క్షిపణులు, డ్రోన్లను తిప్పికొట్టామని చెప్పారు. చైనా తయారు చేసిన పీఎల్ 15 క్షిపణిని నేలకూల్చామన్నారు. ఆపరేషన్ సింధూర్‌లో స్వదేశీ తయారీ ఆకాశ్‌ను సమర్థంగా వినియోగించామని ఎ.కె.భార్తీ వెల్లడించారు. మన కౌంటర్ సిస్టం టర్కీ డ్రోన్లనే కాదు.. దేనినైనా పడగొట్టగలమన్నారు. దేశీయ పరిజ్ఞానం గొప్పగా ఉందని తెలిపారు. ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా భారత సైన్యం పాకిస్థాన్‌లోని కిరానా హిల్స్‌ను లక్ష్యంగా చేసుకోలేదని ఎయిర్ చీఫ్ మార్షల్ ఏకే భారతి వెల్లడించారు. పాకిస్థాన్‌లోని అణుస్థావరాన్ని భారత్ లక్ష్యంగా చేసుకున్నట్లు జరుగుతోన్న ప్రచారాన్ని తోసిపుచ్చారు. ఆపరేషన్ సిందూర్‌పై త్రివిధ దళాల అధికారులు నిర్వహించిన సమావేశంలో ఈ అసత్య ప్రచారంపై స్పష్టత ఇచ్చారు. పాకిస్థాన్ తన అణ్వాయుధాలను కిరానా హిల్స్ వద్ద నిల్వ చేస్తుందని చెప్పినందుకు థ్యాంక్స్. అక్కడ ఏమైనా ఉండనీ.. మేం మాత్రం ఆ హిల్స్‌ను టార్గెట్ చేయలేదు. మేం లక్ష్యంగా చేసుకున్నామని చెప్పిన జాబితాలో అది లేదని ఎయిర్ చీఫ్ మార్షల్ వెల్లడించారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత పాక్ అణు స్థావరంపై దాడి గురించి అనేక వార్తలు చక్కర్లు కొట్టాయి. అణ్వాయుధాలను నిల్వచేసి ఉండొచ్చని చెప్తున్న హిల్స్.. సర్గోధా వైమానిక స్థావరానికి దగ్గర ఉన్నాయని వాటి సారాంశం. ఆ వైమానిక స్థావరాన్ని భారత్ టార్గెట్ చేసినట్లు- మన సైన్యం ధ్రువీకరించగానే ఆ ఊహాగానాలు మరింత ఊపందుకున్నాయి. పాక్‌లో ఇటీవల సంభవించిన భూకంపాలకు.. అణు నిల్వలు ఉంచిన ప్రదేశాన్ని ఢీకొట్టడానికి ముడిపెట్టిన సిద్ధాంతాలు చక్కర్లు కొట్టాయి. వీటన్నింటికి తాజాగా నిర్వహించిన మీడియా సమావేశంలో ఏకే భారతి చెక్ పెట్టారు. పాకిస్థాన్ సేనలు ఉగ్రవాదులకు అండగా నిలిచాయని, ఈ పోరాటాన్ని తమ పోరాటంగా మలచుకున్నాయని పేర్కొన్నారు. దీంతో భారత సైన్యం దీటుగా జవాబు ఇచ్చిందని చెప్పారు. పాకిస్థాన్ సైన్యానికి ఏదైనా నష్టం వాటిల్లితే దానికి వారే బాధ్యులని స్పష్టం చేశారు. పాకిస్థాన్ దాడుల సమయంలో భారత గగనతల రక్షణ వ్యవస్థలు శత్రుదుర్భేద్యంగా నిలిచాయని, దాయాది ఆటలు సాగనివ్వలేదన్నారు. అనంతరం పాక్‌లోని నూర్‌ఖాన్, రహీమ్‌యార్‌ఖాన్ ఎయిర్‌బేస్‌లపై దాడి దృశ్యాలను ప్రదర్శించారు. జైష్, లష్కరే నేతల పేర్లతో గందరగోళం సృష్టించేందుకు పాక్ ప్రయత్నాలు చేసిందని ఆరోపించారు. తమ పోరాటం ఉగ్రవాదులతోనే కానీ.. పాకిస్థాన్‌తో కాదని ఆయన తేల్చి చెప్పారు. అయితే ఉగ్రవాదులు కొన్నాళ్లుగా తమ వ్యూహాలను మార్చుకుంటున్నారన్నారు. ఈ యుద్ధంలో ఏయే ఆయుధాలు ఉయోగించామో వెల్లడించలేమని ఆయన పేర్కొన్నారు. ఇదోక వినూత్నమైన యుద్ధమన్నారు. గతంలోలాగా ఉండదన్నారు. సాంకేతిక పరిజ్ఞానం బాగా పెరిగిపోయిందని చెప్పారు. తమ పోరాటం తీవ్రవాదుల మౌలిక సదుపాయాలపై దాడులు చేయడంపై మాత్రమేనని స్పష్టం చేశారు. ఉగ్రవాదులకు పాకిస్తాన్ ఆర్మీ మద్దతుగా నిలబడుతోందని గుర్తు చేశారు. సరిహద్దుల వద్ద భారత వాయిసేన.. తన ఆయుధ సంపత్తితో ఎదుర్కొందని వివరించారు. ఉగ్రవాదులకు అండగా నిలిచినందుకు.. భారత వాయుసేన ఆగ్రహాన్ని పాకిస్థాన్ చవి చూడాల్సి వచ్చిందన్నారు. దేశీయంగా తయారైన గగనతల రక్షణ వ్యవస్థ పాకిస్తాన్ పంపిన డ్రోన్లను కూల్చి వేసిందని చెప్పారు. శత్రు దేశానికి సంబంధించిన దాడులు అడ్డుకోవడంలో భారత వాయిసేన సమర్థవంతంగా వ్యవహరించిందని ఆయన స్పష్టం చేశారు. పాకిస్తాన్ ప్రయోగించిన దీర్ఘ శ్రేణి క్షిపణులకు సంబంధించిన కూల్చివేసిన శకలాలను తాము దేశ ప్రజలకు చూపిస్తున్నారు. లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ మాట్లాడుతూ.. అమాయక ప్రజలపై పాక్ దాడులకు తెగబడిందని మండిపడ్డారు. పహల్గామ్‌లో అమాయక పర్యాటకులను చంపారని ఆయన గుర్తు చేశారు. అయితే తాము ముందే ఎయిర్ డిఫెన్స్ సిస్టం సిద్ధం చేశామన్నారు. మన ఎయిర్ డిఫెన్స్ బలమైన గోడలా నిలిచిందని చెప్పారు. బహుళ ఆయుధ వ్యవస్థను అధిగమించే శక్తి పాక్‌కు లేదన్నారు. పహల్గామ్ పాపానికి మూల్యం చెల్లించారంటూ పాకిస్థాన్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. భారత సైనిక స్థావరాలపై దాడి చేయడం అసాధ్యమని లెఫ్టినెంట్ గవర్నర్ రాజీవ్ వెల్లడించారు. అలాగే వైస్ అడ్మిరల్ ప్రమోద్ మాట్లాడుతూ.. నౌకాదళం పటిష్ట నిఘాతో దాడులను తిప్పికొట్టిందని చెప్పారు. గగనతల దాడులను తక్షణమే పసిగట్టి వాటిని నిలువరించామని ఆయన స్పష్టం చేశారు. ఎయిర్ క్రాఫ్ట్ కేరియర్లు, రాడర్లు సైతం వినియోగించా మని చెప్పారు. ఫ్లీట్, ఎయిర్ డిఫెన్స్‌ను సమర్థంగా వినియోగించామని పేర్కొన్నారు. డ్రోన్లు, హైస్పీడ్ మిస్సైల్స్, హెలికాప్టర్లను సైతం వినియోగించామని గుర్తు చేశారు. నౌకదళ అడ్వాన్స్ రాడార్ల ద్వారా పాక్ డ్రోన్లను గుర్తించగలిగామన్నారు. మిగ్‌లు, హెలికాప్టర్ల ద్వారా పాక్ దాడులను గుర్తించగలిమని వైస్ అడ్మిరల్ ప్రమోద్ వివరించారు.

## కరాచీ బేకరీ షాపుపై దాడి

- పేరు మార్చాలని డిమాండ్

**హైదరాబాద్,మే12( వెలుతురు):**
కేవలం హైదరాబాదులో మాత్రమే కాకుండా దేశంలోని అనేక నగరాల్లో కరాచీ బేకరీ తన వ్యాపార కార్యకలాపాలను కొనసాగిస్తున్నది. అయితే స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత విభజన సమయంలో పాకిస్థాన్ నుంచి భారత్ వచ్చిన ఒక ఫ్యామిలీ దీనిని స్థాపించిన సంగతి తెలిసిందే. అయితే పక్కన పాకిస్థానుతో భారత్ యుద్ధం చేస్తున్న సమయంలో దాయాది దేశంలోని ఒక నగరం పేరును కలిగి ఉండటంపై దుమారం కొనసాగుతోంది. ఇక అసలు విషయానికి వస్తే కరాచీ బేకరీని 1953లో సింధీ వ్యాపారవేత్త ఖాన్ చంద్ రమ్నాని స్థాపించిన సంగతి తెలిసిందే. తాము 100 శాతం ఇండియాలో పుట్టి సంస్థగా కరాచీ బేకరీ యాజమాన్యం చెబుతున్నప్పటికీ కొందరు మాత్రం సదరు వ్యాపార సంస్థపై



దాడులను మాత్రం ఆపటం లేదు. దాదాపు 70 ఏళ్ల నుంచి కరాచీ పేరుతో కొనసాగిస్తున్న వ్యాపార పేరును మార్చుకోవాలంటూ శనివారం దాదాపు 10 మంది బీజేపీ కార్యకర్తలు దాడికి దిగారు. ఈ క్రమంలో నగరంలోని వారికి చెందిన ఒక బేకరీ నేమ్ బోర్డును ధ్వంసం చేస్తూ దాడికి తెగబడ్డారు. దీనికి తోడు హైదరాబాదుతో పాటు- విశాఖలోని కరాచీ బేకరీ షాపుల ఎదుట నిరసనకారులు బిజినెస్ పేరు మార్చుకోవాలంటూ డిమాండ్ చేశారు. శత్రుదేశంలోని ఒక నగరం పేరును కొనసాగించటాన్ని వారు తప్పుపడుతున్నారు. ఈ క్రమంలోనే బీజేపీ కార్యకర్తలు శంషాబాద్ ప్రాంతంలోని ఒక కరాచీ బేకరీపై దాడి చేస్తూ పాకిస్థాన్ మర్దాబాద్, భారత్ మాతా జిందాబాద్ అంటూ నినాదాలు చేస్తూ దాడికి యత్నించిన వీడియో సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. ఈ క్రమంలో నిరసన కారులను అడ్డుకునేందుకు పోలీసులు ప్రయత్నించినప్పటికీ వారు బేకరీ పేరు ఉన్న బోర్డును ధ్వంసం చేస్తున్న విజువల్స్ సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. అయితే ఈ దాడిలో అక్కడ పనిచేస్తున్న ఉద్యోగులు సేఫ్ గా ఉన్నారని, పెద్దగా ఆస్తినష్టం కూడా జరగలేదని పోలీసులు చెప్పారు. సకాలంలో అక్కడికి చేరుకుని పరిస్థితులను అదుపులోకి తీసుకొచ్చినట్లు- వారు వెల్లడించారు. మరోపక్క బేకరీ యజమానులు ఇది తమ తాతాల కాలం నుంచి వస్తున్న వ్యాపారమని, తమకు అండగా నిలబడాలని కోరుతున్నారు. ప్రభుత్వం కూడా పేరు మార్పు విషయంలో తమకు సహకరించాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

# సంపాదకీయం..

## ట్రంప్ నమ్మదగిన అధినేత కాదు !

ప్రపంచంలో ఇప్పటకే రెండు యుద్దాలు కొనసాగుతున్నాయి. వాటిని నివారించే ప్రయత్నంలో టకరంప్ విఫలం అయ్యారు. ఎన్నికల ప్రచారంలోయుద్ధ నివారణకు కృషి చేస్తానని ట్రంప్ చేసిన హామీ విఫలం అయ్యింది. రష్యా-ఉక్రెయిన్ మధ్య యుద్దాన్ని ట్రంప్ అపలేక పోయారు. సరికదా ఉక్రెయిన్‌కు అమెరికా ఆయుధాలను సరఫరా చేసింది. అలాగే పాలస్తీనాపై ఇజ్రాయిల్ విరుచుకు పడుతోంది. అక్కడా ఇజ్రాయిల్‌కు అమెరికా ప్రత్యక్ష మద్దతు కొనసాగుతోంది. ఇజ్రాయల్ కూడా హమాస్ ఉగ్రవాదుల ఏరివేత లక్ష్యంగా యుద్ధంచేస్తోంది. ఈ యుద్దాన్ని కూడా ఆపేందుకు ట్రంప్ ప్రయత్నించలేదు. భారత్ -పాక మధ్య అసలు యుద్ధమే మొదలు కాలేదు. కేవలం కాల్పులు మాత్రమే సాగుతున్నాయి. భారత్‌పై ఉగ్రదాడి నేపథ్యంలో ఉగ్రవాదుల ఏరివేత లక్ష్యంగా ఆపరేషన్ సింధూర్ చేపట్టింది. వందమంది ఉగ్రవాదులను మట్టుబెట్టింది. అందులో భారత్ కోరుతున్న ఉగ్రవాదులు కూడా ఉన్నారు. కానీ ఎక్కడా జనావాసలు లక్ష్యంగా దాడులకు దిగలేదు. కానీ దీనికి ప్రతిగా పాకిస్థాన్ జనావాసాలు లక్ష్యంగా దాడులకు తెగబడింది. ఈ క్రమంలో భారత్ పాక్ ఎయిర్ బేస్‌లు మొదలు అనేక చోట్ల దాడులు చేయడంతో పాటు, పాక్ దాడులను సమర్థంగా తిప్పికొట్టింది. కేవలం ప్రతిదాడులకు మాత్రమే భారత్ దిగింది. ఇక్కడ యుద్ధం అన్నదే లేదు. మరి డోనాల్డ్ ట్రంప్ ఇరు దేశాల్లో జోక్యం చేసుకుని యుద్ద నివారణకు చర్యలు తీసుకున్నానని ఎలా చెబుతారు. పాక్ ఉగ్రవాదంలో అమెరికా కూడా నష్టపోయింది. ఈ తరుణంలో పాక్‌కు ఐఎంఎఫ్ రుణం ఇప్పించాల్సిన అవసరం ఏముందు. ట్రంప్‌కు ఎందుకు ఇక్కడ జోక్యం చేసుకోవాలని అనిపించిందన్నది ముందుముందు తేలనుంది. ఇకపోతే కాశ్మీర్ గురించి, భారత్ గురించి మాట్లాడే సమయంలో చరిత్ర కూడా తెలియకుండా ట్రంప్ అతితెలివితో వ్యవహరించారు. కాశ్మీర్ సమస్యల వెయ్యేళ్ల నుంచి ఉందని అంటూ తన డొల్లతనాన్ని బయటపెట్టుకున్నారు. నిజానికి కాశ్మీర్ సమస్య పరిష్కరించాలని భారత్ ఏనాడూ ఎవ్వరినీ కోరలేదు. భారత్- పాకిస్తాన్‌తో తమ వాణిజ్యాన్ని మరింత పెంచుకుంటామని అమెరికా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్ చెప్పడంలోనే ఈ తతంగం ఉందని అర్థం చేసుకోవచ్చు. తమ జోక్యంతోనే ఇరుదేశాల మధ్య కాల్పుల విరమణ సాధించామంటూ గొప్పలు చెప్పుకున్న ట్రంప్..అమెరికా అసలు లక్ష్యమేంటో ఆదివారం మరో ప్రకటన ద్వారా వెల్లడించారు. వెయ్యేళ్ల కాశ్మీర్ సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం తాము మధ్యవర్తిత్వం వహిస్తామని చెప్పారు. ఓ దేశ అధ్యక్షుడు మరో దేశ సమస్య గురించి తెలియక పోవడం దౌర్భాగ్యం తప్ప మరోటి కాదు. అదే సమయంలో భారత్, పాక్ దేశాలతో వాణిజ్య అవకాశాలను గణనీయం గా పెంచుకుంటామని అసలు విషయాన్ని నిస్సిగ్గుగా అదే ప్రకటనలో వెల్లడించారు. కేవలం తన వాణిజ్య అవసరాల కోసం పాక్, భారత్‌లను వాడుకుంటానని చెప్పినందున మనం ట్రంప్ వ్యవహారశైలి పైనా అప్రమత్తంగా ఉండాల్సిందే. మధ్యవర్తిత్వం పేరిట జోక్యాన్ని పెంచుకొని అనేక దేశాల మధ్య ఆరని చిచ్చులా ఘర్షణలు రాజేసిన అమెరికా ఇప్పుడు భారత్, పాక్ విషయంలోనూ అదే ప్రయత్నం చేస్తోందని గుర్తించాలి. ట్రంప్ తాజా పోస్టుపై భారత్ ప్రభుత్వం, అమెరికా విదేశాంగ శాఖ కూడా స్పందించలేదు. అయితే 'వెయ్యి సంవత్సరాల' భారత్-పాకిస్తాన్ వివాదం గురించి ట్రంప్ తప్పుగా ప్రస్తావించడం ఇదే మొదటిసారి కాదు. 2019లో పాకిస్తాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాశ్మీర్ సమస్యపై మధ్యవర్తిత్వం వహించడానికి సహాయం చేయమని ప్రధాని మోడీ అభ్యర్థించారని ట్రంప్ తెలిపారు. అయితే అప్పట్లో కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో దీన్ని ఖండించింది. ఇలాంటి వ్యక్తి అమెరికాకు మరోమారు అధ్యక్షుడు అయ్యాక ఇటీవల అనేక గందరగోళ చర్యలు తీసుకున్నారు. దీంతో అమెరికాలో తీవ్ర వ్యతిరేకత వచ్చింది. ప్రజలు వీధుల్లోకి వచ్చి ప్రదర్శనలు చేశారు. ట్రంప్ తీరును దుయ్యబట్టారు. ఈ క్రమంలో మనం మన జాగ్రత్తల్లో ఉండాల్సిందే. ట్రంప్ చెప్పాడని పాక్‌ను నమ్మితే ప్రమాదమని గుర్తించాల.ఇ పహల్గాంలో భారత మహిళల సిందూరాన్ని నేలరాల్చిన పాక్ ముష్కరుల స్థావరాలపై భారత సైనిక, వైమానిక, రక్షణ దళాలు క్షిపణులతో అగ్నివర్షం కురిపించాయి. ఉగ్రవాదంపై ప్రతీకారంగా 'ఆపరేషన్ సిందూర్' పేరిట జరిపిన మహోగ్ర దాడిలో పాకిస్థాన్‌గడ్డపై ఇష్టారాజ్యంగా నడుపుతున్న ఉగ్రవాద శిక్షణా స్థావరాలు సమూలంగా ధ్వసం అయ్యాయి. లక్ష్యాలను ఛేదించడంలో, శత్రుస్థావరాలను నేలమట్టం చేయడంలో మన సైనిక దళాల పాటవానికి 'సిందూర్' నిలువుటద్దంగా నిలిచింది. ఒకేసారి తొమ్మిది ఉగ్రవాద స్థావరాలపై గురిపెట్టి గట్టిగా చావుదెబ్బ కొట్టడంతో పాక్ ఉక్కిరిబిక్కిరి అయ్యింది. ఇలా గత నాలుగైదు రోజులుగా మన దళాలు చేసిన దాడులతో పాక్ దిమ్మతిరిగి పోయింది. మన సత్తా ఏమిటో తెలిసింది. అలాగే చైనా, అమెరికా ఆయుధాలు ఎలా పేలిపోయాయో చూశాం. ఎఫ్-16లను కూడా మన వాయుసేన కుప్పకూల్చింది.భారత రక్షణ దళాలు మొత్తం తొమ్మిది లక్ష్యాలను ఎంచుకోగా అందులో ఐదు పాక్ భూభాగంలో, మిగిలిన నాలుగు పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో ఉన్నాయి. ఉగ్రదాడులకు పథకాలు వేసే, ఆ దాడులను నిర్దేశించే ప్రదేశాలే లక్ష్యంగా క్షిపణుల వర్షం కురిపించినట్టు రక్షణశాఖ వెల్లడించడం విశేషం. అక్కడి ప్రజలకు, ఆస్తులకు నష్టం జరగకుండా మన సైన్యం మానవత్వాన్ని చాటిచెప్పింది. మన లక్ష్యం ఉగ్రవాద మూకల రహస్య స్థావరాలను ధ్వంసం చేయడం మాత్రమే అని ప్రపంచానికి చాటాం. అందుకే భారత వైమానిక దళం ప్రధానంగా లష్కరే తోయిబా, జైషే మహమ్మద్ సంస్థల స్థావరాలను లక్ష్యంగా క్షిపణుల వర్షం కురిపించింది. తమ వాళ్లు 14 మంది భారత్ దాడుల్లో మరణించినట్టు- జైషే మహమ్మద్ చీఫ్ మసూద్ అజర్ ప్రకటించడం గమనార్హం. తన భూ భాగాన్ని భారత వ్యతిరేక ఉగ్రవాద కార్యకలాపాలకు సురక్షిత స్థావరంగా మార్చిన పాక్ భారత్‌పై దాడిచేయబోయి దెబ్బతిన్నది. దీంతో దిక్కుతోచక అమెరికా కాళ్లు పట్టుకుంది. ఇదే అదనుగా ట్రంప్ వేలు పెట్టాడు. ట్రంపం తీరు స్వదేశంలోనే వివాదాస్పందగా ఉంది. ఈ క్రమంలో అతడి సూచనలు పాటించాల్సిన అవసరం లేదు. పాక్‌ను అంతకన్నా నమ్మాల్సిన అవసరం కూడా లేదు.

# చర్చలకు ముందురోజు ప్రశాంతత

- ఆదివారం నుంచి సోమవారం వరకు నిశ్శబ్దం
- వెనక్కి తగ్గిన పాక్..సరిహద్దుల్లో ఆగిన కాల్పుల మోత



న్యూఢిల్లీ,మే12( వెలుతురు): ఆపరేషన్ సిందూర్ తర్వాత పెరిగిన ఉద్రిక్తతలు ప్రస్తుతం తగ్గుముఖం పడుతున్నాయి. భారత్-పాకిస్తాన్ కాల్పుల విరమణకు అంగీకరించిన నేపథ్యంలో.. సోమవారం ఇరుదేశాల డీజీఎంవో స్థాయిలో మధ్య చర్చలు జరుగనున్న క్రమంలో పాక్ దారికి వచ్చినట్లే కనిపిస్తోంది. శనివారం రాత్ర మరోమారుకాల్పులకు తెగబడడంతో భారత్ ఆపరేషన్ సింధూర్ ముగియలేదని, గట్టిగా బదులిచ్చింది. ఈక్రమంలో ప్రస్తుతంలో సరిహద్దు పరిస్థితిపై సైన్యం ప్రకటన చేసింది. జమ్మూ కశ్మీర్‌లో రాత్రి కాల్పులు జరుగలేదని పేర్కొంది. అంతర్జాతీయ సరిహద్దు, ఇతర ప్రాంతాల్లో రాత్రి సమయాల్లో ప్రశాంతంగా ఉన్నట్లు వెల్లడించింది. ఆదివారం రాత్రి నుంచి సోమవారం ఉదయం వరకు ఎలాంటి ఉద్రిక్త పరిస్థితులు చోటు చేసుకోలేదని సైన్యం పేర్కొంది. ఇటీవల రోజుల్లో తొలిసారిగా రాత్రి వేళ ప్రశాంతమైన వాతావరణం కనిపించిందని చెప్పింది. ఇదిలా ఉండగా.. సోమవారం ఇరుదేశాల జీడీఎంవోలు హాట్‌లైన్‌లో కాల్పుల విరమణ కొనసాగింపు, ఉద్రిక్తతల తగ్గింపుపై చర్చించే అవకాశం ఉండడంతో పాక్ కాల్పులకు తెగబడకుండా సంయమనం పాటించింది. ఈ నెల 10న ఇరుదేశాల మధ్య కాల్పుల విరమణ అవగాహన జరిగిన విషయం తెలిసిందే. అవగాహన ఉల్లంఘునలపై పాక్ డీజీఎంవోకు హాట్‌లైన్‌లో భారత్ సందేశం పంపింది. కాల్పుల విరమణ ఒప్పందం ఉల్లంఘిస్తే తగిన రీతిలో జవాబిస్తామని హెచ్చరించింది. ఏప్రిల్ 22న పహల్గాంలో జరిగిన ఉగ్రవాద దాడిలో 26 మంది చనిపోయిన విషయం తెలిసిందే. ఆ తర్వాత భారత్-పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు పెరిగాయి. ఉగ్రదాడికి పాకిస్తాన్‌లో ఉగ్రమూకలే కారణమని భారత్ గుర్తించింది. ఈ క్రమంలో మే 7న భారత్ ఆపరేషన్ సిందూర్ ప్రారంభించింది. పాక్, పీవోకేఈలోని తొమ్మిది ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసింది. ఆ తర్వాత భారత్‌ను లక్ష్యంగా చేసుకొని పాకిస్తాన్ డ్రోన్లు, మిస్సైల్స్‌తో విరుచుకుపడింది. దాంతో భారత సైన్యం దాడులను సమర్థవంతంగా తిప్పికొట్టిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఎలాంటి షరతులు లేకుండా చర్చలు జరగాలని ఒప్పందంలో భారతదేశం స్పష్టంగా చెప్పింది. కాల్పుల విరమణ ప్రాధాన్యతగా అంగీకారాన్ని పాకిస్తాన్ తెలిపింది. ముందస్తు, తదుపరి షరతులు లేకుండానే చర్చలు జరగాలని భారతదేశం పేర్కొంది. ఇప్పటికే శనివారం 3.35గంటల కు భారత్ డీజీఎంఓతో హాట్‌లైన్‌లో పాకిస్తాన్ డీజీఎంఓ మాట్లాడారు. కాల్పుల విరమణ అంశాన్ని ప్రతిపాదించి.. వెంటనే అమలు చేయాలని పాకిస్తాన్ కోరింది. 48 గంటల పాటు కాల్పుల విరమణ అమలు తర్వాత చర్చలకు పాకిస్తాన్ అంగీకరించింది. శనివారం సాయంత్రం 5గంటల నుంచి కాల్పుల విరమణ అమల్లోకి వచ్చిందని భారతదేశం తరపున విదేశాంగ శాఖ కార్యదర్శి మిశ్రీ ప్రకటించారు. ఈ ప్రకటన అనంతరం భారతదేశం సరిహద్దు వెంట కొన్ని ప్రాంతాల్లో పాకిస్తాన్ సైన్యం నియమాన్ని ఉల్లంఘించి కాల్పులు జరిపారు. ఈ విషయంపై శనివారం రాత్రే పాకిస్తాన్‌పై భారత్ తీవ్ర నిరసన వ్యక్తం చేసింది. ఈ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తే చూస్తూ ఊరుకోమని, తమ సైన్యం తగిన రీతిలో సమాధానం చెబుతోందని భారత విదేశాంగ శాఖ కార్యదర్శి తీవ్రంగా హెచ్చరించింది. ఉగ్రవాదులను అంతం చేయడమే లక్ష్యంగా పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌పై భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టినట్టు- భారత సైన్యం ప్రకటించింది. తొమ్మిది ఉగ్రవాద స్థావరాలను గుర్తించి మే 7న దాడులు జరిపామని, 100 మందికి ఉగ్రవాదులను మట్టుబెట్టామని తెలిపింది. పహల్గాంలో 26 మంది అమాయక టూరిస్టులను ఉగ్రవాదులు పొట్టనపెట్టు-కున్నారని వెల్లడించింది. ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించి త్రివిధ దళాల అధికారులు ఆదివారం నాడు మీడియా సమావేశంలో ఈ వివరాలు వెల్లడించారు. లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘాయ్, ఎయిర్ మార్షల్ అవదేష్ కుమార్ భార్తి, వైస్ అడ్మిరల్ ఏఎన్ ప్రమోద్, మేజర్ జనరల్ సందీప్ ఈ సమావేశంలో పాల్గొన్నారు. పాకిస్థాన్ మొదటిరోజు డ్రోన్ దాడులపై విరుచుకపడటంతో దాదాపు అన్నింటిని ఇండియన్ ఎయిర్ డిఫెన్స్ అడ్డుకుని కూల్చేసిందని, భారత్ జరిపిన కౌంటర్ అటాక్‌లో లాహోర్‌లోని రాడార్ ఇన్‌స్టలేషన్ ధ్వంసమైందని లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘాయ్ తెలిపారు. పాక్ భూతల దాడులను అడ్డుకునేందుకు పలు చర్యలు తీసుకున్నామన్నారు. లైన్ ఆఫ్ కంట్రోల్ వెంబడి భారత బలగాలు జరిపిన ఎదురు కాల్పుల్లో 35 నుంచి 40 మంది పాక్ జవాన్ల హతమైనట్టు- చెప్పారు. ఉగ్రవాద స్థావరాలపై భారత్ దాడులతో పాక్ వణికిపోయిం దన్నారు. అయితే పౌరులే లక్ష్యంగా మనపై పాక్ దాడులు జరిపి తగిన మూల్యం చెల్లించుకుందని చెప్పారు. ఐఏఎఫ్ ఇన్‌స్టలేషన్లను పాక్ టార్గెట్‌గా చేసుకుని దాడులు జరిపినట్టు- మార్షల్ అవదేశ్ కుమార్ చెప్పారు. అయితే వాటిని మధ్యలోనే అడ్డుకోవడంతో భూతలంపై ఎలాంటి నష్టం జరగలేదన్నారు. వెస్ట్రన్ ఫ్రంట్ వెంబడి ఎయిర్ బేస్‌లు, కమాండ్ సెంటర్లపై దాడులను పూర్తి సమన్వయంతో తిప్పికొట్టామని, ఎలాంటి దాడులనైనా తీవ్రంగా ప్రతిఘటిస్తామనే స్పష్టమైన సందేశాన్ని ఇచ్చామని మార్షల్ భార్తి చెప్పారు.

# సేవాభావానికి పెట్టింది పేరు వారు

- ఆస్పత్రుల్లో నిరంతర సేవల్లో నర్సులు
- మే12న అంతర్జాతీయ నర్సుల దినోత్సవం




విశాఖపట్టణం,మే12( వెలుతురు): సేవాభావానికి సిస్టర్స్ పెట్టింది పేరు. ఆస్పత్రుల్లో రోగులకు సేవలు చేయడంలో నిరంతరాయంగా వారు చేస్తున్న కృషి అభినందనీయం. మే 12 అంతర్జాతీయ నర్సుల దినోత్సవం. ఆధునిక నర్సింగ్ స్థాపకురాలిగా పరిగణించబడే ఫ్లోరెన్స్ నైటింగేల్ (1820-1910) పుట్టినరోజున అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఆరోగ్య సంరక్షణ రంగంలో నర్సుల కృషి మరువలేనిది. ఆరోగ్య సంరక్షణ రంగంలో నర్సులు సమాజానికి అందించే విలువైన సేవను గుర్తుంచు కోవడానికి మే 12న అంతర్జాతీయ నర్సుల దినోత్సవంగా పాటిస్తారు. ఈ సంవత్సరం నర్సుల దినోత్సవ సందేశం 'మన నర్సులు - మన భవిష్యత్తు : నర్సుల సంరక్షణ ఆర్థిక వ్యవస్థలను బలపరుస్తుంది' గా పిలుపునిచ్చారు. అధికారికంగా నర్సులను, వారి సహకారాన్ని గుర్తించే ఆలోచన 20వ శతాబ్దం మధ్యలో రూపుదిద్దుకోవడం ప్రారంభమైంది. 1953లో, యుఎస్ ఆరోగ్య, విద్య మరియు సంక్షేమ శాఖ అధికారిణి డోరతీ సదర్లాండ్ ఈ ఆలోచనను అధ్యక్షుడు డ్వైట్ డి. ఐసెన్‌హోవర్‌కు ప్రతిపాదించారు. కానీ ఆ సమయంలో దానిని ఆమోదించలేదు. అయితే 1965లో ఇంటర్నేషనల్ కౌన్సిల్ ఆఫ్ నర్సస్ (ఐసిఎన్) మే 12న అంతర్జాతీయ నర్సుల దినోత్సవంగా నిర్వహించడం ప్రారంభించింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న నర్సులను గౌరవించడానికి మే 12ను 1974లో అధికారికంగా ప్రపంచవ్యాప్త వేడుకగా ప్రకటించారు. భారతదేశ ఆరోగ్య సంరక్షణ రంగానికి మలయాళీ నర్సుల సహకారం ప్రత్యేకమైనది. వారి అంకితభావం, కరుణతో, మలయాళీ నర్సులు స్వదేశంలో మరియు విదేశాలలో సమానంగా అంగీకరించబడ్డారు. క్లిష్ట పరిస్థితులలో కూడా, ప్రపంచవ్యాప్తంగా ఉన్న అనేక ఆసుపత్రులు, ఆరోగ్య కేంద్రాలలో వారు కరుణతో కూడిన సేవలను అందిస్తారు. కేరళకు చెందిన నర్సులు గల్ఫ్ దేశాల నుండి యునై-టె-డ్ స్టేట్స్, యూరప్‌కు సేవలను అందిస్తున్నారు. కోవిడ్ మహమ్మారి సమయంలో మలయాళీ నర్సుల సేవను ప్రపంచం మొత్తం గుర్తించింది. నిపా వైరస్‌తో మరణించిన సిస్టర్ లిని పుతుస్సేరి మలయాళీలకు గర్వకారణం, బాధాకరమని అనేకమంది పేర్కొంటు-న్నారు. వారి అంకితభావం, ఓర్పు, ప్రేమపూర్వకంగా పేషెంట్ల బాధ నుండి ఉపశమనం అందిస్తున్న మలయాళీ నర్సులకు అనేక ఉదాహరణలు ఉన్నాయి. సంక్షోభ సమయాల్లో ఆదుకున్నందుకు, రోగులను జాగ్రత్తగా చూసుకున్నందుకు, ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ అయినప్పుడు చిరునవ్వుతో వీడ్కోలు పలికినందుకు ధన్యవాదాలు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న నర్సులందరికీ నర్సుల దినోత్సవ శుభాకాంక్షలు అంటూ నెటిజన్లు సోషల్ మీడియాలో పేర్కొన్నారు.

# వైసిపి శ్రేణలపై దాడులు తప్ప సాధించిందేమిటి?

- మాజీమంత్రి విడుదల రజనీపై పోలీసుల తీరు దారుణం
- మండిపడ్డ మాజీ వైకాపా ఎమ్మెల్యే జక్కంపూడి రాజా



కాకినాడ,మే12( వెలుతురు): వైసీపీ శ్రేణులపై దాడులు మినహా కూటమి ప్రభుత్వం చేసిందేమీ లేదని రాజానగరం మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా ఆరోపించారు. మాజీ మంత్రి విడుదల రజనీపై పోలీసులు వ్యవహరించిన తీరుపై మండిపడ్డ ఆయన.. సీఐ సుబ్బారాయుడిని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. అక్రమంగా వైసీపీ నేతలపై పెట్టిన కేసులు ఉపసంహరించండని, వైసీపీ నేతలను అణగద్రొక్కలనే దోరణి మానుకోవాలని సూచించారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ పరిస్థితి దారుణంగా మారిందన్నారు. ముందస్తు నోటీసులు ఇవ్వకుండా అక్రమ అరెస్టులు చేస్తున్నారని జక్కంపూడి రాజా ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ శ్రేణులపై దాడులు మినహా కూటమి ప్రభుత్వం చేసిందేమీ లేదు. విడుదల రజనీపై పోలీసులు వ్యవహరించిన తీరు దారుణం. సీఐ సుబ్బారాయుడిని వెంటనే సస్పెండ్ చేయాలి. అక్రమంగా వైసీపీ నేతలపై పెట్టిన కేసులు ఉపసంహరించండి. వైసీపీ నేతలను అణగద్రొక్కలనే దోరణి మానుకోవాలి. ఎన్నికల్లో హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలు అమలుపై దృష్టి పెట్టండి. తల్లికి వందనం, ఉచిత బస్సు అంటూ పథకాలకు చరమగీతం పలికారు' అని మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా తూర్పుగోదావరి జిల్లాలో మాట్లాడుతూ మండిపడ్డారు. రాష్ట్రంలో లాండ్ ఆర్డర్ పరిస్థితి దారుణంగా మారింది. రాష్ట్రంలో వైసీపీ శ్రేణులను అణిచివేయాలని చూస్తున్నారు. రాష్ట్రంలో కొనసాగుతున్న రాజ్యాంగాన్ని చూస్తే బాబాసాహెబ్ అంబేద్కర్ మనస్సు కూడా ఆవేదన చెందుతుంది. ముందస్తు నోటీసులు ఇవ్వకుండా అక్రమ అరెస్టులు చేస్తున్నారు. అరెస్టుల విషయంలో పోలీసులు తమనుతాము ప్రశ్నించుకోవాలి. మాజీమంత్రి విడదల రజనీ విషయంలో పోలీసులు దురుసుగా ప్రవర్తించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఈ ప్రభుత్వం అమలు చేయడం లేదు. రానున్న ఎన్నికలలో వైసీపీకి పట్టం కట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని జక్కంపూడి రాజా పేర్కొన్నారు.

# మా ఫైటర్ జెట్ స్వల్పంగా దెబ్బతింది

- భారత్ కూల్చివేతపై పాక్ స్పందన



ఇస్లామాబాద్,మే12( వెలుతురు): ఆపరేషన్ సిందూర్‌లో పాకిస్థాన్‌కు భారీ నష్టం కలిగించామని, ఆ దేశ అత్యాధునిక యుద్ధ విమానాలను నేలకూల్చామని భారత సైన్యం వెల్లడించిన సంగతి తెలిసిందే. దీనిపై తాజాగా పాకిస్థాన్ ఆర్మీ స్పందించింది. తమ ఫైటర్ జెట్ ఒకటి ధ్వంసమైన మాట వాస్తవమేనని అంగీకరించింది. అయితే, అది స్వల్పమేనని పేర్కొనడం గమనార్హం. పాక్ ఆర్మీ అధికార ప్రతినిధి లెఫ్టినెంట్ జనరల్ అహ్మద్ షరీఫ్ చౌధరీ.. తమ దేశ ఎయిర్‌ఫోర్స్, నేవీ అధికారులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఇందులో ఆయన మాట్లాడుతూ.. భారత్‌తో జరిగిన సైనిక ఘర్షణల్లో మన వాయుసేనకు చెందిన ఓ యుద్ధ విమానం స్వల్పంగా ధ్వంసమైందని వెల్లడించారు. అయితే, ఆ నష్టం ఏ స్థాయిలో ఉందనే విషయంపై పూర్తి వివరాలను ఆయన బయటపెట్టలేదు. ఆపరేషన్ సిందూర్‌లో భారత్ సాధించిన విజయాలను మన సైన్యం ఆదివారం వెల్లడించింది. పాక్ విమానాలను నేల కూల్చామని ఎయిర్ మార్షల్ ఎ.కె.భారతి తెలిపారు. అయితే, ఆ సంఖ్య ఎంత అన్నది ఆయన చెప్పలేదు. మన సరిహద్దు లోపలికి పాక్ యుద్ధవిమానాలను రాకుండా నిరోధించాం. కాబట్టి వాటి శకలాలు మా దగ్గర లేవు. కాకపోతే కచ్చితంగా కొన్ని విమానాలను కూల్చామని తెలిపారు.

## వీధి కుక్కల దత్తత కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్...




**కూకట్ పల్లి మే 12 వెలుతురు:**
ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పటేల్ కుంట పార్క్ లో జి.ఎచ్.ఎం.సి వెటర్నరీ డాక్టర్ల ఆధ్వర్యంలో నిర్వహించిన వీధి కుక్కల దత్తత కార్యక్రమానికి డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై వారి చేతులమీదుగా కుక్క పిల్లలను దత్తత తీసుకునే వారికి అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ జి.ఎచ్.ఎం.సి వెటర్నరీ శాఖ వారు నిర్వహించిన వీధి కుక్కల దత్తత కార్యక్రమం అభినందనీయమని అన్నారు. వీధి కుక్కలను దత్తత తీసుకోవడం వలన అవి ఎంతో విశ్వాసంగా ఉండి దొంగలను, అపరిచితులను ఇంట్లోకి రానియ్యకుండా అవి కాపాలా ఉంటాయని అన్నారు. రెండు పూటలా అన్నం పెడితే చాలు మీ ఇంటి నేస్తాలై మీ కుటుంబాన్ని సంరక్షిస్తాయి అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా నాలుగు పప్పీస్ ను పార్కులో మార్నింగ్ వాకింగ్ వచ్చేవాళ్ళు దత్తత తీసుకున్నారు. అయితే దత్తత ఇచ్చిన కుక్క పిల్లలను కూడా నెలకి ఒక్కసారైనా వాటి సంరక్షణ ఎలా ఉందో చూడాలని వెటర్నరీ వారికి సూచించారు. కార్యక్రమంలో సమ్మారెడ్డి, గాజులరామరం సర్కిల్ వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ నాగార్జున, డిప్యూటీ డైరెక్టర్ వెంకట్ రెడ్డి, డాక్టర్ దీపక్, మురళి, గణేష్, శ్రీకాంత్, సాయి, శీను తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరిపై భగవంతుడి ఆశీస్సులు ఉండాలి - వర్టెక్స్ వర్మ...



**కూకట్ పల్లి మే 12 వెలుతురు:**
హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని శ్రీనివాసకాలనీలోని పర్వతవర్ధని సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి సహిత శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో ప్రముఖ భవన నిర్మాణ సంస్థ వర్టెక్స్ అధినేత వేగేశ్న వెంకటరాయ వర్మ (వర్టెక్స్ వర్మ), ధర్మపత్ని లక్ష్మీకుమారి దంపతులు నూతనంగా నిర్మించిన మహా మండపం, రాజగోపురం శిఖర ప్రతిష్ఠ మహోత్సవాలు ఆదివారం వైభవంగా జరిగాయి. పెద్దసంఖ్యలో తరలివచ్చిన భక్తులు, కాలనీవాసుల సమక్షంలో వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య వర్టెక్స్ వర్మ, లక్ష్మీకుమారి దంపతులు మహోత్సవాల్లో శాస్త్రోక్తంగా భక్తిశ్రద్ధలతో పూజలు జరిపించి రాజగోపురం శిఖర ప్రతిష్ట చేశారు. ఈ సందర్భంగా వర్టెక్స్ వర్మ మాట్లాడుతూ, ప్రజలందరిపై భగవంతుడి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని, ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో జీవించాలని కోరుకున్నట్లు చెప్పారు. పాడిపంటలతో ఉభయ తెలుగు రాష్ట్రాలు సుభిక్షంగా వర్ధిల్లాలని ఆకాంక్షించారు. భక్తుల సౌకర్యార్థం దేవాలయం అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. మహా మండపం, నూతన రాజగోపురం నిర్మాణపు దాత వేగేశ్న వెంకటరాయ వర్మ (వర్టెక్స్ వర్మ), ధర్మపత్ని లక్ష్మీకుమారి దంపతులకు కాలనీవాసులు, భక్తులు కృతజ్ఞతలు తెలిపారు. దేవాలయ ప్రధాన అర్చకులు శనగవరపు యశ్వంత్ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా పూజలు జరిగాయి. హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు హాజరై పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు, పెద్దసంఖ్యలో కాలనీవాసులు పాల్గొన్నారు.

## తల్లి గొప్పతనాన్ని గుర్తు చేసుకోవడం కోసమే ఈ మదర్స్ డే...

- మందలపు సాయిబాబా చౌదరి...



**కూకట్ పల్లి మే 12 వెలుతురు:**
బిడ్డకు తల్లిని మించిన దైవం లేదు. ఆ తల్లి గొప్పతనాన్ని స్మరించుకోవడంమే మాతృ దినోత్సవం అని కేపి హెచ్ బి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మందలపు సాయి బాబా చౌదరి అన్నారు. మాతృ దినోత్సవాన్ని పురస్కరించుకొని కెపిహెచ్బి కాలనీ 6వ ఫేస్ లో రేఖ రాజు ఆధ్వర్యంలో మాతృ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సాయిబాబా చౌదరి హాజరై 9 యార్డ్ అపార్ట్మెంట్స్ ద్వారా మాతృమూర్తులకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లులు తమ పిల్లలను సన్మార్గంలో నడిపేందుకు శ్రమిస్తారన్నారు. ప్రతి మహిళా తన కుటుంబంతో పాటు సమాజంలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఈ వేడుకల్లో మాతృమూర్తులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని పలు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని అలరించారు. ఈ కార్యక్రమంలో ప్రతిభ, సుజాత, లక్ష్మి, దేవి, సరోజ, శ్రీదేవి, అనంత, శివ లీల, లాస్య, పాణి, కృష్ణవేణి, శిరీష, శిల్ప, రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# రొడ్డ అంజయ్య స్ఫూర్తితో భూ ఉద్యమాలను కొనసాగిద్దాం

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు యండి జహంగీర్ పిలుపు




**వెలుతురు న్యూస్, చౌటుప్పల్ మే 12 :**
అమరజీవి కామ్రేడ్ రొడ్డ అంజయ్య గారి 3వ వర్ధంతి స్ఫూర్తితో పేదలకు ప్రభుత్వ భూములు దక్కేవరకు భూ ఉద్యమాలను కొనసాగిద్దామని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు యండి. జహంగీర్ పిలుపునిచ్చారు. సోమవారం చౌటుప్పల పట్టణంలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో కామ్రేడ్ రొడ్డ అంజయ్య గారి 3వ వర్ధంతి సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించినారు. అనంతరం సంఘం ఆధ్వర్యంలో " భూమి ఉపాధిహామీ - పాలకుల వైఖరి పై సదస్సు జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి అధ్యక్షతన జరగగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జహంగీర్ పాల్గొని మాట్లాడుతూ నాటి నుండి నేటి వరకు కమ్యూనిస్టు పార్టీల నాయకత్వంలో, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో అనేక భూపోరాటాలు కొనసాగాయని ఆ పోరాటాలలో కామ్రేడు రొడ్డ అంజయ్య కూడా కీలక పాత్ర పోషించారని అన్నారు. ఆనాడు భూస్వాముల నుండి భూములు గుంజి పేదలకు భూ పంపిణీ ఎర్రజెండా నాయకత్వంలో చేశామని గుర్తు చేశారు. నేటి పాలకులు మళ్లీ భూములను పరిశ్రమల పేరుతో, వెంచర్ల పేరుతో, వ్యవసాయ క్షేత్రాల పేరుతో, తోటల పేరుతో వందలాది ఎకరాల భూములను పోగు చేసుకుంటున్నారని విమర్శించారు. పంటలు పండించి ప్రజల జీవనోపాధికి ఉపయోగపడవలసిన భూములను వందల ఎకరాలు పడవ పెడుతున్నారని అన్నారు. ఎప్పటికైనా ఆ భూములను సాగులోకి తేపోతే ఎర్రజెండాలు పాతి పేదలకు పంచుతామని హెచ్చరించారు. ఆనాడు మార్క్స్ పేదలందరికీ భూములు పంపిణీ జరగాలని చెప్పాడని వారి స్ఫూర్తితో జిల్లాలో కొనసాగుతున్న భూ పంపిణీషేధము ఎత్తివేసే విధంగా, ప్రభుత్వ భూములను సేద్యం చేసుకుంటున్నా పేదలకు నూతన పాస్ బుక్కులు వచ్చే విధంగా వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పోరాటాలు కొనసాగించాలని జహంగీర్ పిలుపునిచ్చారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ మాట్లాడుతూ కామ్రేడ్ రొడ్డ అంజన్న చిన్ననాటి నుండి ఎర్రజెండా రాజకీయాలకు ఆకర్షితులై కూలీ, భూమి, ఉపాధి కోసం అనేక ఉద్యమాలు చేపట్టారని అన్నారు అనేక పోరాటాల ఫలితంగా వచ్చిన జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని ఎత్తివేయాలనె కుట్ర కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం చేస్తుందని విమర్శించారు కొత్త కొత్త జీవోలు తెచ్చి 100 రోజుల పనిని 50 రోజులకు తగ్గించాలని చూస్తుందని విమర్శించారు ఇప్పటికైనా మోడీ ప్రభుత్వం సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పించి, రోజు కూలీ 600 ఇచ్చి, పని ప్రదేశాల్లో మౌలిక వసతులు కల్పించి, ప్రమాద బీమా సౌకర్యం కూడా ఏర్పాటు చేయాలని, పట్టణ ప్రాంతాల్లో కూడా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను ప్రారంభించి పేదలను ఆదుకోవాలని కోరారు. దరఖాస్తు చేసుకుంటున్న ప్రతి వ్యక్తికి జాబ్ కార్డు ఇవ్వాలని నర్సింహ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బూరుగు కృష్ణారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గంగాదేవి సైదులు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి. పాషా, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రాగీరి కిష్టయ్య, ప్రజానాట్యమండలి జిల్లా సహాయ కార్యదర్శి గోశిక కరుణాకర్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు రాచకొండ రాములమ్మ, జిల్లా సహాయ కార్యదర్శి సిరిపంగి స్వామి, మండల ప్రధాన కార్యదర్శి బొజ్జ బాలయ్య, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి వీర్లపల్లి ముత్యాలు, సంఘం జిల్లా ఆఫీస్ బేరర్స్ గుంటోజి శ్రీనివాస్ చారి, పల్లెర్ల అంజయ్య, కుకుట్ల చొక్కా కుమారి, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి, నాయకులు చీరిక సంజీవరెడ్డి, తడక మోహన్, చింతల సుదర్శన్, బోయ యాదయ్య, కొండే శ్రీశైలం, కందాల రవిందర్ రెడ్డి, అంతటి అశోక్, పొట్ట శ్రీను, జక్కిడి రమణారెడ్డి, తిగుల్ల శ్రీనివాస్, మీసాల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## బీరప్ప స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

**రామన్నపేట వెలుతురు న్యూస్ మే 12**
మండల కేంద్రంలో కురుమ సంఘం వారు బీరప్ప స్వామి కళ్యాణోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మరియు టిఆర్ఎస్ పార్టీ బోనగిరి పార్లమెంటు నియోజకవర్గం ఇంచార్జ్ క్యామ మల్లేష్ హాజరు కావడం జరిగింది. బీరప్ప గుడి వద్ద దేవుని దర్శనం చేసుకొని బీరప్ప స్వామి ఆశీస్సులు రామన్నపేట పట్టణ ప్రజలపై ఉండాలని అందరూ సుభిక్షంగా ఉండాలని తెలియజేయడం జరిగింది. వీరికి దేవస్థానం కమిటీ కురుమ సంఘం వారు శాలువాతో



సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం, మాజీ ఎంపీపీ నీల దయాకర్, మాజీ ఎంపీటీసీలు సాల్వేర్ అశోక్, గొరిగే నరసింహ, వేమవరం సుధీర్ బాబు, పున్న వెంకటేశం, ఎండి అమీర్, జిల్లా నాయకులు బద్దుల రమేష్, ఎస్.కె చాంద్, పట్టణ కార్యదర్శి జాడ సంతోష్, యువజన విభాగం మండల అధ్యక్షుడు బత్తుల వెంకటేశం, నాయకులు మిర్యాల మల్లేశం, బొడ్డు అల్లయ్య, జాల అమరేందర్ రెడ్డి, ఎండి అజాజ్ వంగాల యాదయ్య, నల్ల సైదులు, మేడి కృష్ణ, ఎండి మోసబ్, కుక్కు సాయి, కొండగడప చింటూ, ఆముద శ్రీను, బెడిదే లింగస్వామి, వెంకన్న, తదితరులు పాల్గొనడం జరిగింది.

## యువత మేలుకో గంజాయి మానుకో

**గంజాయి నిర్మూలన కరపత్రాలను విడుదల చేసిన ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ**




**వెలుతురు న్యూస్, అమ్రాబాద్:**
అమ్రాబాద్ మండలం మచారం లో నాగర్ కర్నూల్ జిల్లా వారి ఆధ్వర్యంలో రాజ్యాంగ పరిరక్షణ వేదిక కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పాల్గొని యువత మేలుకో గంజాయి మానుకో అనే అంశంపై కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం నిర్వాకం వల్ల విచ్చలవిడిగా మాధకద్రవ్యాలను యువకులు అమాయక విద్యార్థులకు అందుబాటులో ఉంచి విద్యార్థులను మత్తులో ముంచి నిరుద్యోగ సమస్యను పెంచారు. ఈ విధంగా లక్షలాదిమంది విద్యార్థులు, నిరుద్యోగులు మత్తుకు బానిసలయ్యారు. హైద్రాబాద్ నుండి అమ్రాబాద్ దాకా ప్రతి పల్లెలో 5 నుండి 20 మంది దాకా ఈ మహమ్మారి బారిన పడటానికి గత ప్రభుత్వం కారణమైందని దుమ్మెత్తి పోశారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బనావత్ సంతోష్ జిల్లా ఫారెస్ట్ అధికారి రోహిత్ గోపిడి, డి.ఎస్.పి శ్రీనివాసులు సిబిఎం ట్రస్ట్ చైర్ పర్సన్, మాజీ జెడ్పిటిసి డాక్టర్ అనురాధ , కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న ఉమ్మడి జిల్లా చదరంగం పోటీలు...

- విజేతలకు బహుమతి ప్రధానం...




**కరీంనగర్ వెలుతురు మే 12:**
కరీంనగర్ లోని జ్యోతి నగర్ జీనియస్ చెస్ అకాడమీ లో నిర్వహించిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఓపెన్ మరియు అండర్ 15 విభాగంలో నిర్వహించిన చదరంగం పోటీలకు విశేష స్పందన లభించింది. దాదాపు 100 మంది క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సీనియర్ చార్టెడ్ అకౌంటెంట్ రమణ మూర్తి మాట్లాడుతూ చదరంగంతో మేధాశక్తి ఏకాగ్రత పెరుగుతుందన్నారు. జీనియస్ చెస్ అకాడమీ వ్యవస్థాపకులు కంకటి కనకయ్య మాట్లాడుతూ చదరంగం క్రీడాకారుల ప్రతిభను వెలికి తీసే అందుకే ఈ టోర్నమెంట్ నిర్వహించడం జరిగిందని , పాల్గొన్న గెలుపొందిన క్రీడాకారులకు నగదు బహుమతితో పాటు మెమొంటోలు అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో న్యూరో ఫిజీషియన్ డాక్టర్ వెంకట్ ,జీనియస్ చెస్ అకాడమీ డైరెక్టర్ కంకటి అనూప్ కుమార్, సృజన్ కుమార్, తాటిపల్లి సతీష్ బాబు, చీఫ్ ఆర్బిటర్ అరుణ్ ఆర్బిటర్స్ రేవిక్ ,నితిన్ ,ప్రభుచంద్ర వరుణ్ ,అభిరామ్ , శ్రీ నిజ ,స్వాతి చదరంగం క్రీడాకారులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.




## బిజెపి మండల అధ్యక్షులు బండ మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.



**రామన్నపేట వెలుతురు న్యూస్ మే 12**
దేశం కోసం ప్రాణాలను లెక్క చేయకుండా పోరాటం చేస్తున్న భారత ఆర్మీ కి ప్రతి అడుగులో విజయం సాధించాలి. అని పాకిస్తాన్ మనల్ని ఎదురుకునే దమ్ము లేక దొంగ చాటున దాడులు చేసే అవకాశం ఉంది. అలాంటి విపత్కర పరిస్థితి లో కూడా భారత ఆర్మీకి ఎలాంటి నష్టం కలగకుండా కాపాడాలి అని నరేంద్ర మోడీ తీసుకునే ప్రతి నిర్ణయం లో ఆశీస్సులు ఉండాలి. అని రామన్నపేట హనుమాన్ మందిరంలో ప్రత్యేక పూజలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నకిరేకల్ నియోజకవర్గం ఇంచార్జ్ నకిరేకంటి మొగులయ్య, స్టేట్ కౌన్సిల్ మెంబర్ వనం అంజయ్య, కంభంపాటి శివరంజని, బట్టే రమేష్, శనగొండ మల్లికార్జున్, మద్దెలపూరి ఐలయ్య, జంగిలి సత్యనారాయణ, బెజ్జంకి శివకుమార్, రేపాక లింగస్వామి, అక్కెనపల్లి సైదులు, గన్నెబోయిన మధు, దావునూరి అజయ్ స్వామి బొడ్డుపల్లి సైదులు నోముల శ్రీను నరేష్ బోయపల్లి ప్రవీణ్ బాత్క నరేష్, పెండెం శీను, నల్లబోతు మధు, తదితరులు పాల్గొన్నారు.

## బీరప్ప స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే వేముల వీరేశం



**రామన్నపేట వెలుతురు న్యూస్ మే 12**
మండల కేంద్రంలోని నిర్వహించిన బీరప్ప స్వామి పండుగకు హజరై స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి., మండలంలోని పల్లివాడ గ్రామంలో నిర్వహించిన గంగాభవాని మరియు మల్లన్న స్వామి పండుగకు హజరై ప్రత్యేక పూజలు నిర్వహించిన. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ దేవతల ఆశ్శీసులు ప్రతి ఒక్కరికి పై ఉండాలని ఎమ్మెల్యే దేవతలను వేడుకున్నట్లు తెలిపారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే ని ఘనంగా సత్కరించారు.



సోమవారం రోజున సోమవారం పౌర్ణమి సందర్భంగా శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయం యంజాల్లో ఈరోజు ఓంకారేశ్వర స్వామికి పంచామృతాలతో అభిషేకము ప్రత్యేక అలంకరణ చేయబడినది అలాగే పౌర్ణమి సందర్భంగా శ్రీ రమా సమేత వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి వ్రతాలు జరింపబడినవి ఆ తర్వాత స్వామివారి తీర్థ ప్రసాదాలు తీసుకుని మధ్యాహ్నాము ఒకటి గంటలకు అన్న ప్రసాదము అన్నదాన కార్యక్రమం చేయబడినది శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయం యంజాల్
తూర్కయంజాల్ వెలుతురు మే 12:

# స్టేట్ సెకండ్ ర్యాంక్ సాధించిన రామాయంపేట స్నేహ కాలేజీ విద్యార్థి

- ఇంటర్మీడియట్ ఉత్తమ ఫలితాలు మధుర జ్ఞాపకం
- విద్యార్థినీ విద్యార్థులను శాలువాలతో సత్కరించిన జిల్లా కలెక్టర్

**వెలుతురు మెదక్, రామాయంపేట మే 12:**
తెలంగాణ స్టేట్ సెకండ్ ర్యాంక్ సాధించిన రామాయంపేట స్నేహ కాలేజీ విద్యార్థినిని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఘనంగా సన్మానించి ఆశీర్వదించారు. సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్ లో స్నేహ జూనియర్ కళాశాల రామాయంపేట విద్యనభ్యసించి ఇంటర్మీడియట్ ఫస్టియర్ సెకండియర్ లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినీ విద్యార్థులను కలెక్టర్ శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ ఉత్తమ ఫలితాలు ప్రతి విద్యార్థి జీవితంలో మరువలేని మధుర జ్ఞాపకంగా మిగిలిపోతుందని అన్నారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థినీ విద్యార్థులను అభినందించడం, ప్రోత్సహించడం వల్ల భవిష్యత్తులో మరిన్ని ఉత్తమ ప్రతిభ కనబరిచి అనుకున్నది సాధించడానికి పట్టుదలతో ముందుకెళితే వారికి అన్ని విజయాలు సొంతం అన్నారు. ఇంటర్మీడియట్ పరీక్షలలో ఉ త్తమ ఫలితాలు సాధించినందుకు గర్వంగా ఉందని భవిష్యత్తులో కూడా ఇష్టంతో మంచి ఉన్నత చదువులు చదివి సమాజంలోని పేద, బడుగు బలహీనవర్గాల ప్రజలకు సేవలు అందించే స్థాయికి చేరాలని అన్నారు.. తల్లిదండ్రుల కలలు సాకారం చేసే దిశగా అడుగులు వేసి సమాజం కీర్తించ దగిన గొప్ప పౌరులుగా ఎదిగి తల్లితండ్రులకు అలాగే మన జిల్లాకు, రాష్ట్రానికి తద్వారా దేశానికి గొప్ప పేరు ప్రఖ్యాతులు తేవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఉత్తమ ఫలితాలు సాధనకు కృషి చేసిన



ఉపాధ్యాయులను కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించారు. రామాయంపేట స్నేహ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుకొని ఉత్తమ ఫలితాలు సాధించిన వారి వివరాలు ఇలా ఉన్నాయి.. ఈ రుత్విక -470 ఎంపీసీ గ్రూపులో మార్కులకు గాను 467 సాధించి స్టేట్ సెకండ్ ర్యాంక్, అంచల్ సింగ్ -ఇంటర్మీడియట్ బైపిసి 02 ఇయర్ 1000/982 సాధించి జిల్లా సెకండ్ ర్యాంక్, పి విష్ణు సిఇసి. సెకండ్ ఇయర్ డివిజన్ సెకండ్ ర్యాంక్, కే లహరి సెకండ్ ఇయర్ ఏం.పి.సి డివిజన్ సెకండ్ ర్యాంక్, శ్రీహరి సి. ఈ.సి, ఫస్ట్ ఇయర్, డివిజన్ ఫస్ట్ ర్యాంక్, ఎస్ శివాని, బైపీసీ ఫస్ట్ ఇయర్, 440/426 కాలేజీ టాపర్, ఈ కార్యక్రమంలో రామాయంపేట స్నేహ జూనియర్ కళాశాల కరస్పాండెంట్ వి. సత్యనారాయణ, ప్రిన్సిపల్ ఏ. రవి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 18న సీఎం పర్యటన నేపథ్యంలో సభ ఏర్పాట్లను పరిశీలించిన అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ





**వెలుతురు న్యూస్ అమ్రాబాద్:**
అమ్రాబాద్ మండలం మాచారం గ్రామంలో ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పర్యటించారు. ఏజెన్సీ గ్రామాల్లో ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెడుతున్న ఇందిరా సౌర గిరిజల వికాసం పథకం ప్రారంభానికి ఈ నెల 18న నల్లమల ముఖ్య మంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి అచ్చంపేటకు రానున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ బనావత్ సంతోష్ జిల్లా ఫారెస్ట్ అధికారి, ఐ టి డి ఏ పి ఓ రోహిత్ గోపిడి, డి.ఎస్.పి శ్రీనివాసులు , ఇందిరా క్రాంతి మండల అధికారులు ,మహిళా సంఘాలు , పోలీస్ డిపార్ట్మెంట్ సి ఐ, ఎస్ ఐ లు,రెవిన్యూ డిపార్ట్మెంట్, ఉన్నత అధికారులతో కలిసి సభ ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించి వారు మాట్లాడుతూ గౌరవనీయులు ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి సందర్శనకు సంబంధించి ఏర్పాట్లు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అధికారులు అందరూ అందుబాటులో ఉండి సీఎం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు సూచించారు. కార్యక్రమంలో సిబిఎం ట్రస్ట్ చైర్ పర్సన్, ఎమ్మెల్యే సతీమణి డాక్టర్ అనురాధ ,అనూష ప్రాజెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ జలంధర్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, మహిళా సంఘాలు, తదితరులు పాల్గొన్నారు..

## శ్రీవాణి టికకెట్లపై అసత్యాలు వద్దు: టిటిడి

**తిరుమల,మే12( వెలుతురు):**
తిరుమలలో ఆఫ్‌లైన్‌లో ఇస్తోన్న శ్రీవాణి దర్శన టికెట్లు-మిగిలిపోయాయంటూ సోషల్‌మీడియాలో కొందరు చేస్తోన్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని తిరుమల తిరుపతి దేవస్థానం స్పష్టం చేసింది. శ్రీవాణి టిక్కెట్లు ఏరోజు కూడా మిగిలి పోలేదని, ఇంకా డిమాండ్ ఉందని పేర్కొంది. వాస్తవానికి ఆన్‌లైన్‌లో 500 టికెట్లు-, తిరుపతి ఎయిర్‌పోర్టులో 200 టికెట్లు- అందుబాటు-లో ఉండగా.. ఎప్పటికప్పుడు భక్తులు వాటిని బుక్ చేసుకుంటు-న్నారని తెలిపింది. ఈ మేరకు ప్రకటన విడుదల చేసింది. ఏ రోజు కూడా ఆన్‌లైన్‌లో శ్రీవాణి దర్శన టికెట్లు- మిగిలిన సందర్భం లేదు. తిరుమలలో భక్తుల సౌకర్యార్థం ప్రతి రోజు 800 టికెట్లను భక్తులకు ఆఫ్‌లైన్‌లో జారీ చేస్తున్నాం. గత కొన్ని రోజుల్లో ఆఫ్‌లైన్‌లో పదుల సంఖ్యలో తగ్గాయే కానీ, వందల సంఖ్యలో టికెట్లు- మిగిలిపోయాయని కొందరు సోషల్‌మీడియాలో ప్రచారం చేస్తున్నారు. అది పూర్తిగా అవాస్తవం. తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేసి భక్తుల మనోభావాలను దెబ్బతీయడం తగదు'అని తితిదే పేర్కొంది.

## సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ఆత్మహత్య


**హైదరాబాద్,మే12( వెలుతురు):**
నగరంలో ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ఆత్మహత్య చేసుకున్నాడు. నగరంలోని నార్సింగి పోలీసు స్టేషన్ పరిధిలో చోటు-చేసుకున్న ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఢిల్లీకి చెందిన అమన్‌జైన్(32), తన భార్యతో కలిసి కోకాపేటలోని మైహోం అపార్టుమెంట్స్ లోని ఒకటో టవర్‌లో నివాసం ఉంటు-న్నాడు. కుంగుబాటు-కు లోనుకావడంతో కొంత కాలంగా అమన్ జైన్ చికిత్స తీసుకుంటు-న్నాడు. ఈ క్రమంలో గత శనివారం ఉదయం అమన్‌జైన్.. 32వ అంతస్తుపై నుంచి దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. కుటు-ంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు- పోలీసులు తెలిపారు.

## నేటినుంచి కాశ్మీర్‌లో తెరచుకోనున్న విద్యాసంస్థలు

**శ్రీనగర్,మే12( వెలుతురు):**
జమ్మూకాశ్మీర్‌లో మంగళవారం నుంచి స్కూళ్లు, కాలేజీలు తెరవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ఒమర్ అబ్దుల్లా ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. పహల్గామ్ ఉగ్ర దాడి తర్వాత భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. మే 7న ఆపరేషన్ సిందూర్ చేపట్టగా.. మే 10న కాల్పుల విరమణ ప్రకటించాయి. ప్రస్తుతం భారత్-పాకిస్థాన్ మధ్య ప్రశాంత వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో జమ్మూలోని అన్ని సరిహద్దు జిల్లాలు, అలాగే కాశ్మీర్ డివిజన్లలోని పాఠశాలలు మరియు కళాశాలలను రేపటి నుంచి తిరిగి తెరవాలని ప్రభుత్వం నిర్ణయించింది. పహల్గామ్ ఉగ్ర దాడిలో 26 మంది భారతీయులు చనిపోయారు. పదుల కొద్దీ గాయపడ్డారు. ఈ ఘటన తర్వాత భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. ఉగ్ర స్థావరాలు లక్ష్యంగా భారత్ దాడులకు తెగబడింది. ఈ దాడులతో పాకిస్థాన్ తీవ్ర పరిణామాలను చవిచూసింది. భారీగా నష్టపోయింది. మొత్తానికి మే 10న ఇరు దేశాలు కాల్పుల విరమణ ప్రకటించాయి.

## ఈటెలకు మతి తప్పింది

- పదవి కోసం సిఎంపైనే దుర్భాషలా
- మండిపడ్డ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**హైదరాబాద్,మే12( వెలుతురు):**
ఈటెల రాజేందర్ ముందు నీ పిచ్చి వాగుడు కట్టి పెట్టి.. ఈ పిచ్చి ప్రేలాపనలు ఆపు అని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. ఇంత కాలం రాజకీయాల్లో ఉండి చివరకు ఈ స్థితికి వస్తావని మేం అనుకోలేదని,ఈటెల రాజేందర్, మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పైన చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈటెల మర్యాదస్తుడు అనుకున్నాం.. కానీ, ఆయనకు మతి తప్పిందని అన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి కావాలంటే మీ అధిష్టానాన్ని కాక పట్టుకో.. కానీ మా ముఖ్యమంత్రిని బూతులు తిడితే పదవి వస్తుందనుకోవడం నీ అవివేకానికి నిదర్శమని ఆయన అన్నారు. శాడిస్ట్, సైకో అని మాట్లాడావు.. మాకు అంతకు మించిన మాటలు కూడా వచ్చు.. అది గుర్తు పెట్టు-కో అని అన్నారు. 30 ఏళ్ల నుంచి రాజకీయాల్లో ఉండి నా కొడకా అన్న పదాలు వాడుతున్నవంటే నీ మానసిక స్థితి అర్థమవుతూనే ఉందని, నీ నీచ రాజకీయం కోసం మా ముఖ్యమంత్రి పైన దిగజారుడు భాష ఉపయోగిస్తే మాత్రం సహించమని ఆయన అన్నారు. మీరు నీచ భాష ఆపకపోతే మేం అంతకు మించిన భాషను వాడాల్సి వస్తోందని ఆయన అన్నారు.

# రామాలయ భూముల్లో మదర్సా నిర్మాణం

- జిన్నారంలో అక్రమ అరెస్టులపై పూర్తిస్థాయి విచారణ
- బీజేపీ మెదక్ ఎంపీ రఘునందన్ రావు



**సంగారెడ్డి,మే12( వెలుతురు):**
కిషన్‌గంజ్ పేరుతో జిన్నారం మదర్సాలో ఉంటున్నది ఎవరని బీజేపీ మెదక్ ఎంపీ రఘునందన్ రావు ప్రశ్నించారు. జిన్నారంలోని కోదండ రామాలయం భూముల్లో అక్రమంగా మదర్సా నిర్మించారని ఆరోపించారు. జిన్నారంలో అక్రమ అరెస్టులపై పూర్తిస్థాయి విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. అరెస్టు చేసిన బీజేపీ నేతలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జిన్నారం మదర్సాపై సంగారెడ్డి జిల్లా ఎస్పీ సరైన సమాధానం ఇవ్వకపోతే డీవోపీటీకి ఫిర్యాదు చేస్తానని బీజేపీ మెదక్ ఎంపీ రఘునందన్ రావు తెలిపారు. రేవంత్ ప్రభుత్వం దేశ ద్రోహులకు మద్దతు ఇస్తుందా అని ప్రశ్నించారు. ఒక ఎంపీగా అడిగిన ప్రశ్నలకు జిల్లా కలెక్టర్, ఎస్పీ సరైన సమాధానం ఇవ్వలేదని మండిపడ్డారు. జిన్నారం మత ఘర్షణలో అరెస్ట్ అయిన బీజేపీ కార్యకర్తలను సోమవారం సంగారెడ్డి సెంట్రల్ జైల్లో మెదక్ ఎంపీ రఘునందన్ రావు కలిశారు. ఈ సందర్భంగా రఘునందన్ మీడియాతో మాట్లాడారు. జిన్నారంలో అరెస్ట్ చేసిన వారి పట్ల రేవంత్ ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తోందని మెదక్ ఎంపీ రఘునందన్ రావు మండిపడ్డారు. జిన్నారం వ్యవహారంపై జిల్లా ఎస్పీ, కలెక్టర్ ఎందుకు స్పందించడం లేదని మెదక్ ఎంపీ రఘునందన్ రావు ప్రశ్నించారు. జిన్నారంలో ఏం జరుగుతుందో వెంటనే విచారణ జరిపించాలని ఉన్నతాధికారులను నాలుగుసార్లు ఎంపీగా తాను అడిగినా సరైన సమాధానం ఎందుకు ఇవ్వలేదని రఘునందన్ రావు ప్రశ్నించారు. దేశద్రోహులను వెంటనే దేశం నుంచి పంపించాలని కేంద్ర హోంశాఖ ఆదేశాలు జారీ చేసిన ఇప్పటికి అధికార యంత్రాంగం ఎందుకు స్పందించడం లేదని నిలదీశారు. హిందువులను జైల్లో పెట్టి వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిన్నారం, పటాన్‌చెరు మదర్సాల్లో చదువు చెప్పడానికి ఎక్కడి నుంచి తీసుకువచ్చారని ప్రశ్నించారు. జిన్నారం వ్యవహారంపై పూర్తిస్థాయి వివరణ ఇవ్వకపోతే హిందువులు విడుదలైన తర్వాత పోలీస్ స్టేషన్ నందు ధర్నాకు దిగుతామని హెచ్చరించారు. ఏ కేసుల్లో వారిని అరెస్ట్ చేశారని నిలదీశారు. ఆ మదర్సా ఉనికి గురించి రేవంత్ ప్రభుత్వం వెంటనే స్పందించాలని మెదక్ ఎంపీ రఘునందన్ రావు కోరారు.

# రాయలసీమను నిర్లక్ష్యం చేసిన జగన్

- హంద్రీనీవా పనులను పక్కనపడేశారు
- దీనిపై దమ్ముంటే చర్చకు రావాలన్న కాల్వ

**అనంతపురం,మే12( వెలుతురు):**
హంద్రీనీవా ప్రాజెక్టు పనుల పురోగతిలో ఏ ప్రభుత్వ పాత్ర ఎంతో నిగ్గుతేల్చడానికి బహిరంగ చర్చకు రావాలని వైకాపా నేతలకు ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు సవాల్ విసిరారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాయలసీమకు అత్యంత ప్రాధాన్యత ఉన్నఈ ప్రాజెక్టును నిర్లక్ష్యం చేసి.. ఇప్పుడు కూటమి ప్రభుత్వాన్ని తప్పుపడుతున్నారని మండిపడ్డారు. ప్రజాప్రతినిధులుగా జిల్లాలో అనేక పదవులు చేపట్టి, నీటిపారుదలపై అవగాహన ఉన్న వైకాపా నేతలు అనంత వెంకటరామిరెడ్డి, విశ్వేశ్వరరెడ్డి, శివరామిరెడ్డిలు వారి పాలనలో ఏం చేశారో చెప్పగలరా? 2014 నుంచి ఇప్పటి వరకు ఏ ప్రభుత్వంలో ఎన్ని కోట్లు- ఖర్చు పెట్టారు? జరిగిన అభివృద్ధి ఎంత అనే విషయంపై బహిరంగ చర్చలో వివరించడానికి మేం సిద్ధం. 2019లో వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాయలసీమకు రావాల్సిన నీటిని పూర్తిగా ఇవ్వకుండా ప్రజలను నిలువునా ముంచేశారు. అనంతపురం జిల్లా భవిష్యత్తును సర్వనాశనం చేసిన వైకాపా నాయకులు చరిత్ర హీనులుగా మిగిలిపోయారు. 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో గత వైకాపా పాలనలో ఆగిన పనులు మళ్లీ వేగం అందుకున్నాయి. రాయలసీమ దత్తపుత్రుడు దివంగత ఎన్టీఆర్ ఆలోచన నుంచే హంద్రీనీవా, గాలేరు నగరి ప్రాజెక్టులు పుట్టుకొచ్చాయి. రాయలసీమకు శాశ్వత ప్రాతిపదికన కృష్ణ జలాలు తరలించడానికి ఆ రోజుల్లో ఆయన చేసిన కృషితోనే ఆ రెండు ప్రాజెక్టులు కార్యరూపం దాల్చాయి. ఆయన స్ఫూర్తితోనే సీఎం చంద్రబాబు మాల్యాల నుంచి జీడిపల్లి రిజర్వాయర్ వరకు 216 కి.మీ వరకున్న కాలువ ద్వారా 3,850 క్యూసెక్కుల నీటి సరఫరాకు అనుగుణంగా కాలువ పనులు చేపట్టారు. ఇటీ-వల ఉరవకొండ పర్యటనలోనే సీఎం జులై 10నాటికి నీటిని విడుదల చేస్తామని ప్రకటించారు. తొలిదశలో భాగంగా చేపట్టిన పనుల ద్వారా జిల్లాలోని ఉరవకొండ, రాయదుర్గం, కల్యాణదుర్గం, రాప్తాడు నియోజకవర్గాల్లో వేలాది ఎకరాలకు సాగు, లక్షల మందికి తాగు నీరు అందుతుంది. రాయదుర్గం నియోజకవర్గం పరిధిలోని ఆవులదట్ల, మాల్యం బ్రాంచ్ కాలువల పరిధిలో దాదాపు 35వేల ఎకరాలతోపాటు-బీటీపీకి కృష్ణా జలాల తరలింపుతో ఈ ప్రాంతం సస్యశ్యామలం అవుతుందని శ్రీనివాసులు తెలిపారు.

## సాగునీటి ప్రాజెక్టుల నిర్వహణ, మరమ్మతులకు ప్రాధాన్యం

- 344కోట్లతో తోణం టెండర్ల పిలుపు: మంత్రి నిమ్మల

**అమరావతి,మే12( వెలుతురు):**
సాగునీటి ప్రాజెక్టుల నిర్వహణ, మరమ్మతు పనులను చేపట్టడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. 2025 ఖరీఫ్ ప్రారంభానికి ముందు నీటిపారుదల వ్యవస్థలను సాధారణ స్థితికి తీసుకురావాలని ఆదేశించారు. గేట్లు, షట్టర్లు, వంటి మెకానికల్ పనులను తప్పనిసరిగా అసిస్టెంట్ ఇంజనీర్ పరిశీలించి, సక్రమంగా పనిచేసే స్థితిలో ఉన్నాయనే ధ్రువీకరణ పత్రాన్ని, చీఫ్ ఇంజనీర్‌కు ఇవ్వాలని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. ఇరిగేషన్ పనులు, నిర్వహణ, మరమ్మత్తుల కోసం రూ. 344 కోట్లు- ముఖ్యమంత్రి చంద్రబాబు విడుదల చేశారని మంత్రి నిమ్మల తెలిపారు. అవసరమైన చోట్ల 7 రోజుల వ్యవధితో షార్ట్ టెండర్లను పిలవడానికి ప్రభుత్వం అనుమతిచ్చిందని అన్నారు. సోమవారం ఓ అండ్ ఎం పనులపై ఇరిగేషన్ అధికారులతో, మంత్రి నిమ్మల రామానాయుడు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశానికి స్పెషల్ చీఫ్ సెక్రటరీ సాయి ప్రసాద్, కడా కమిషనర్ రాంసుందర్ రెడ్డి, ఈఎన్సీ వెంకటేశ్వరావు, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సీఈలు, ఎస్ఈలు, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడారు. సాగు నీటి సంఘాలు ఆధ్వర్యంలో, వారి పరిధిలోని పనులను, మే నెలాఖరుకు పూర్తిచేయాలని మంత్రి నిమ్మల రామానాయుడు ఆదేశించారు. పనులను సకాలంలో పూర్తిచేయడానికి చీఫ్ ఇంజనీర్లు, సూపరిం-టె-ండెంట్ ఇంజనీర్లు నిరంతరంగా పర్యవేక్షణ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ అన్ని పనులూ, సీజన్ మొదలయ్యే నాటికి పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. గతంలో మాదిరిగా కాకుండా మే చివరి నాటికి, అన్ని అత్యవసర పనులు, నాణ్యతతో పూర్తి చేయాలని మంత్రి నిమ్మల రామానాయుడు నిర్దేశించారు.

## భారత ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ సింధూరం కార్యక్రమానికి మద్దతుగా ఏకతా ర్యాలీ నిర్వహించిన పాలమాకుల వివిధ పార్టీల నాయకులు గ్రామ పెద్దలు యువకులు



**శంషాబాద్ వెలుతురు మే 12:**
భారత ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ సింధూరం కార్యక్రమానికి మద్దతుగా నేడు పాలమాకులలో ఏకతా ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ ర్యాలీలో వివిధ పార్టీల నాయకులు గ్రామ పెద్దలు యువకులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది ర్యాలీ అనంతరం గ్రామ పెద్దలు మాట్లాడుతూ దేశం కోసం ముందుకు రావలసిన సమయాలు ఆసన్నమైతే కుల మతాలకతీతంగా స్పందించాలని తెలియజేశారు

## రక్తం దానం ప్రాణ దానం తో సమానం




**హైదరాబాద్ వెలుతురు మే 12:**
మన మిత్రుని కుటుంబ సభ్యులు పంజాగుట్ట నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వారికి రక్తం కావాల్సి వచ్చింది తక్షణమే స్పందించి ఆసుపత్రికి వెళ్లి వారికి రక్తం ఇచ్చి సహకరించండమైనది.మేకపోతుల నరేందర్ గౌడ్ రాష్ట్ర అధ్యక్షులు గారి నాయకత్వం లో తెలంగాణ సంక్షేమ సంఘం గా మేమున్నాం అని ధైర్యం చెప్పి ఆత్మ ధైర్యాన్ని ఇవ్వడమైనది. శివ బహుజన్ ఎర్ర శ్రీహరి గౌడ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం.

## నలుగురు సమాచార కమిషనర్ల నియామకం

- సిపిఆర్వో ఆయోధ్యరెడ్డికి అవకాశం

**హైదరాబాద్,మే12( వెలుతురు):**



ఆర్టీఐ కమిషనర్లుగా కొత్తగా నలుగురిని నియమిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పీవీ శ్రీనివాస రావు , మోసిన పర్వీన్, దేశాల భూపాల్, బోరెడ్డి అయోధ్య రెడ్డిలను నియమించింది. ఏడుగురిని ఇన్ఫర్మేషన్ కమిషనర్లుగా నియమిస్తారనే వార్తలు వచ్చాయి. అయితే ప్రభుత్వం నలుగురిని నియమించింది. వీరిలో ఖమ్మం జిల్లాకు చెందిన పీవీ శ్రీనివాస్ రావు సీనియర్ జర్నలిస్టు కాగా.. యదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన అయోధ్యరెడ్డి సీఎం సీపీఆర్వోగా ఉన్నారు. మైనార్టీ కోటాలో పర్వీన్ మోహిసిని ప్రభుత్వం ఎంపిక చేసింది. మే 5న ఆర్టీఐ చీఫ్ కమిషనర్ గా చంద్రశేఖర్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. 1991 బ్యాచ్ ఐఎఫ్ఎస్ అధికారి అయిన చంద్రశేఖర్‌రెడ్డి ఏప్రిల్ 30 వరకు పీసీసీఎఫ్‌గా, అంతకుముందు సీఎంవో సెక్రటరీగా పనిచేశారు. చంద్రశేఖర్ రెడ్డి స్వస్థలం ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం బోరెగాన్ గ్రామం. గత రెండేండ్లుగా సమాచార కమిషన్‌లో కీలక పోస్టులు ఖాళీగా ఉండటంతో దాదాపు 10,688 ఆర్టీఐ అప్పీళ్లు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ ఆలస్యంపై సుప్రీంకోర్టు 2025 జనవరిలో ఆందోళన వ్యక్తం చేసి, నియామకాలను త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ క్రమంలోనే గత కొన్నేళ్లుగా ఖాళీగా ఉన్న ఈ పోస్టులను పూర్తిస్థాయిలో భర్తీ చే సేందుకు ఎంపిక చేసిన వారి జాబితాను రాష్ట్ర సర్కారు రాజ్‌భవన్‌కు పంపింది. రాజ్ భవన్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో కమిషనర్లను ప్రభుత్వం నియమించింది.

## పెళ్లి వాహనాన్ని ఢీకొన్న ట్రక్కు

- ప్రమాదంలో 13మంది దుర్మరణం

**రాయ్‌పూర్, మే12( వెలుతురు):**

ఛత్తీస్‌గఢ్‌లో సోమవారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదంజరిగింది. ఈ ఘటనలో 13 మంది మృతి చెందగా.. మరికొంత మంది తీవ్రంగా గాయపడ్డారు. రాయ్‌పూర్ బలోద బజార్ దగ్గర ఈ ఘటన చోటుచేసుకుంది. ప్రయాణికులతో వస్తున్న ప్యాసింజర్ వాహనాన్ని అతి వేగంగా వస్తున్న ట్రక్కు ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో 9 మంది మహిళలు, నలుగురు చిన్నారులు మృతి చెందారు. ప్రమాదంలో 30 మంది గాయపడ్డారని, వారిని ఆస్పత్రికి తరలించినట్లు- రాయ్‌పుర్ ఎస్పీ లాల్ ఉమ్మేద్ సింగ్ వెల్లడించారు. ఓ వివాహ వేడుకకు వెళ్లి చౌతియా ఛత్తీ నుంచి రాయ్‌పూర్‌కు వస్తుండగా ఈ ప్రమాదం జరిగిందని ఎస్పీ వెల్లడించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు- రాయ్‌పూర్ ఎస్పీ లాల్ ఉమ్మేద్ సింగ్ తెలిపారు. కాగా మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్లు- సమాచారం.

## ఉద్రిక్తతలు తగ్గడంతో సానుకూల ధోరణి

- భారీ లాభాలతో ముగిసిన స్టాక్ మార్కెట్లు



**ముంబై, మే12( వెలుతురు):**

భారత స్టాక్ మార్కెట్లు సోమవారం భారీ లాభాలతో దూసుకెళ్లింది. ఈ క్రమంలో సెన్సెక్స్ ఒక్క రోజులోనే 2975 పాయింట్లు- జంప్ చేసి 82,429.54 వద్ద ముగిసింది. ఇదే సమయంలో నిఫ్టీ 50 కూడా 872.9 పాయింట్లు పెరిగి 24,830.75 వద్ద స్థిరపడింది. ఈ భారీ లాభాలు దేశీయ, విదేశీ ఇన్వెస్టర్లలో కొత్త ఉత్సాహాన్ని నింపాయి. ఈ నేపథ్యంలో మార్కెట్ క్యాపిటలైజేషన్‌లో మదుపర్లకు దాదాపు 16 లక్షల కోట్ల రూపాయల లాభాలు వచ్చాయి. ఈ అసాధారణ ర్యాలీకి ప్రధాన కారణం భారత్-పాకిస్తాన్ మధ్య సీజ్‌ఫైర్ ఒప్పందం కుదరడమేనని ఆవిస్తున్నారు. వారాంతంలో కుదిరిన ఈ ఒప్పందం తర్వాత, భౌగోళిక రాజకీయ ఒత్తిడి తగ్గడంతో ఇన్వెస్టర్లలో ఆత్మవిశ్వాసం మరింత పెరిగింది. ఈ సానుకూల వాతావరణం మార్కెట్‌లో బుల్లిష్ సెంటిమెంట్‌ను పెంచేలా చేసింది. అదనంగా, అమెరికా-చైనా మధ్య వాణిజ్య ఒత్తిడి తగ్గడం, భారత్-అమెరికా మధ్య సంభావ్య వాణిజ్య ఒప్పందాల గురించిన ఊహాగానాలు మార్కెట్‌ను మరింత ఉత్తేజపరిచాయి. ఈ రోజు లాభాల్లో ప్రధానంగా బ్యాంకింగ్, ఐటీ, ఎనర్జీ, ఆటోమొబైల్ సెక్టర్లు ప్రముఖంగా రాణించాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్ 6.2శాతం పెరిగి సెన్సెక్స్ ర్యాలీకి సపోర్ట్ చేసింది. దీంతోపాటు- ఐఉఎఈ బ్యాంక్, ఒఈఒఈఒ బ్యాంక్, ఇన్ఫోసిస్, అదానీ పోర్ట్స్ వంటి హెవీవెయిట్ స్టాక్స్ 4 నుంచి 5 శాతం లాభాలను నమోదు చేశాయి. నిఫ్టీ బ్యాంక్ ఇండెక్స్ 3.8??? పెరిగి 55,200 స్థాయిని తాకింది, ఇది బ్యాంకింగ్ సెక్టార్‌లో బలమైన రికవరీని సూచిస్తుందని చెప్పవచ్చు. ఇదే సమయంలో పీఎస్‌యూ బ్యాంకులు కూడా రాణించాయి. బ్యాంక్ ఆఫ్ ఇండియా, కెనరా బ్యాంక్, యూనియన్ బ్యాంక్ వంటి స్టాక్స్ 5-7శాతం లాభాలతో మెరిశాయి. టూరిజం, హాస్పిటాలిటీ- స్టాక్స్ సీజ్‌ఫైర్ వార్తలతో 4-6 శాతంపెరిగాయి. ఈ ఒప్పందం ఉత్తర భారతదేశంలో పర్యాటక రంగాన్ని పునరుద్ధరిస్తుందని ఆశాభావం వ్యక్తమైంది. ఈ విషయం తెలిసిన విదేశీ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్లు ఈ రోజు 3,500 కోట్ల రూపాయల నికర కొనుగోళ్లను నమోదు చేశారు. ఇదే సమయంలో డొమెస్టిక్ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్లు (ఉఒఒలు) కూడా 2,800 కోట్ల రూపాయల విలువైన షేర్లను కొన్నారు. ఇది మార్కెట్‌లో బలమైన డిమాండ్‌ను సూచిస్తుంది. కొన్ని కంపెనీలు తమ త్రైమాసిక ఫలితాలతో మార్కెట్‌ను ఆకర్షించాయి. బజాజ్ ఎలక్ట్రిక్రల్స్ తమ నికర లాభం 59.05 కోట్ల రూపాయలకు చేరింది ఈ క్రమంలో రాబోయే త్రైమాసిక ఫలితాలు, ఇఒ వడ్డీ రేట్ల నిర్ణయాలు మార్కెట్ దిశను నిర్ణయించే కీలక అంశాలుగా మారనున్నాయి.

## ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్ అవమానం

- సెల్ఫీ వీడియోతో ఆత్మహత్య చేసుకున్న యువతి

**విజయవాడ, మే12( వెలుతురు):**

ఎన్టీఆర్ జిల్లా నందిగామలో అబ్బూరి మాధురీ అనే మహిళ ఆత్మహత్య కలకలం రేపుతోంది.. సూసైడ్ కు ముందు సెల్ఫీ వీడియో రికార్డు చేసి మాధురి.. తాను ఆత్మహత్య చేసుకోవడానికి గల కారణాలు వెల్లడించింది.. చందర్లపాడు మండలం సంగళ్లపాలెంలో అబ్బూరి మాధురి.. తన కుటుంబంతో కలిసి ఉంటుంది.. గ్రామీణ ఉపాధి హామీ పథకం పనికి వెళ్లగా ఫీల్డ్ అసిస్టెంట్ మైలా రవితేజ అవమానించటంతో మనస్తాపంతో సూసైడ్ చేసుకుంటున్నానని.. తన సూసైడ్ కు రవితేజ కారణమని.. అతడిపై చర్యలు తీసుకోవాలని.. స్థానిక ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యను తన సెల్ఫీ వీడియోలో మాధురి కోరింది.. ఆ తర్వాత పురుగుల మందు తాగటంతో మాధురి మృతి చెందింది. సూసైడ్ కు ముందు మాధురి మాట్లాడిన సెల్ఫీ వీడియో ఇప్పుడు వైరల్ గా మారింది.. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు.. విచారణ చేపట్టారు.

## ఏపీ నుంచి అబుదాబికి...

**విజయవాడ, మే12( వెలుతురు):**

: ఆంధ్రప్రదేశ్ నుంచి మూడు ప్రత్యేక విమాన సర్వీసులు ప్రారంభం కానున్నాయి. ఈ విషయాన్ని కేంద్ర పౌర, విమానయాన మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ప్రకటించారు. వీటిలో ఓ అంతర్జాతీయ సర్వీస్ కూడా ఉంది. విశాఖపట్నం - అబుదాబి మధ్య ఈ సర్వీస్ ప్రారంభమవుతుంది. జూన్ 13 నుంచి ఈ సర్వీస్ ప్రారంభం అవుతుంది. విశాఖపట్నం నుండి యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ లోని అబుదాబి ఎయిర్ పోర్టుకు ఈ సర్వీస్ ఉంటుంది. ఇండిగో ఎయిర్‌లైన్స్ నడిపే అంతర్జాతీయ సర్వీసు ఇది. ఈ విమానం వారంలో నాలుగు రోజులు నడుస్తుంది. ఈ సర్వీసు విశాఖపట్నాన్ని అంతర్జాతీయ వాణిజ్య కేంద్రంతో అనుసంధానిస్తుంది, వ్యాపారం పర్యాటకాన్ని ప్రోత్సహించే అవకాశం ఉంది. విశాఖపట్నం - భువనేశ్వర్ మధ్య మరో ఇండిగో సర్వీస్ ప్రారంభం కానుంది. జూన్ పన్నెండు నుంచి ఈ సర్వీస్ ప్రారంభిస్తారు. విశాఖపట్నం నుండి ఒడిశాలోని భువనేశ్వర్‌కు ఇండిగో ఎయిర్‌లైన్స్ కొత్త సర్వీసు రెండు తూర్పు భారత నగరాల మధ్య కనెక్టివిటీని మెరుగుపరుస్తుంది, విద్య, వ్యాపారం,పర్యాటకానికి ఉపయోగపడుతుందని అంచనా వేస్తున్నారు. విజయవాడ ఎయిర్ పోర్టు నుండి ఓ కొత్త సర్వీస్ ప్రారంభం కానుంది. జూన్ 2 విజయవాడ నుండి బెంగళూరుకు ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ నడిపే కొత్త సర్వీసు ప్రారంభమవుతుంది. ఈ సర్వీసు ఏపీ రాజధాని ప్రాంతాన్ని భారతదేశ ఐటీ హబ్‌తో అనుసంధానిస్తుంది, వ్యాపార ప్రయాణికులకు , విద్యార్థులకు ప్రయోజనం చేకూరుస్తుంది. విశాఖ- విజయవాడ మధ్య సర్వీసులు పెద్దగా లేవని మాజీ మంత్రి గంటా శ్రీనివాస్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కారణమంగా విజయవాడ - విశాఖపట్నం మధ్య జూన్ 1 నుంచి ఓ సర్వీస్ ను ప్రారంభిస్తున్నారు. ఇండిగో ఎయిర్‌లైన్స్ నడిపే ఉదయం విమాన సర్వీసు, విజయవాడ నుండి 7:15 AMకి బయలుదేరి 8:25 AMకి విశాఖపట్నంలో ల్యాండ్ అవుతుంది. తిరిగి విశాఖపట్నం నుండి 8:45 AMకి బయలుదేరి 9:50 AMకి విజయవాడ చేరుకుంటుంది. ఈ సర్వీసు రాష్ట్రంలోని రెండు కీలక నగరాల మధ్య వేగవంతమైన రవాణాను సులభతరం చేస్తుంది

# చిత్తూరు జిల్లా నేతల్లో దడే దడ

**తిరుపతి, మే12( వెలుతురు):**

ఉమ్మడి చిత్తూరు జిల్లాకు చెందిన వైసీపీ నేతలు గత ప్రభుత్వం హయాంలో ప్రధాన పాత్ర పోషించారు. ప్రభుత్వం మారిపోవడంతో..ఇప్పుడా పార్టీ సీనియర్ నేతలకు కేసుల టెన్షన్ పట్టుకుందట. జిల్లాలో ఏ మూలకు వెళ్లినా..సీఐడీ కేసుల గురించే చర్చ జరుగుతోంది. దీంతో ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియక వైసీపీ కేడర్ తలలు పట్టుకుంటోందట. ప్రస్తుతం జిల్లాలో ఏ ఇద్దరు ముగ్గురు కార్యకర్తలు కలిసినా..సిఐడి ఎలా ముందుకు వెళుతుంది ? ఆ కేసులు నాయకుల మెడకు చుట్టుకుంటుందా ? అనే చర్చ జరుగుతోంది. మాజీ మంత్రి పెద్దిరెడ్డికి ఊహించని షాక్ తగిలింది. మదనపల్లి ఫైల్స్ దగ్ధం కేసులో..తమ తప్పేమీ లేదని ఏం పీక్కుంటారో పీక్కోండి అంటూ సవాల్ విసిరారు పెద్దిరెడ్డి. సీనియర్ అసిస్టెంట్ కస్టడీలో ఉండగానే..పెద్దిరెడ్డి అనుచరుడు మాధవరెడ్డిని అరెస్టుతో షాక్ తగిలిందట. పెద్దిరెడ్డి వ్యక్తిగత కార్యదర్శి తుకారాం ప్రస్తుతం విదేశాల్లో ఉన్నాడు. ఆయనపై సీఐడీ లుక్‌ఔట్ నోటీసులు జారీ చేయడంతో పెద్దిరెడ్డికి టెన్షన్ పట్టుకుందట.మదనపల్లి పరిసర ప్రాంతల్లో గద్దల్లా భూములు కాజేసిన వారంతా.. భయంతో వణికిపోతున్నారట. మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఫ్యామిలీపై మంగళంపేట అటవీ భూములతో పాటు తిరుపతి బుగ్గమఠం భూముల ఆక్రమణ కేసులు ఉన్నాయి. ఈ భూములపై సర్వే కూడా పూర్తయింది. అటు నకిలీ ఎపిక్ కార్డుల వ్యవహారంలో మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, ఆయన కుమారుడు మోహిత్‌రెడ్డి పాత్ర ఉన్నట్లు సీఐడీ



ప్రాథమిక విచారణలో బయటపడిందట. దీనికి తోడు తుడా నిధులను సొంతానికి వాడారన్న దానిపై విజిలెన్స్ విచారణ సాగుతోంది. దీంతో ఈ రెండు కేసుల్లో చెవిరెడ్డికి చిక్కులు తప్పవని పార్టీ కార్యకర్తలు చర్చించుకుంటున్నారు. ఈ కేసులో ఐఎఎస్ గిరీషాతో పాటు మరో అధికారి సస్పెండ్ అయ్యాడు.మరోవైపు ఆడుదాం ఆంధ్రా కేసు .. మాజీ మంత్రి రోజాకు కంటి మీద కునుకు లేకుండా చేస్తోందట. ఆడుదాం ఆంధ్రాలో నిధుల దుర్వినియోగం, టూరిజం శాఖలో దందాలు, ఏపిఐఐసి భూముల కొనుగొలు వ్యవహారంపై సీఐడీ విచారణ చేస్తోంది. శాప్ ప్రధాన కార్యాలయంలో సీఐడీ కీలక వివరాలు సేకరించిందట. ఈ కేసులో ఎప్పుడు ఏం జరుగుతుందోనన్న భయం.. వైసీపీ నేతలను వెంటాడుతోంది. ఇక తిరుపతిలో టీడీఆర్ బాండ్స్‌పై విజిలెన్స్ విచారణ జరుగుతూనే ఉంది. టీడీఆర్ బాండ్లతో తిరుపతి నగర పాలక సంస్థ వంద కోట్లకుపైగా నష్టపోయిందనే ప్రచారం జరుగుతోంది. దీనిపై త్వరలోనే కేసు నమోదు చేయనున్నట్లు తెలుస్తోంది. మాస్టర్ ప్లాన్ మార్పులో భూమన కరుణాకర్‌రెడ్డి, ఆయన కుమారుడు అభినయ్‌రెడ్డి కీలకపాత్ర పోషించారని టీడీపీ నేతలు ఆరోపిస్తున్నారు. ఈ కేసుల్లో స్పీడు పెరిగితే మరింత మంది నిందితులుగా మారే అవకాశం ఉందనే చర్చ నడుస్తోంది.జిల్లాలోని పెద్దిరెడ్డి ఫ్యామిలీ మదనపల్లి ఫైల్స్, అటవీ భూములు, బుగ్గమఠం భూముల అక్రమణ కేసుల్లో ఇరుక్కుపోయింది. చెవిరెడ్డిని నకిలీ ఓటర్లు జాబితా, తుడా నిధుల దుర్వినియోగం కేసులు, భూమన కుటుంబంపై నకిలీ ఎపిక్ కార్డులు, టిడిఅర్ బాండ్స్ కుంభకోణం కేసులు, కల్తీ నెయ్యి వ్యవహారంలో ఆరోపణలున్నాయి. మాజీ మంత్రులు రోజాపై ఆడుదాం ఆంధ్రాతో పాటు..టూరిజం శాఖలో అక్రమాల కేసులు వెంటాడుతున్నాయి. ఇలా జిల్లాకు చెందిన ప్రముఖులంతా సిఐడి టార్గెట్‌లో ఉన్నారట. దీంతో ఎప్పుడూ ఏం జరుగుతుందోననే ఆందోళన సదరు నేతలకు ఉందట. ఇప్పటి దాకా కేసులు పెట్టిన సీఐడీ..మరో అడుగు ముందుకు వేస్తే వాట్ నెక్ట్స్ అన్నది అంతుపట్టక తలలు పట్టుకుంటున్నారట జిల్లా నేతలు.

# కేశినేని యూ టర్న్...

**విజయవాడ, మే12( వెలుతురు):**

బెజవాడ పొలిటిక్స్ మళ్లీ హీటెక్కుతున్నాయి. మాజీ ఎంపీ కేశినేని నాని తిరిగి యాక్టివ్ అవుతున్నారు. రాజకీయంగా ఆయన త్వరలోనే నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిసింది. తిరిగి వైసీపీలో యాక్టివ్ అవ్వాలని ఆయన యోచిస్తున్నారని సమాచారం. విజయవాడ పార్లమెంటుకు 2024, 2019 ఎన్నికల్లో గెలిచిన కేశినేని నానిని పార్టీ నాయకత్వం పక్కన పెట్టింది. ఆయన సోదరుడు కేశినేని చిన్నిని పార్టీలోకి తీసుకు వచ్చి మంచి స్థానం ఇచ్చింది. అయితే ఆగ్రహించిన కేశేనేని నాని టీడీపీని వీడి వైసీపీలోకి వెళ్లిపోయారు 2024 ఎన్నికల్లో వైసీపీ నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. 2024 ఎన్నికల ఫలితాల తర్వాత కేశినేని నాని సంచలన నిర్ణయం తీసుకున్నారు. తాను రాజకీయాలకు దూరంగా ఉంటానని చెప్పారు.రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించారు. అయితే ఆయన తిరిగి రాజకీయంగా యాక్టివ్ అవుతున్నట్లు స్పష్టంగా కనపడుతుంది. తనకు విజయవాడ అంటే ప్రేమ అని పిచ్చి అని కేశినేని నాని గతంలో ఒక సందర్భంలో తెలిపారు. విజయవాడ అంటే ప్రేమతోనే తాను రాజకీయాలకు దూరంగా ఉన్నప్పటికీ సేవ చేయడానికి ముందుంటానని తెలిపారు. అయితే సేవ చేయాలంటే రాజకీయాలు అవసరమని గుర్తించిన కేశినేని నాని త్వరలోనే తిరిగి వైసీపీ జెండా పట్టుకుని తిరిగే అవకాశాలున్నాయంటున్నారు. కేశినేని నాని రాజకీయంగా రీ ఎంట్రీ ఇవ్వాలంటూ ఆయన సన్నిహితులు కూడా వత్తిడి తెస్తున్నారు. పదేళ్ల పాటు అనుభవించిన దర్పం, రాజకీయానికి దూరం కావడం ఇష్టం లేని నాని తిరిగి ఫ్యాన్ వైపు చూస్తారంటున్నారుకేశినేని నాని తొలుత బీజేపీ చేరాలనుకున్నా కూటమిలో టీడీపీతో కలసి ఉండటంతో తనకు బెజవాడ టిక్కెట్ దొరకదని ఆయన గట్టిగా నమ్ముతున్నారు. అందుకే బీజేపీ వైపు కాకుండా తిరిగి



వైసీపీలోనే యాక్టివ్ కావాలని భావిస్తున్నారు. మంచి సమయం చూసుకుని ఆయన తిరిగి వైసీపీలో యాక్టివ్ అవుతారని బెజవాడలో టాక్ బలంగా వినిపిస్తుంది. కూటమి ప్రభుత్వం పై ఏడాది పాలనలో ఏర్పడిన అసంతృప్తి ఈసారి తన గెలుపునకు ఖచ్చితంగా కారణమవుతుందని భావిస్తున్నారు. తనను నమ్ముకున్న వారికి కూడా న్యాయం చేయాలంటే రాజకీయాలలో కొనసాగాలని నిర్ణయించుకున్నారని, అందుకే త్వరలోనే కేశినేని భవన్ నుంచి ఒక ప్రకటన వెలువడే అవకాశముందని తెలిసింది.అందుకే ట్రయల్ లో భాగంగా తన సోదరుడు, ప్రస్తుత విజయవాడ ఎంపీ కేశినేని చిన్నిపై రోజూ ఆరోపణలు చేస్తున్నారు. నేరుగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ట్యాగ్ చేస్తూ రోజుకొక పోస్టు పెడుతున్నారు. విశాఖలో అర్సా సంస్థలకు భూముల కేటాయింపు నుంచి విమర్శలు మొదలుపెట్టిన కేశినేని నాని తాజాగా మద్యం కుంభకోణంలో కూడా చిన్ని ప్రమేయం ఉందన్నట్లు ఆరోపణలు చేస్తున్నారు. అయితే ఇదంతా తాడేపల్లి క్యాంప్ కార్యాలయం నుంచి వచ్చిన స్క్రిప్ట్ అంటూ టీడీపీ నేతలు విమర్శిస్తున్నారు. అయినా వెనక్కు తగ్గని కేశినేని నాని విజయవాడ ఎంపీపైన, తన సోదరుడినే లక్ష్యంగా చేసుకుని విమర్శలు చేస్తుండటంతో బెజవాడ ఎంపీగా పోటీ చేయడానికేనని విశ్లేషకులు కూడా అంటున్నారు. మరి ఎప్పుడు ప్రకటన వస్తుందన్నది చూడాలి. ఈ నేపథ్యంలోనే బెజవాడ పాలిటిక్స్ హీటెక్కాయి.

# రాజకీయాలకు గల్లా ఫ్యామిలీ దూరమేనా

**గుంటూరు, మే12( వెలుతురు):**

ఆంధ్రప్రదేశ్ లో గల్లా కుటుంబం రాజకీయాల నుంచి పూర్తిగా తప్పుకున్నట్లే కనిపిస్తుంది. ఇక ఆ కుటుంబం నుంచి రాజకీయాల్లో యాక్టివ్ అయ్యే వారు కూడా కనిపించడం లేదు. గల్లా అరుణ కుమారి వృద్ధాప్యంతో ఆమె రాజకీయాల నుంచి తప్పుకున్నారు. ఇక ఆమె కుమారుడు గల్లా జయదేవ్ కూడా గతంలో గుంటూరు ఎంపీగా రెండు సార్లు గెలిచి తర్వాత 2024 ఎన్నికలకు ముందు తాను రాజకీయాలకు కొంతకాలం విరామం ఇస్తున్నట్లు ప్రకటించారు. 2024 జరిగిన ఎన్నికల్లోనూ కూటమికి వీచిన బలమైన గాలిలో గల్లా జయదేవ్ ఖచ్చితంగా విజయం సాధించే వారు. మరోసారి పార్లమెంటు సభ్యుడిగా ఎన్నికయ్యేవారు. అంతా బాగుంటే కేంద్ర మంత్రిగా కూడా అయ్యేవారు. కానీ తనంతట తానే తప్పుకోవడంతో ఆయన స్థానంలో గుంటూరు ఎంపీగా పోటీ చేసి గెలిచిన పెమ్మసాని చంద్రశేఖర్ కేంద్రమంత్రి అయ్యారు.2024 ఎన్నికలకు ముందు గల్లా జయదేవ్ రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు చెప్పారు. అయితే కొద్దికాలమేనని, తాను మళ్లీ రాజకీయాల్లో యాక్టివ్ అవుతానని ఆయన తెలిపారు. వ్యాపారాలను గాడినపెట్టేందుకు వాటిని విస్తరించేందుకే గల్లా జయదేవ్ ఈ నిర్ణయం తీసుకున్నారు. మరోవైపు రాజకీయాల్లో ఉండి వ్యాపారాలు చూసుకోవడం కష్టమని భావించి ఆయన వ్యాపారాలకే ప్రాధాన్యత ఇచ్చారు. రాజకీయాల్లోకి ఎప్పుడైనా



మళ్లీ ఎంట్రీ ఇవ్వవచ్చుని, వ్యాపారాలు ఒకసారి దెబ్బతింటే అన్ని రకాలుగా కోలుకోలేకుండా పోతామని ఆయన అంచనా వేసి ఈనిర్ణయం తీసుకున్నారు. ఆయన నిర్ణయంలో వాస్తవాలు చాలా ఉన్నాయనే అనుకోవాలి.కానీ ఇప్పుడు రాజకీయాల్లోకి వచ్చినా ఆయన పోటీచేయడానికి ఎక్కడా ఖాళీలేదు. గుంటూరు నియోజకవర్గానికి టీడీపీ నేతగా పెమ్మసాని చంద్రశేఖర్ వచ్చారు. ఆయన కూడా వ్యాపారవేత్త. ఎంపీలలోనే అత్యంత సంపన్నుడు కూడా. గుంటూరు జిల్లాకు స్థానికుడు. ఆర్థికంగా బలవంతుడు. ఇక గుంటూరు నియోజకవర్గం మాత్రం గల్లా జయదేవ్ చేతుల్లోకి మళ్లీ రాదన్నది కూడా అంతే వాస్తవం. పెమ్మసానిని కాదని గల్లా జయదేవ్ కు భవిష్యత్ లో తెలుగుదేశం పార్టీ టిక్కెట్ ఇచ్చే అవకాశం అస్సలు ఉండదు. అందుకే ఇక గుంటూరు నియోజకవర్గం గల్లా రాజకీయ డైరీ నుంచి కొట్టి వేయక తప్పదని ఆయనకు అర్థమయింది. అందుకే రాజకీయాలకు దూరంగా ఉన్నారు.పరిస్థితుల్లో గల్లా జయదేవ్ కు 2029 ఎన్నికల్లో ఏ నియోజకవర్గం ఖాళీ లేదు. కూటమి పార్టీలు మళ్లీ వచ్చే ఎన్నికల్లో పోటీ చేసే అవకాశముండటంతో అన్ని ప్రధానమైన పార్లమెంటు నియోజకవర్గాల్లోనూ ఆ పార్టీలకు చెందిన నేతలున్నారు. ఇక శాసనసభకు పోటీ చేసే ఆలోచన లేదు. వారి కుటుంబానికి అడ్డాగా ఉన్న చంద్రగిరి నియోజకవర్గంలో కూడా ఇప్పుడు పులవర్తి నాని ఉన్నారు. పైగా శాసనసభకు పోటీ చేసే ఆలోచనలో గల్లా జయదేవ్ లేరు. ఇక ఏదైనా ఛాన్స్ ఉంటే రాజ్యసభకు మాత్రమే ఆయన వెళ్లాల్సి ఉంటుంది. సామాజికవర్గం పరంగా చూసినా ఇప్పట్లో ఆఅవకాశం లేదన్నది కూడా అంతే నిజం. అందుకే గల్లా కుటుంబానికి రాజకీయానికి దాదాపుగా దూరమయినట్లేనన్నది రాజకీయ విశ్లేషకుల అంచనా.

## కరెంట్ షాక్ తప్పదా

**ఒంగోలు, మే12( వెలుతురు):**

ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. వచ్చే నెలతో చంద్రబాబు ముఖ్యమంత్రిగా బాధ్యతలను చేపట్టి ఏడాది కావస్తుంది. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నారు. అనేక హామీలు పెండింగ్ లో ఉన్నప్పటికీ నిధుల కొరత కారణంగానే అమలు చేయలేకపోతున్నామని చంద్రబాబు ప్రజలకు చెప్పడానికి ఏమాత్రం సంకోచించడం లేదు. ప్రజలు కూడా గత ప్రభుత్వం చేసిన అప్పుల నుంచి బయటపడాలంటే ఇచ్చిన హామీల కోసం మరికొంత కాలం వెయిట్ చేయాల్సి ఉంటుందని మానసికంగా సిద్ధమయ్యారు. చంద్రబాబు ప్రజలకు పదే పదే చెబుతూ వారిని హామీల విషయంలో పెద్దగా వ్యతిరేకత రాకుండా చూసుకోగలిగారు.ఒకే ఒక విషయంలో మాత్రం చంద్రబాబు చేయి దాటి పోయిందనే చెప్పాలి. అదే విద్యుత్తు బిల్లులు. ఆంధ్రప్రదేశ్ లో విద్యుత్తు బిల్లులు భారీగా వస్తున్నాయి. గతంలో రెండు వందల రూపాయలు వచ్చిన బిల్లు నేడు ఎనిమిది వందల రూపాయలకు చేరుకోవడంతో సామాన్యుల నుంచి వ్యాపారుల వరకూ విద్యుత్తు బిల్లుల విషయంలో మాత్రం అసంతృప్తిగా ఉన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాల కారణంగానే ట్రూ అప్ ఛార్జీలను విధించాల్సి వచ్చిందని ప్రభుత్వం పదే పదే చెబుతున్నప్పటికీ ప్రజల చెవుల్లోకి ఎక్కడం లేదు. ప్రతి నెలా విద్యుత్తు బిల్లులు అధిక మొత్తంలో చెల్లించాల్సి రావడంతో కూటమి ప్రభుత్వం పై కొందరు బహిరంగంగానే నెగిటివ్ కామెంట్స్ చేస్తున్నారు.కేవలం ట్రూ అప్ ఛార్జీలు మాత్రమే కాదు అనేక ఛార్జీలు వేయడంతో తాము వినియోగించిన విద్యుత్తు కొంతఅయినా ఎక్కువ మొత్తం చెల్లించాల్సి వస్తుందని భావిస్తున్నారు. ఇటీవల ఒక సర్వే సంస్థ గ్రామీణ, అర్బన్ ఏరియాల్లో ప్రజల అభిప్రాయాలను సేకరించినప్పుడు విద్యుత్తు సమస్యలపైనే ఎక్కువగా ప్రభుత్వ వ్యతిరేక కామెంట్స్ చేసినట్లు ఆ సంస్థ వెల్లడించింది. ఇక చిరు వ్యాపారులు కూడా తమకు వచ్చే రోజు వారి ఆదాయం కంటే నెలవారీ వచ్చే విద్యుత్తు బిల్లులే అధికంగా ఉన్నాయని చెబుతున్నారు. ఎన్నికలకు ముందు తాము అధికారంలోకి వస్తే విద్యుత్తు ఛార్జీలను పెంచబోమని చంద్రబాబు హామీ ఇచ్చారు. కానీ ఆ హామీని అమలు చేయడం లేదని అసహనం వ్యక్తం చేస్తున్నారు. అంటే కూటమి ప్రభుత్వం విద్యుత్తు ఛార్జీల విషయంలో మేలుకోకపోతే భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరికలు మాత్రం బాగానే అందుతున్నాయి.

# ఆ లింక్స్ తో జాగ్రత్త



**హైదరాబాద్, మే 12, ( వెలుతురు)**
భారత్ పాక్ దేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు తగ్గినా భద్రత విషయంలో అప్రమత్తంగా ఉండాలంటున్నారు హైదరాబాద్ పోలీసులు. ముఖ్యంగా సైబర్ వార్ విషయంలో ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. భారత పౌరులను టార్గెట్ చేస్తూ సోషల్ మీడియాలో పాక్ సైబర్ దాడులు చేస్తోందని నగర పోలీసులు తెలిపారు. కాబట్టి ప్రజలు, మరీ ముఖ్యంగా యువత అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.పాక్ ఈ సైబర్ యుద్ధానికి మాల్వేర్‌లో 'డాన్స్ ఆఫ్ ది హిల్లరీ' అనే వైరస్‌ను వినియోగిస్తోంది. ఈ వైరస్‌ను వీడియో ఫైల్స్ లేదా డాక్యుమెంట్ రూపంలో పంపిస్తోంది. ఒకసారి ఇది యాక్టివేట్ అయితే మన మొబైల్స్, కంప్యూటర్స్ శత్రువుల ఆధీనంలోకి వెళ్లినట్టేనని హైదరాబాద్ పోలీసులు హెచ్చరిస్తున్నారు. ప్రజల వ్యక్తిగత సమాచారంతో పాటు బ్యాంకింగ్ డేటాను చోరీ చేయడమే లక్ష్యంగా పాక్ ఈ సైబర్ అటాక్స్‌ను ప్లాన్ చేస్తోందని పోలీసులు అధికారులు చెబుతున్నారు. మాల్వేర్ అటాక్స్ ముప్పు ఉంటడంతో నగర పోలీసులు హై అలర్ట్ ప్రకటించారు. అనుమానాస్పద ఫైల్స్, లింక్స్, అటాచ్‌మెంట్స్ ఓపెన్ చేయొద్దని సూచించారు. మరీ ముఖ్యంగా .apk, .exe ఫైల్స్ ఓపెన్ చేయొద్దని చెబుతున్నారు. టెలిగ్రామ్, వాట్సాప్‌లో తెలియని నెంబర్స్ నుంచి లింక్స్ వస్తూ ఉంటాయి. అలాంటి వాటిని పట్టించుకోవద్దని సూచించారు.ఉద్రిక్తతల నేపథ్యంలో హైదరాబాద్ పోలీసులు మరిన్ని సూచనలు చేస్తున్నారు. తెలియని వ్యక్తులే కాదు.. తెలిసిన వ్యక్తుల నుంచి వచ్చే ఫార్వాడెడ్ లింక్స్ ఓపెన్ చేయొద్దు, వాటిని మళ్లీ ఫార్వాడ్ చేయొద్దని సూచించారు. మెసేజింగ్ యాప్‌ల ద్వారా వచ్చిన APK ఫైల్‌లను ఇన్‌స్టాల్ చేస్తే ప్రమాదం కొని తెచ్చుకున్నట్టేనని హెచ్చరించారు. అత్యవసరం అనుకుంటే Google Play Store లేదా అధికారిక యాప్ స్టోర్‌ల నుంచి మాత్రమే ఇన్‌స్టాల్ చేయాలని సూచించారు. OTPలు కూడా ఎవరికీ షేర్ చేయొద్దని చెబుతున్నారు సైబర్ క్రైమ్ అధికారులు. ఇక వాట్సాప్ లో వచ్చే ఫోటోలు, వీడియోలు ఆటోమేటిక్‌గా డౌన్ లోడ్ అయ్యే సెట్టింగ్స్ ఆఫ్‌లో ఉంచుకోవాలని చెబుతున్నారు పోలీసులు. అనుమానాస్పదమైన లింక్స్, అటాచ్ మెంట్స్ వస్తే cybercrime.gov.in లో తెలియజేయాలని వినియోగదారులను హైదరాబాద్ పోలీసులు అలర్ట్ చేశారు.

## ఆపదల ఆదుకునే వారే నిజమైన దేవుళ్ళు

**కమాన్ పూర్ మే 12, ( వెలుతురు)**
ఆపదల ఆదుకునే వారే నిజమైన దేవుళ్ళు అని కమాన్పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్ కమాన్ పూర్ లైన్స్ క్లబ్ అధ్యక్షుడు సాన రామకృష్ణారెడ్డి అన్నారు. కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన గుర్రం వైష్ణవి అనే చిన్నారి బ్రెయిన్ ట్యూమర్ తో బాధపడుతుంది. వారిది పేద కుటుంబం కావడంతో వైష్ణవి తల్లి రమ్య సుధా.. వైద్యం కోసం హెల్పింగ్ హ్యాండ్స్ అధ్యక్షులు నారాగోని సతీష్ ను కోరారు. ఈ నేపథ్యంలో హెల్పింగ్ హ్యాండ్స్ వాట్సాప్ గ్రూప్ సభ్యులు రూ, 1, 33, 400 ల డబ్బులు జమ చేశారు. ఎస్. ఐ కొట్టె ప్రసాద్, కమాన్ పూర్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు సాన రామకృష్ణారెడ్డి చేతుల మీదుగా బాధితురాలు తల్లికి అందజేయడం జరిగింది. ఈ సందర్బంగా ఎస్. ఐ కొట్టె ప్రసాద్ మాట్లాడుతూ.. హెల్పింగ్ హ్యాండ్స్ గ్రూప్ సభ్యులు ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబానికి వైద్య సహాయం కోసం ఆర్థిక సహాయం చేయడం అభినందనీయమన్నారు. ఇప్పటికే చాలా కుటుంబాలకు అండగా నిలిచినట్లు ఇక పై ముందుకూడా మరిన్ని సేవ కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హ్యాండ్స్ అధ్యక్షులు నారగోని సతీష్ గౌడ్ , జబ్బార్ ఖాన్,ఇనగంటి రోహిత్ రావు, మెడగోని విజయ్ గౌడ్, గుర్రం లక్మిమల్లు, మల్యాల విజయ్ గౌడ్, నారగోని సరిత, గీసగోని శ్రీనివాస్ ,సయ్యద్ జాకీర్, ఎండి అఫ్సర్, చెన్నూరి అభిలాష్,పొన్నం రమేష్, కోలేటి మహేష్, నల్లెల్లి ఈశ్వర్, దయ్యాల రమేష్, సంద వంశీ, ఎండి అఫ్రోజ్ , సాజన్ పాటు తదితరులు పాల్గొన్నారు.

## వానా కాలం వస్తోంది...రిపేర్ ఎప్పుడు



**ఖమ్మం, మే 12, ( వెలుతురు)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెయిచల్ల మండలాల సరిహద్దు ప్రాంతం లోని తాళి పేరు ప్రాజెక్టు ఆర్ సి సి ఛానల్ లక్ష్యం నేరుగారితోంది. సుమారు 3100 ఎకరాలకు సాగునీరు అందించేందుకు 1998 లో ప్రారంభించిన తల్లి పేరు ఆర్సిసి ఛానల్ లీకులమయంగా మారి రైతులకు సాగునీరు అందించడం లేదుఆసియా ఖండంలోనే అతిపెద్ద నిర్మాణంగా పేరుగాంచిన మారేడు బాకా లో ఆర్ సి సి ఛానల్ శిథిలావస్థకు చేరి రైతుల పాలు శాపంగా మారింది. ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన రైతులకు సాగునీరు అందించాలని లక్ష్యంతో అప్పటి ప్రభుత్వం తాళిపేరు ప్రాజెక్టు ఎడమ కాలువ పరిధిలోని ఎల్డి 4పై నిర్మించిన ఈ ఆర్ సి సి ఛానల్ ఆయకట్టు చివర ఉన్న సింగారం, గంగా రం ,నిమ్మలగూడెం, ఎన్ లక్ష్మీపురం, పాలూరిపేట ప్రాంతాల్లో మూడు వేల ఒక వంద ఎకరాలకు సాగునీరు అం దించాల్సి ఉంది.1998లో చేపట్టిన నిర్మాణం పట్టుమని రెండు సంవత్సరాలు మాత్రమే కాలువల ద్వారా సాగునీరు అందింది. ఆ తర్వాత 2019లో కాలువలకు గండ్లు పడటం ద్వారా సాగునీరు సరఫరా నిలిచిపోయింది. ఆ సమయంలో తవ్విన కాలువలు కేవలం అలంకారప్రాయంగా మిగిలాయి.తాళి పేరు ఎడమ కాలువలో భారీగా పోడిక ఏర్పడడం తోపాటు ఆ యకట్టు పెరగడంతో ఎల్డి 4లో ఆర్ సి సి ఛానల్ కలిపే ప్రాంతం వరకు సాగునీరు అందడం లేదు. కాలువ ఎగువన వానాకా లం పంట పూర్తి అయిన తర్వాత మాత్రమే ఆర్ సి సి ఛానల్ వరకు సాగునీరు అందుబాటులోకి వస్తుంది. ఆర్ సి సి ఛానల్ శిధి లమై నేరు వృధాగా పోతున్న అధికార యం త్రాంగం పట్టించుకోవడం లేదని, మన మతలపై దృష్టి సారించడం లేదని లేదని రైతుల ఆరోపిస్తున్నారు. వచ్చే వర్షాకాలం నాటికైనా ఆర్సీసీ ఛానల్ మరమ్మతులు పూర్తి చేసి కా లవ చివరి వరకు ఉన్న భూములకు సాగునీ రు అందించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయమై తాళి పేరు ప్రాజెక్టు ఈ ఈ ఎస్ డి అహమ్మద్ జానీ ని వివరణ కోరగా నెలరోజుల క్రితమే తాను బాధ్యతలు చేపట్టానని, దుమ్ముగూడెం మండల కు చెందిన ఆర్సీసీ కెనాల్ అంశం తన దృష్టిలో లేదన్నారు. తెలుసుకొని పరిస్థితిని పర్యవేక్షిస్తానన్నారు.

# ఈడీ తరహాలో హైడ్రా

**హైదరాబాద్, మే 12, ( వెలుతురు)**
హైడ్రా.. ఈ పేరు మళ్లీ మారుమోగుతోంది. ఇటీవలే దీనికి సంబంధించిన పోలీస్ స్టేషన్‌ను ప్రారంభించారు. ఈ నేపథ్యంలో హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ కీలక వ్యాఖ్యలు చేశారు. హైడ్రా కూడా ఈడీ తరహాలో ఆస్తులను ప్రభుత్వానికి అటాచ్ చేస్తుందని స్పష్టం చేశారు.హైదరాబాద్ నగరంలో కబ్జాలు చేస్తే.. కఠిన చర్యలు ఉంటాయని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. ప్రభుత్వ స్థలాలు, చెరువులు, పార్క్‌లు కబ్జాచేస్తే.. ఈడీ తరహాలో వారి ఆస్తులను ప్రభుత్వానికి అటాచ్ చేస్తామని హెచ్చరించారు. హైడ్రా పోలీస్‌స్టేషన్‌లో నేరుగా కేసులు నమోదు చేయరన్న రంగనాథ్.. ఫిర్యాదులపై ప్రాథమిక విచారణ జరిపిన తర్వాతే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. నాంపల్లి ఏసీజే ప్రత్యేక కోర్టులో.. హైడ్రా కేసులను విచారణ చేస్తారని వివరించారు. కబ్జా చేసినట్టు నిరూపణ అయితే జైలు శిక్ష పడుతుందని.. హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ స్పష్టం చేశారుముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మే 8వ తేదీన హైదరాబాద్‌లో మొట్టమొదటి హైడ్రా పోలీస్ స్టేషన్‌ను ప్రారంభించారు. దీన్ని ముఖ్యంగా చెరువులు, పార్కులు, ప్రభుత్వ ఆస్తులు వంటి ముఖ్యమైన ప్రభుత్వ భూములను పరిరక్షించడానికి ఏర్పాటు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 'పేద, బలహీన వర్గాల పట్ల మానవత్వం, దయతో వ్యవహరించాలి. అదే సమయంలో నీటి వనరులు, ప్రభుత్వ భూములపై అనధికారిక ఆక్రమణలను తొలగించాలి.






పేదలకు సంబంధించిన కేసులను ప్రత్యామ్నాయ ఏర్పాట్ల కోసం ప్రభుత్వ దృష్టికి తీసుకురావాలి' అని సీఎం సూచించారుహైడ్రా సిబ్బంది వినియోగం కోసం కొత్త వాహనాలను కూడా ముఖ్యమంత్రి ప్రారంభించారు. వీటిలో డీసీఎంలు, స్కార్పియో కార్లు, బైక్‌లు ఉన్నాయి.

హైడ్రా కేవలం కూల్చివేతల సంస్థ కాదని, చట్టవిరుద్ధమైన ఆక్రమణల వల్ల నాలాలు మూసుకుపోవడం, స్వల్ప వర్షాలకే వరదలు రావడం వంటి సమస్యలను నివారించడానికి, ప్రజల ఆస్తులను రక్షించడానికి ఏర్పాటు చేసినట్టు ముఖ్యమంత్రి వివరించారుహైదరాబాద్ నగరంలో వరదలు, అగ్ని ప్రమాదాలు వంటి విపత్తుల సమయంలో ప్రజలు, ఆస్తులను రక్షించడానికి హైడ్రా త్వరగా స్పందిస్తుందని అధికారులు చెబుతున్నారు. ఎన్డీఆర్ఎఫ్, రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ (ఎస్డీఎంఏ) వంటి ఇతర ఏజెన్సీలతో సమన్వయం చేసుకుంటుంది. భవిష్యత్తులో సంభవించే విపత్తులను అంచనా వేయడానికి రిస్క్ అసెస్‌మెంట్ డేటాబేస్‌ను కూడా హైడ్రా నిర్వహిస్తుంది.నీటి నిలుపుదల, రోడ్లు దెబ్బతినడం, ఇతర విపత్తుల సమయంలోనూ హైడ్రా యాక్టివ్‌గా ఉంటుంది. ఆయా సమయాల్లో ట్రాఫిక్‌ను నియంత్రించడానికి.. ట్రాఫిక్ పోలీసులతో సమన్వయం చేసుకుంటుంది. తద్వారా ట్రాఫిక్ జామ్‌లను తగ్గించి, రాకపోకలకు అంతరాయం లేకుండా చూస్తుంది. హైడ్రా కేవలం కూల్చివేతలకే పరిమితం అని చాలామంది ప్రచారం చేస్తున్నారని.. కానీ హైడ్రా అనేక విధులు నిర్వర్తిస్తోందని అధికారులు వివరిస్తున్నారు.

# కొత్తవి వద్దు...పాతవి ముద్దు



**హైదరాబాద్, మే 12, ( వెలుతురు)**
కరోనా తరువాత ప్రతి ఒక్కరి జీవితం పూర్తిగా మారిపోయింది. ఈ సమయం నుంచి ప్రతి ఒక్కరూ సొంతంగా ఇల్లు, వాహనం ఉండాలని కోరుకుంటున్నారు. ఈ క్రమంలో చాలా మంది సొంత ఇల్లు నిర్మించుకోవడంతో పాటు అపార్టు మెంట్లలో ప్లాట్ కొనుగోలు చేస్తున్నారు. అయితే సరైన ఆదాయం లేనివారు పాత ఇళ్లను కొనుగోలు చేస్తున్నారు. 2018-19 సంవత్సరం కంటే 2024-25 సంవత్సరానికి 5 శాతం పెరిగినట్లు ఇంటిగ్రేటేడ్ రియల్ ఎస్టేట్ మార్కెట్ ప్లేస్ స్క్వేర్ యార్డ్స్ నివేదిక తెలిపింది. ఈ కాలంలో రియల్ ఎస్టేట్ రంగం అభివృద్ధి చెందినా.. మరోవైపు కొత్త ఇళ్లతో పాటు పాత ఇళ్లను కూడా కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. అయితే కొత్త ఇళ్ల కంటే పాత ఇళ్లు ఎందుకు కొనుగోలు చేస్తున్నారంటే?2020 సంవత్సరం వరకు హైదరాబాద్ తో పాటు ప్రధాన నగరాల్లో ఇళ్ల ధరలు అందుబాటులో ఉండేవి. కానీ కరోనా తరువాత పరిస్థితి మారిపోయింది. చాలా మంది సొంత ఇల్లు కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు.

కొందరు సొంతంగా ఇళ్లు నిర్మించుకోవడం కంటే.. రెడీమేడ్ గా ఉన్న ఇళ్లు కొనుగోలు చేయడానికే ఆసక్తి చూపారు. అయితే కొత్తగా అపార్ట్ మెంట్ లో ఇళ్లు కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపినా.. వాటి ధరలు అమాంతం పెరగాయి. దీంతో ఆదాయం తక్కువగా ఉన్న వారు సెకండ్ హ్యాండ్ ఇళ్ల కోసం ఆరా తీయడం మొదలు పెట్టారు. మరోవైపు చాలా మంది లగ్జరీ గృహాలను నిర్మించుకోవాలని అనుకోవడంతో మిడిల్ క్లాస్ పీపుల్స్ సెకండ్ హ్యాండ్ ఇళ్లను కొనుగోలు చేయాలని అనుకుంటున్నారు.ఈ పరిస్థితి హైదరాబాద్ లో కూడా ఉంది.

రిజిస్ట్రేషన్ ప్రకారం 2024-2025 ఏడాదిలో మొత్తం 71వేల యూనిట్లు రిజస్ట్రేషన్ అయ్యాయి. వీటిలో 35 వేలు కొత్త ఇళ్ల రిజిస్ట్రేషన్లు ఉంటే.. 36 వేలు సెకండ్ హ్యాండ్ రిజిస్ట్రేషన్లుగా నమోదయ్యాయి. 2024-25 సంవత్సరంలో మొత్తంగా ప్రైమరీ యూనిట్లు 49 శాతంగా ఉంటే .. సెకండరీ యూనిట్ల శాతం 51 శాతంగా ఉంది. కొత్త ఇల్లు కంటే పాత ఇల్లు కొనుగోలు చేయడం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయి. అందుకే వీటికి ప్రాధాన్యత ఇస్తున్నారు. కొత్త ఇళ్లు నిర్మించుకోవాలంటే అనువైన ప్రదేశం కావాలి. అంతేకాకుండా తాగునీరు, ఇతర సౌకర్యాలు అందుబాటులో ఉండే విధంగా చూస్తున్నారు.

అదే పాత ఇళ్లు సౌకర్యాలు ఉన్న ప్రాంతాల్లో కొనుగోలు చేయడం వల్ల ఎలాంటి ఇబ్బంది ఉండదని అనుకుంటున్నారు. ఈ క్రమంలో పాత ఇళ్లకు డిమాండ్ పెరుగుతోంది.అయితే పాత ఇల్లు కొనుగోలు చేసే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని రియల్ ఎస్టేట్ రంగ నిపుణులు తెలుపుతున్నారు. రీసేల్ ప్రాపర్టీస్ లో ఎక్కువ శాతం మోసం జరుగుతూ ఉంటాయని అంటున్నారు. పాత ఇల్లు కొనుగోలు చేసే ముందు వాటర్ లీకేజ్ గురించి పూర్తిగా తెలుసుకోవాలి. అందువల్ల పాత ఇల్లును వర్షా కాలంలో కొనుగోలు చేయడం వల్ల ఎలాంటి సమస్యలు ఉన్నా తెలిసిపోతుంది. పాత ఇల్లు కొనుగోలు చేసే సమయంలో మధ్యవర్తులను నమ్మకుండా నేరుగా విక్రయదారుడిని నుంచి అసలు విషయాలు తెలుసుకోవాలి.

# మద్యం కుంభకోణంలో తవ్వేకొద్ది విస్తుపోయే నిజాలు

**నెల్లూరు మే 12, ( వెలుతురు)**
వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో జరిగిన మద్యం కుంభకోణంపై కూటమి ప్రభుత్వం దృష్టి పెట్టిన సంగతి తెలిసిందే. ఇప్పటికే అధికారంలోకి వచ్చిన వెంటనే సిఐడి ప్రాథమిక స్థాయి విచారణ చేపట్టింది. అటు తరువాత ప్రత్యేక దర్యాప్తు బృందం సిట్ ఏర్పాటయింది. విజయవాడ సిటీ పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో ఉన్నత స్థాయి దర్యాప్తు బృందం విచారణను కొనసాగించింది. దాదాపు 3,500 కోట్ల రూపాయల కుంభకోణం జరిగినట్లు ప్రాథమిక నిర్ధారణకు వచ్చింది. మరోవైపు వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నాసిరకం మద్యంతో చాలామంది అనారోగ్యానికి గురైనట్లు నిపుణుల కమిటీ సంచలన నివేదిక ఇచ్చింది. కాలేయంతో పాటు నాడీ సంబంధిత వ్యాధులు భారీగా పెరిగాయని స్పష్టం చేసింది. అయితే ఇప్పటికే మద్యం కుంభకోణంలో మనీ ల్యాండరింగ్ జరిగిందన్న ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో.. ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ ఈడి ఎంట్రీ ఇచ్చింది. సిట్ దర్యాప్తు నివేదిక అనుగుణంగా విచారణ చేపట్టేందుకు సిద్ధపడినట్లు తెలుస్తోంది.మద్యం కుంభకోణం పై ప్రత్యేక దర్యాప్తు బృందం విచారణ కొనసాగుతోంది. అదే సమయంలో నిపుణుల కమిటీ సైతం అప్పటి మద్యంతో జరిగిన అనారోగ్య అనర్థాలను గుర్తించే పనిలో పడింది. అయితే నిపుణుల విచారణలో సంచలన అంశాలు బయటపడ్డాయి. 2019 నూతన మద్యం పాలసీ అందుబాటులోకి వచ్చిన తరువాత రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ మద్యం దుకాణాలు ఏర్పాటయ్యాయి. అయితే ఈ దుకాణాల్లో లభించిన మద్యం తాగిన వారిలో కాలేయవ్యాధులు రెట్టింపు అయ్యాయి. సాధారణంగా మద్యం తాగితే కాలేయ వ్యాధులు సంక్రమిస్తుంటాయి.

2014 నుంచి 2019 మధ్య 14 వేల వరకు ఉన్న మద్యపాన సంబంధిత కాలేయ వ్యాధులు.. 2019 తర్వాత రెట్టింపు అయ్యాయి. రికార్డు స్థాయిలో 29,369 కి పెరిగాయి. ఐదేళ్లతో పోలిస్తే ఏకంగా 100% రుగ్మతలు పెరిగాయి. నాడీ సంబంధిత వ్యాధుల పరిస్థితి కూడా అలానే ఉంది. ఏకంగా నాడీ వ్యాధులు 892 శాతానికి పెరగడం ఆందోళన కలిగిస్తోంది. మద్యం తాగిన వారిలో 2014 నుంచి 2019 మధ్య నాడి సంబంధిత వ్యాధిగ్రస్తులు 1276 మంది ఉంటే.. 2019 తర్వాత ఆ సంఖ్య 12,663 కు చేరడం విస్మయ పరుస్తోంది.కిడ్నీ వ్యాధులు, మానసిక రుగ్మతలకు అప్పటి మద్యం కారణమని తాజా విచారణలో వెల్లడయ్యింది. 2019 అక్టోబర్లో వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం మద్యం దుకాణాలను ప్రారంభించింది. అయితే అంతకుముందు అన్ని రకాల ప్రీమియం బ్రాండ్లు అందుబాటులో ఉండేవి. కానీ దేశంలో ఎక్కడా చూడని, వినని మద్యం బ్రాండ్లు ప్రభుత్వ మద్యం దుకాణాల్లో లభించేవి.

అప్పట్లో నాసిరకం మద్యం అమ్మకాలపై విపక్షాలు గట్టిగానే ప్రశ్నించాయి. కానీ వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం పెడచెవిన పెట్టింది. అయితే వైయస్సార్ కాంగ్రెస్ హయాంలో మద్యం డిస్టలరీలన్నీ వైయస్సార్సీపీ నేతల వేనని ఆరోపణలు ఉన్నాయి. ఏ కంపెనీ కమిషన్లు ఎక్కువగా ముట్టచెబితే వాటి సరఫరాకు అప్పటి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చేది. మద్యం కుంభకోణంలో అరెస్ట్ అయిన రాజ్ కసిరెడ్డి నేతృత్వంలో అప్పటి వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలు హైదరాబాదులో ఈ కంపెనీల ప్రతినిధులతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారన్న ఆరోపణలు ఉన్నాయి. ప్రతి మద్యం సీసా పై 50 రూపాయల కు తగ్గకుండా కమీషన్లు దండుకున్నారని సిట్ దర్యాప్తులో తేలినట్లు తెలుస్తోంది. నాసిరకం మద్యం సరఫరా చేసి.. ప్రజారోగ్యానికి భంగం వాటిల్లినట్లు అప్పట్లో ఆరోపణలు వినిపించాయి. చాలా రుగ్మతలతో ప్రజలు చనిపోయారు. కానీ అవన్నీ నాసిరకం మద్యం వల్లేనని ఆరోపణలు వచ్చినా.. అప్పట్లో వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం కనీస స్థాయిలో కూడా స్పందించలేదు.ఇప్పటివరకు ప్రత్యేక దర్యాప్తు బృందం సిట్ విచారణ చేపట్టింది. విచారణలో తేలిన అంశాలను.. కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ కు బదిలీ చేసినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే ఈడి మరోసారి దర్యాప్తును ముమ్మరం చేసింది.

ప్రాథమిక నివేదిక ఆధారంగా దర్యాప్తులో పలు అంశాలపై దృష్టి పెట్టింది. అప్పట్లో జాతీయ ప్రీమియం బ్రాండ్లను పక్కనపెట్టి.. వైయస్సార్ కాంగ్రెస్ నేతలకు చెందిన కంపెనీల నుంచి, కమీషన్లు ఎక్కువగా ఇచ్చిన సంస్థల నుంచి మద్యం ఆర్డర్ చేసినట్లు పక్కా ఆధారాలు సేకరించినట్లు సమాచారం. జాతీయస్థాయిలో పేరుమోసిన ప్రీమియం మద్యం బ్రాండ్లను పక్కనపెట్టి.. ఆంధ్ర గోల్డ్ విస్కీ, గుడ్డు ఫ్రెండ్స్ విస్కీ, దేర్ హౌస్ బ్రాందీ, ఛాంపియన్ స్పెషల్ విస్కీ, హాట్స్ డిజైర్ విస్కీ వంటి కొత్త, స్థానికంగా ఉత్పత్తి చేయబడిన ప్రాణులను నిబంధనలకు విరుద్ధంగా విక్రయాలు చేశారని తాజాగా తేలింది. కేవలం నాసిరకం మద్యంతో ఏపీ ప్రజల ఆరోగ్యానికి భంగం వాటిల్లిందని తెలియడం సంచలనం కలుగుతోంది. ఈడి ఎంట్రీ తో మద్యం కుంభకోణం లో అసలు సిసలైన నిజాలు వెలుగు చూసే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది.



# ఆర్థిక కష్టాల్లో పాకిస్తాన్



**లాహోర్, మే 12, ( వెలుతురు)**

ప్రస్తుత కాలంలో ఇంటర్నెట్ మన జీవితంలో ఒక ముఖ్యమైన భాగంగా మారిపోయింది. వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, యూట్యూబ్ వంటి సోషల్ మీడియాను మనం ప్రతిరోజూ ఉపయోగిస్తాం. కానీ భారతదేశంలో ఇంటర్నెట్ చాలా చౌకగా లభిస్తుంది. అదే మన పొరుగు దేశం పాకిస్తాన్‌లో రెండింతల ధర పలుకుతుంది. ఆశ్చర్యంగా ఉంది కదూ? మరి పాకిస్తాన్‌లో ఇంటర్నెట్ ఎంత ఖరీదైనదో, వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్ వంటివి వాడటానికి ఎంత ఖర్చవుతుందో వివరంగా తెలుసుకుందాం.పాకిస్తాన్‌లో 1 GB ఇంటర్నెట్ డేటా సగటు ధర దాదాపు రూ.30. అదే భారతదేశంలో ఈ డేటా రూ.12-రూ.14కి లభిస్తుంది. అంటే పాకిస్తాన్‌లోని ప్రజలు వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్ వంటి యాప్‌లను ఉపయోగించడానికి భారతదేశం కంటే రెండింతల కంటే ఎక్కువ డబ్బు ఖర్చు చేస్తున్నారు.పాకిస్తాన్‌లో ప్రతి ఒక్కరూ రోజుకు 1 GB డేటాను ఉపయోగిస్తే నెలకు వారికి దాదాపు రూ.900 వరకు ఖర్చు అవుతుంది. అదే భారతదేశంలో ఈ ఖర్చు రూ.300-రూ.400లో ముగుస్తుంది. దీని కారణంగా పాకిస్తాన్‌లోని ప్రజలు సోషల్ మీడియా, వీడియో యాప్‌లను కొంచెం ఆలోచించి వాడుకుంటారు.భారతదేశమే కాకుండా, బంగ్లాదేశ్ కూడా పాకిస్తాన్ కంటే చౌకగా ఉంది. బంగ్లాదేశ్‌లో 1 GB డేటా ధర దాదాపు రూ.26, ఇది పాకిస్తాన్ కంటే రూ.4 తక్కువ. దీని అర్థం దక్షిణ ఆసియాలో పాకిస్తాన్ అత్యంత ఖరీదైన ఇంటర్నెట్ ఉన్న దేశాలలో ఒకటి.పాకిస్తాన్‌లో ఖరీదైన ఇంటర్నెట్ ప్రభావం అక్కడి ప్రజలపై స్పష్టంగా కనిపిస్తుంది. అక్కడి చాలా మంది యువకులు ఆన్‌లైన్ క్లాసులు, ఫ్రీలాన్సింగ్ లేదా డిజిటల్ మార్కెటింగ్ వంటి పనులకు దూరంగా ఉంటున్నారు. ఎందుకంటే వారికి డేటా కొనడం కష్టంగా ఉంటుంది. అదే భారతదేశం వంటి దేశంలో చౌకైన ఇంటర్నెట్ డిజిటల్ ఇండియాను ప్రోత్సహిస్తోంది.అత్యంత చౌకైన ఇంటర్నెట్ ఎక్కడ లభిస్తుందో తెలుసా.. వరల్డ్ ఆఫ్ స్టాటిస్టిక్స్ ప్రకారం ప్రపంచవ్యాప్తంగా అత్యంత చౌకైన ఇంటర్నెట్ డేటా ఇజ్రాయెల్‌లో లభిస్తుంది. ఇక్కడ 1GB డేటా సగటు ధర 0.04 US డాలర్లు (సుమారు రూ.3.42). రెండవ అత్యంత చౌకైన డేటా కలిగిన దేశం ఇటలీ. ఇటలీలో 1 GB డేటా కేవలం రూ.9.91కి లభిస్తుంది.

# భారత్ కు మద్దతుగా బెలుచిస్తాన్ ఆర్మీ




**ఇస్లామాబాద్, మే 12, ( వెలుతురు)**

భారత్ - పాకిస్తాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం జరిగింది.. సోమవారం ఇరు దేశాల మధ్య చర్చలు జరగనున్నాయి. ఈ క్రమంలో బలూచ్ లిబరేషన్ ఆర్మీ కీలక ప్రకటన చేసింది. భారత్‌కు మద్దతు ప్రకటించిన బలూచ్ లిబరేషన్ ఆర్మీ .. పాకిస్తాన్ పై దాడి చేయాలని విజ్ఞప్తి చేసింది. పశ్చిమ సరిహద్దు నుండి మద్దతు అందించడానికి తాము సిద్ధంగా ఉన్నామని తెలిపింది. పాక్‌పై భారత్ నిర్ణయాత్మక చర్య తీసుకుంటే.. పాక్‌పై దాడి చేస్తామని పేర్కొంది.. భారత్ చర్యను మేం స్వాగతిస్తున్నామని.. భారత్‌కు సైనిక శక్తిగా నిలుస్తామని ప్రకటించింది.. పాక్‌ను ఉగ్రవాద దేశంగా గుర్తించాలంటూ కోరింది.పాకిస్తాన్ సైన్యంతో యుద్ధం చేస్తున్న బలూచ్ లిబరేషన్ ఆర్మీ భారతదేశం నుంచి సహాయం కోరుతూ.. ఆదివారం లేఖ రాసింది.. భారతదేశం పాకిస్తాన్ పై దాడి చేయాలని కోరింది. భారతదేశం ఒక అడుగు ముందుకు వేయాలి.. పశ్చిమ దేశాల నుండి దానిని నాశనం చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపింది. బలూచ్ లిబరేషన్ ఆర్మీ ఏ దేశానికీ కీలుబొమ్మ కాదని, ప్రాంతీయ సైనిక.. రాజకీయ సమీకరణాలలో నిర్ణయాత్మక పార్టీగా ఎదిగిందని స్పష్టం చేసింది.పాకిస్తాన్ శాంతి - కాల్పుల విరమణ ప్రకటనలను తప్పుడు ప్రచారం.. మోసంగా అభివర్ణించింది. ఇది పాకిస్తాన్ వ్యూహాత్మక చర్య మాత్రమే అని లేఖలో పేర్కొంది. పాకిస్తాన్ మాటలకు బలైపోవద్దని, నిర్ణయాత్మక చర్యలు తీసుకోవాలని తాము భారతదేశం, ప్రాంతీయ శక్తులకు విజ్ఞప్తి చేస్తున్నామని కోరింది.. పాకిస్తాన్‌ను ఉగ్రవాద దేశంగా అభివర్ణించిన , పాకిస్తాన్ నిఘా సంస్థ ప్రపంచ ఉగ్రవాదానికి కేంద్రంగా పనిచేస్తుందని పేర్కొంది.ఎలాంటి బాహ్య మద్దతు లేకుండా, బలూచిస్తాన్ గడ్డపై పాకిస్తాన్ లాంటి అణ్వాయుధ శక్తిని అనేక రంగాల్లో ఓడించామని బలూచ్ లిబరేషన్ ఆర్మీ ప్రకటించింది. పాకిస్తాన్‌ను దాని మూలాల నుండి నిర్మూలించడానికి భారతదేశం తమకు రాజకీయ, దౌత్య, సైనిక మద్దతు ఇవ్వాలి. పాకిస్తాన్ ఉన్నంత కాలం ఈ ప్రాంతంలో ఉగ్రవాదం, అస్థిరత కొనసాగుతాయని బిఎల్ఎ తెలిపింది.భారతదేశం పాకిస్తాన్‌ను నాశనం చేయాలని నిర్ణయించుకుంటే, పశ్చిమ సరిహద్దు నుండి సైనిక మద్దతు అందించడానికిసిద్ధంగా ఉందని బలూచ్ లిబరేషన్ ఆర్మీ తెలిపింది. ప్రపంచం ఈ అవకాశాన్ని గుర్తించకపోతే, బలూచ్ ప్రజలు ఈ పోరాటాన్ని స్వయంగా కొనసాగిస్తారని చెప్పింది. స్వతంత్ర బలూచిస్తాన్ మాత్రమే ఈ ప్రాంతంలో శాశ్వత శాంతి, సమతుల్యత, ఉగ్రవాదాన్ని అంతం చేయగలదని పేర్కొంది.

# కార్మికుల పక్షపాతి ఎర్రన్న.

**కమాన్ పూర్, మే 12, ( వెలుతురు)**

కార్మికుల పక్షపాతి అడిషనల్ జనరల్ మేనేజర్ ఎం ఎర్రన్న అని కార్మిక సంఘం నాయకులు తాళ్లపల్లి నారాయణ అన్నారు. ఆర్ జి టు వర్క్ షాప్ లో డీజీఎంగా పనిచేసి ఏజి ఎం గా పదోన్నతి పై భూపాల్ పల్లి కి బదిలీపై వెళ్తున్న సందర్భంగా ఆయనకు వేర్వేరుగా శాలువలతో పూలదండలతో సన్మానాలునిర్వహించారు. ఎర్రన్న కార్మికులతో మమేకమై స్నేహశీలి గా ఉండి ఒక అధికారి ఉండి కూడా చిన్న కార్మికులతో కలుపుగోలుగా వ్యవహరించి వర్క్ షాప్ కు సింగరేణిలో ఉత్తమ వర్క్ షాప్ గా తీసుకువచ్చిన ఘనత ఎర్రన్నకే దక్కిందని పేర్కొన్నారు. అలాగే ఆయన స్ఫూర్తితోనే కార్మికుల సైతం బాగా పనిచేసి సింగరేణిలో వర్క్ షాప్ కు మంచి పేరు తెచ్చారని పేర్కొన్నారు. బదిలీపై వెళ్తున్న సందర్భంగా ఆయనకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంజనీర్లు సంజయ్ కుమార్ ఈశ్వర్ రెడ్డి ఫోర్ మెన్ రామారావు మరియు సంజీవ్, పిడుగు రమేష్ పాల్గొన్నారు.

# ప్రతి 1000 మందికి 922 మందే ఆడపిల్లలు

**హైదరాబాద్, మే 12, ( వెలుతురు)**

ఆడపిల్ల ఇంటికి మహాలక్ష్మి అంటారు .. వారి రాకతో ఇల్లు కళకళలాడుతుంది. సంతోషంతో నిండిపోతుంది. కానీ తెలంగాణ రాష్ట్రంలో ఆడపిల్లల సంఖ్య క్రమంగా తగ్గిపోతుండటం నిజంగా ఆందోళన కలిగించే విషయం. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన తాజా నివేదిక ఈ విషయాన్ని స్పష్టం చేస్తోంది. అసలు రాష్ట్రంలో ఏం జరుగుతోంది? ఎందుకు ఆడపిల్లల సంఖ్య తగ్గుతోంది?కేంద్ర హోం శాఖ ఆధ్వర్యంలోని జనగణన విభాగం తాజాగా విడుదల చేసిన ఒక నివేదిక తెలంగాణ రాష్ట్రం గురించి కొన్ని ఆందోళనకరమైన విషయాలను వెల్లడించింది. రాష్ట్రంలో ఆడపిల్లల సంఖ్య క్రమంగా తగ్గిపోతోందని ఈ నివేదిక స్పష్టం చేస్తుంది. 2019లో ప్రతి వెయ్యి మంది మగ శిశువులకు 953 మంది ఆడ శిశువులు జన్మించగా, 2021 నాటికి ఈ సంఖ్య గణనీయంగా పడిపోయింది. 2021లో ప్రతి వెయ్యి మంది అబ్బాయిలకు కేవలం 922 మంది అమ్మాయిలు మాత్రమే జన్మించారు. ఇది నిజంగా కలవరపరిచే విషయం.మరోవైపు, తెలంగాణలో జననాల రేటు గ్రామీణ ప్రాంతాల కంటే పట్టణ ప్రాంతాల్లోనే ఎక్కువగా ఉన్నట్లు ఈ నివేదిక తేల్చింది. 2021లో గ్రామీణ ప్రాంతాల్లో 1,96,166 మంది పిల్లలు జన్మిస్తే, పట్టణ ప్రాంతాల్లో ఏకంగా 4,15,485 మంది జన్మించారు. అంటే, పట్టణాల్లో జననాల సంఖ్య గ్రామీణ ప్రాంతాల కంటే రెండింతలు ఎక్కువగా ఉంది. 2021లో



మొత్తం పుట్టిన పిల్లల్లో 3.18 లక్షల మంది మగ శిశువులు ఉండగా, ఆడ శిశువుల సంఖ్య 2.93 లక్షలుగా నమోదైంది.ఇక మరణాల విషయానికి వస్తే.. 2021లో కోవిడ్ మహమ్మారి కారణంగా తెలంగాణలో మరణాల సంఖ్య 15.4శాతం పెరిగినట్లు ఈ నివేదిక వెల్లడించింది. 2021లో గ్రామీణ ప్రాంతాల్లో 1.08 లక్షల మంది మరణిస్తే, పట్టణ ప్రాంతాల్లో 1.26 లక్షల మంది చనిపోయారు. రాష్ట్రవ్యాప్తంగా 2021లో మొత్తం 2.34 లక్షల మంది మరణించగా, వారిలో పురుషులు 1.35 లక్షలు, మహిళలు 98 వేల మంది ఉన్నారు.

నవజాత శిశువుల మరణాల విషయానికి వస్తే గ్రామీణ ప్రాంతాలతో పోలిస్తే పట్టణ ప్రాంతాల్లోనే ఎక్కువగా శిశువులు మరణించడం గమనార్హం.మరణించిన వారి వయస్సుల ప్రకారం చూస్తే.. 2021లో మరణించిన 2.34 లక్షల మందిలో 76 శాతం మంది 55 ఏళ్లకు పైబడిన వారే ఉన్నారు. వివిధ వయస్సుల వారిలో మరణాల సంఖ్యను పరిశీలిస్తే, 35-44 ఏళ్ల మధ్య వయస్సు వారు 12 వేల మంది, 45-54 మధ్య వయస్సు వారు 22 వేల మంది, 55-64 మధ్య వయస్సున్న వారు 42 వేల మంది, 65-69 ఏళ్ల మధ్య వయస్సు వారు 85 వేల మంది, 70 ఏళ్లు పైబడిన వారిలో 51 వేల మంది మరణించారు. నవజాత శిశు మరణాల్లో హైదరాబాద్ మొదటి స్థానంలో ఉండగా, పెద్దపల్లి జిల్లా రెండో స్థానంలో నిలిచింది.2021లో తెలంగాణలో మొత్తం 6.11 లక్షల మంది పిల్లలు జన్మించగా, అత్యధికంగా హైదరాబాద్ జిల్లాలో 95,666 మంది జన్మించారు. అతి తక్కువగా ములుగు జిల్లాలో కేవలం 3,868 మంది పిల్లలు మాత్రమే జన్మించారు. జననాల విషయంలో హైదరాబాద్ తర్వాత మేడ్చల్, నిజామాబాద్, సంగారెడ్డి, వరంగల్ అర్బన్, నల్గొండ, ఖమ్మం జిల్లాలు తర్వాతి స్థానాల్లో ఉన్నాయి.

# ఇసుక అక్రమాలకు చెక్

**మహబూబ్ నగర్, మే 12, ( వెలుతురు)**

ఇసుక అక్రమ తవ్వకాలు, ఇసుక రవాణాతో పాటు విక్రయాల్లో జరిగే అక్రమా లకు అడ్డుకట్ట వేసేందుకు టీజీఎండీసీ ముందుకెళ్లుతోంది. వేబిల్లులు లేకుండా ఇసుక అక్రమ రవాణా, ఓవర్ లోడ్‌తో ఇసుకను తరలించకుండా నిరంతరం నిఘా వ్యవస్థను మరింత పటిష్టం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించ డంతో..టీజీఎండీసీ ప్రక్రియను వేగవం తం చేసింది.అందులో భాగంగానే ఇసుకను తరలించే వాహనాలకు జీపీఎస్ విధానాన్ని పకడ్బందీగా అమలుచేస్తోం ది. దీంతోపాటు ఇసుక రీచ్‌ల వద్ద లారీ ల్లో అధిక లోడ్ వేయకుండా నియంత్ర ణ చర్యలు చేపట్టింది. గతంలో మాదిరి గా వాహనంలో ఇసుక లోడు చేయగా, అదనంగా రెండు, మూడు బకెట్లను లారీల్లో వేసుకుని..ఆ ఇసుకను బయట అధికధరకు విక్రయించేవారు.ఒక్కో లారీకి రెండు, మూడు బకెట్ల ఇసుక ఆదనంగా వేయడమంటే..రోజుకు వందల లారీలు ఇలా అదనంగా వేయడం వల్ల ప్రభుత్వ ఖజానాకు భారీ నష్టం వాటిల్లేది. ఇప్పుడు అలాంటి చర్యలు జరగకుండా రెవెన్యూ సిబ్బంది, పోలీసులు, రవాణా శాఖ అధికారులతో కలిసి టీజీఎండీసీ ఎప్పటికప్పుడు పటిష్టమైన చర్యలు తీసుకోవడంతో, ఇసుక ధరలు వినియోగదారులకు అందుబాటులోకి రావడ మే కాకుండా.. సర్కార్ ఖజానాకు అదనంగా ఆదాయం సమకూరుతోందని సంబంధిత శాఖ అధికారులు చెబుతున్నారు.ఇసుక రీచ్‌ల వద్ద సీసీ కెమెరాలతో టీజీఎండీసీ నిఘాపెంచి..ఇసుక విక్రయాలను చేపడుతోంది. ఇసుక బజార్ల వద్దకు ఇసుకను తీసుకొచ్చే వాహనాలకు జీపీఎస్ యంత్రాలను అమర్చి వాటిని నిరంతరం ట్రాక్



చేయడంతో పాటు ఆ వాహనాల్లో ఎంత ఇసుక ఉంది.. ఇసుక బజారుకు వచ్చేసరికి తగ్గిందా..? పెరిగిందా..? అన్న విషయాలను ఎప్పటికప్పుడు రిజిష్టర్‌లో నమోదు చేసుకుంటున్నారు.అందుకు టీజీఎండీసీ అదనపు సిబ్బందిని కూడా నియమించింది. అంతేకాకుండా చెక్‌పోస్టుల్లోనూ తనిఖీలు చేస్తున్నారు. దీంతో ఓవర్‌లోడ్, వేబిల్లులు లేకుండా చేసే ఇసుక దందాకు దాదాపుగా అడ్డుకట్ట పడింది. గతంలో ఇసుక డీడీల కొనుగోలు కోసం పోటీపడి..అధిక ధరలకు కొనుగోలు చేసేవారు.ఇసుక బజార్‌లు సమృద్ధిగా ఇసుక అందుబాటులో వస్తోంది. దీంతో రీచ్‌లు, ఇసుక బజార్ల నుంచి ఇసుకను కొనుగోలు చేయడానికి బిల్డర్లు, రియల్టర్లు, ప్రజలు,

లారీడ్రైవర్లు ముందుకు వస్తున్నారు. దీంతో ఇసుక బజారులో సన్న ఇసుక టన్నుకు రూ.1,800 దొడ్డు ఇసుకకు రూ.1,600లకు టీజీఎండీసీ విక్రయిస్తోంది. ఇంటి వద్దకే ఇసుక విక్రయిస్తామని చెప్పిన విధంగానే టీజీఎండీసీ అందుకు సంబంధించిన చర్యలు చేపట్టడంతో 24రీచ్‌ల నుంచి ప్రజలు ఇసుకను కొనుగోలు చేయడానికి టీజీఎండీసీ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకుంటున్నారు. ప్రస్తుతం ఇసుక బజార్‌లు, ఇసుక రీచ్‌ల నుంచి డైరెక్ట్‌గా ఇసుక విక్రయాల గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి వివిధ పద్ధతులను టీజీఎండీసీ అవలంబిస్తోంది.దీంతోపాటు ఇంటికే ఇసుక కావాలంటే వాహనాన్ని కూడా ఆ సంస్థ సమకూర్చుతోంది. 200 కిలోమీటర్ల కంటే ఎక్కువ దూరానికి రూ.3.75 పైసలు, 200 కిలోమీటర్ల కంటే తక్కువ దూరానికి కిలోమీటర్‌కు రూ.4.25 చొప్పున రవాణా చార్జీలను ఆ సంస్థ వసూలు చేస్తోంది. ఇలా నూతన విధానాలను అమలు చేస్తూ టీజీఎండీసీ వచ్చే ఆర్థిక సంవత్సరానికి రూ.1,200 కోట్ల ఆదాయం ఆర్జించడానికి ప్రణాళికలు రూపొందిస్తోంది.

# మరో 20 వేల మందికి ఇందిరమ్మ ఇళ్లు



**వరంగల్, మే 12, ( వెలుతురు)**

తెలంగాణలోని అర్హత కలిగిన ప్రతిఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసేందుకు రేవంత్ సర్కార్ దృష్టిసారించింది. ఇందులో భాగంగా ఇప్పటికే ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద తొలి దశలో లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేసింది. సర్వే అనంతరం 65వేల మంది లబ్ధిదారుల్లో ఇప్పటి వరకు 47వేల మంది లబ్ధిదారులకు కలెక్టర్లు ఇండ్లను సాంక్షన్ చేశారు. రీసర్వే పూర్తి అవుతున్నందున మిగతా వారికి కూడా త్వరలో కలెక్టర్లు ఇండ్లను సాంక్షన్ చేయనున్నారు. ప్రస్తుతం తొలి దశలో ఇళ్ల నిర్మాణాలు వేగంగా జరుగుతున్నాయి.

దశలో ఇప్పటి వరకు 20వేల ఇండ్ల నిర్మాణం బేస్మెంట్ పనులు మొదలుకాగా.. ఇందులో 5వేల మంది బేస్మెంట్ నిర్మాణం పూర్తి చేశారు. ప్రభుత్వం నుంచి రూ.1లక్ష ఆర్థిక సాయం అందుకొని గోడలు కూడా నిర్మిస్తున్నారు. ఇందిరమ్మ ఇండ్ల బేస్మెంట్ పూర్తి చేస్తున్న లబ్ధిదారులకు ప్రతి సోమవారం తొలి దశ సాయం అందజేస్తామని ఇప్పటికే ప్రభుత్వం ప్రకటించింది. అందుకు అనుగుణంగా గత కొద్దిరోజుల నుంచి ప్రతి సోమవారం లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలకు తొలిదశ సాయాన్ని అధికారులు జమ చేస్తున్నారు. ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 100మంది బేస్మెంట్, గోడలు, స్లాబ్, ప్లాస్టింగ్ పూర్తి చేశారు. ఈ నెలాఖరుకు మరో కొంత మంది స్లాబ్ పూర్తి చేయనున్నారు. ఈ నెల చివరిలో సీఎం చేతుల మీదుగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో గృహ ప్రవేశం చేయించేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు.తొలి దశలో ఇండ్ల నిర్మాణం వేగంగా జరుగుతుండగా.. రెండో విడుత లబ్ధిదారులకు ఇండ్ల మంజూరు పత్రాలను అందజేసేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. రాష్ట్ర వ్యాప్తంగా రెండో విడత లబ్ధిదారుల ఎంపిక శనివారంతో ముగిసింది. 2.08లక్షల మందిని ఎంపిక చేసిన అధికారులు ఇందులో 1.05లక్షల మంది సర్వే పూర్తిచేసి కలెక్టర్లకు ఎంపీడీవోలు లిస్ట్ ను పంపించారు. జిల్లా ఇన్చార్జి మంత్రి ఆమోదించగానే మంత్రులు, ఎమ్మెల్యేలు లబ్ధిదారులకు ఇండ్ల మంజూరు పత్రాలు అందజేయనున్నారు.

5 లక్షల్లో నిర్మాణం ఎలా

రాష్ట్రంలోని ఇల్లులేని నిరుపేదలకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ పథకంలో భాగంగా ఇప్పటికే తొలి విడత 71వేల మందికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయగా.. ఇందులో 65వేల మంది అర్హులుగా తేలారు. వీరిలో 3వేల మంది లబ్ధిదారులు బేస్ మెంట్ పూర్తి చేయగా.. మరో 20వేల మంది ఇండ్ల నిర్మాణం స్టార్ట్ చేశారుమరోవైపు రెండో దశలో లబ్ధిదారుల ఎంపిక చివరి దశకు చేరుకుంది. ఈ పథకం కింద ప్రభుత్వం దశల వారిగా రూ.5లక్షలు నగదు అందజేస్తుంది. అయితే, ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని 400 నుంచి 600 చదరపు అడుగుల విస్తీర్ణంలోనే నిర్మించుకోవాలని ప్రభుత్వ షరతు విధించిన విషయం తెలిసిందే. మరోవైపు ప్రభుత్వం ఇచ్చే సొమ్ముకంటే ఇంటి నిర్మాణంకు అదనంగా ఖర్చు చేయాల్సి వస్తుండటంతో లబ్ధిదారులు ఇంటి నిర్మాణం ప్రారంభించేందుకు వెనుకాడుతున్నారు. అయితే, ప్రభుత్వం ఇచ్చే రూ.5లక్షల్లోనే ఇంటి నిర్మాణం పూర్తిచేసేందుకు ఓ సంస్థ ముందుకొచ్చింది.కేవలం ఆరుగురు వర్కర్ల సాయంతో, 75చదరపు గజాల్లో ప్రభుత్వం ఇచ్చే రూ.5లక్షల్లోనే 15రోజుల్లో ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పూర్తి చేసేందుకు ఓ ప్రైవేట్ కంపెనీ ముందుకొచ్చింది. అంతేకాదు.. షేర్ వెల్ టెక్నాలజీని ఉపయోగించి ఎలాంటి ఇటుక వాడకుండా కేవలం అల్యూమినియం ఫ్రేమ్ వర్క్, కాంక్రీట్ గోడలతో పక్కా ఇంటిని హౌసింగ్ డిపార్ట్ మెంట్ పర్యవేక్షలో ఆ సంస్థ నిర్మించింది. ఇలా నాలుగు మోడల్ హౌస్ ల నిర్మాణాన్ని ఇప్పటికే పూర్తి చేసింది.రాష్ట్రంలోని నాలుగు నియోజకవర్గాల్లో హౌసింగ్ డిపార్ట్ మెంట్ అధికారుల పర్యవేక్షణలో నాలుగు మోడల్ హౌస్ ల నిర్మాణాన్ని కంపెనీ పూర్తి చేసింది. ఆరుగురు కార్మికులు రోజుకు 16గంటలు పనిచేసి ఈ ఇండ్ల నిర్మాణం పూర్తి చేశారు. ఈ ఇంటి నిర్మాణాలకు లైఫ్ టైం 30ఏండ్లుగా కంపెనీ ప్రతినిధులు తెలిపారు. ఆయా చోట్ల పూర్తయిన ఇండ్లను త్వరలో మంత్రుల చేతుల మీదుగా ప్రారంభించేందుకు హౌసింగ్ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.ఈ అధునాత షేర్ వెల్ టెక్నాలజీతో నిర్మించే ఇందిరమ్మ ఇండ్లలో 400 ఎస్ఎఫ్టీతో బెడ్ రూమ్, కిచెన్, హాల్, రెండు బాత్ రూమ్స్ తో 75గజాల జాగలో నిర్మిస్తున్నారు. 400 ఎస్ఎఫ్టీ నుంచి 600 ఎస్ఎఫ్టీ వరకు నిర్మించుకోవచ్చని, ఇందుకు మరికొంత ఎక్కు ఖర్చు అవుతుందని సంస్థ తెలిపింది. ప్రస్తుతం తాము 400 ఎస్ఎఫ్టీతో మోడల్ హౌస్ నిర్మించామని, ఈ ఇంటిలో కూడా సెల్ఫ్ లు, డాబా మీదకు వెళ్లేందుకు మెట్లు నిర్మించేందుకు కూడా అయ్యే ఖర్చును త్వరలో ఖరారు చేస్తామని, లబ్ధిదారులు అంగీకరిస్తే వారికి నచ్చిన విధంగా నిర్మించి ఇస్తామని కంపెనీ ప్రతినిధులు చెబుతున్నారు.

## యువకుడిని హత్య చేసిన గంజాయి ముఠా

**హైదరాబాద్, మే12( వెలుతురు):**
సనగరంలో గంజాయి ఓ ముఠా రెచ్చిపోయింది. నగరంలోని కెపిహెచ్‌బి పరిధి సర్దార్‌పటేల్ నగర్‌లో ఓ యువకుడిపై దాడి చేసి దారుణంగా హత్య చేశారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. సర్దార్ పటేల్ నగర్‌లోని ఒక పార్కులో అర్థరాత్రి గంజాయి సేవిస్తూ అల్లరి చేస్తున్న గంజాయి గ్యాంగ్‌ను పక్కనే ఓ అపార్ట్‌మెంట్ వాచ్‌మెన్ వెంకటరమణ ఇబ్బందులకు గురిచేయొద్దని సూచించాడు. అయితే గంజాయి మత్తులో ఉన్న ముఠా ఆగ్రహంతో వెంకటరమణపై దాడి చేశారు. ఇనుప రాడ్డుతో గుండెల్లో పొడిచి దారుణంగా హత్య చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించారు. అనంతరం మృతదేహాన్ని పోస్ట్ మార్టం కోసం గాంధీ ఆస్పత్రికి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## ఉప్పల్‌లో భారీగా డ్రగ్స్ దందా

- 106 కిలోల గంజాయి సీజ్



**హైదరాబాద్, మే12( వెలుతురు):**
హైదరాబాద్ అడ్డాగా మరోసారి భారీ డ్రగ్స్ దందా వెలుగులోకి వచ్చింది. తాజాగా ఉప్పల్‌లో భారీగా డ్రగ్స్ పట్టుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను సోమవారం మీడియాకు ఎక్సైజ్ జాయింట్ కమిషనర్ ఖురేషి వెల్లడించారు. ఉప్పల్‌లో 106 కిలోల గంజాయి సీజ్ చేసుకున్నామని ఎక్సైజ్ జాయింట్ కమిషనర్ ఖురేషి తెలిపారు. ఉప్పల్ హెచ్‌సీఎల్ ప్రాంతంలో ఒక గోదాంలో నిందితులు గంజాయి నిల్వ చేశారని చెప్పారు. పక్కా సమాచారంతో గంజాయి సీజ్ చేశామని.. ఇద్దరు నిందితులను అరెస్టు చేశామని ఖురేషి తెలిపారు. 106 కేజీల గంజాయిని 56 ప్యాకెట్‌లలో నిందితులు ప్యాక్ చేశారని అన్నారు. పట్టు-బడ్డ గంజాయి విలువ సుమారు రూ.53 లక్షలు ఉంటు-oదని తెలిపారు. ఒక్కో ప్యాకెట్‌లో రెండు కేజీల గంజాయిని నింపారని చెప్పారు. ఈ కేసులో కట్ల వివేక్ రెడ్డి, మధు కిరణ్‌లను అరెస్టు చేశామని అన్నారు. వివేక్‌రెడ్డి ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేశారని ఖురేషి చెప్పారు. ఈ ఇద్దరు ఇచ్చిన సమాచారం మేరకు మల్కాన్‌గిరి ప్రాంతానికి చెందిన రాంబాబును ప్రధాన నిందితుడిగా గుర్తించామని తెలిపారు. రాంబాబు పరారీలో ఉన్నాడని.. అతని కోసం గాలిస్తున్నామని చెప్పారు. రాంబాబు మల్కాన్‌గిరి నుంచి నిందితులకు గంజాయి పంపుతారని తెలిపారు. కట్ల వివేక్‌రెడ్డి, మధు కిరణ్ ఈ గంజాయిని హైదరాబాద్‌తో పాటు- ఇతర ప్రాంతాలకు చేర వేస్తారని చెప్పుకొచ్చారు. తాను పంపిన గంజాయి స్టాక్‌ను క్లియర్ చేసినందుకుగాను రాంబాబు ఇద్దరు నిందితులకు రూ.50 వేలు ఇస్తాడని ఖురేషి తెలిపారు. రాంబాబును ఇంకా అదుపులోకి తీసుకోలేదని.. ఆయనను విచారించిన తర్వాత కీలక సమాచారం వెలుగులోకి వస్తుందని ఎ-కై-÷-సజ్ జాయింట్ కమిషనర్ ఖురేషి తెలిపారు. వివేక్‌పై ఆల్రెడీ రెండు కేసులు ఉన్నాయని.. రాంబాబుపై భద్రాచలంలో రెండు కేసులు ఉన్నాయని వివరించారు. మల్కాన్‌గిరి అటవి ప్రాంతంలో గంజాయిని ప్రత్యేకంగా ప్యాక్ చేస్తారని తెలిపారు. మల్కాన్‌గిరి నుంచి హైదరాబాద్‌కు వివిధ మార్గాల్లో గంజాయిని తీసుకువచ్చి విక్రయిస్తున్నారని వెల్లడించారు.

## హరీష్ రావు, కవితలను సాగనంపే యత్నం

- ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య సంచలన వ్యాఖ్యలు

**హైదరాబాద్, మే12( వెలుతురు):**



ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పదేళ్ల బీఆర్ఎస్ పాపాలపైన మాట్లాడినందుకు ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య ధన్యవాదాలు తెలిపారు. భౌగోళిక తెలంగాణ మాత్రమే వచ్చిందని.. సామాజిక తెలంగాణ రాలేదని ఎమ్మెల్సీ కవిత మాట్లాడారని చెప్పారు. బీఆర్ఎస్ మూడు ముక్కలు, నాలుగు చెక్కలుగా మారబోతుందని ఎద్దేవా చేశారు. పదేళ్లలో కవిత పదవులు అనుభవించి వేల కోట్లు-దండుకుని.. ఆ రోజు ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పాపాలపై కవిత ఇప్పుడు మాట్లాడుతున్నందుకు సంతోషంగా ఉందన్నారు. బీఆర్ఎస్‌లో మూడు ముక్కలాట నడుస్తోందని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య విమర్శించారు. మాజీ మంత్రి హరీష్‌రావు, కవితలను బీఆర్ఎస్ నుంచి బయటకు పంపించాలని కేటీఆర్ చూస్తున్నారని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య ఆరోపణలు చేశారు. పార్టీ నుంచి బయటకు పంపించే ప్రయత్నాలు జరుగుతున్నందు వల్లనే రైతుబంధు, సామాజిక తెలంగాణ విషయాలను కవిత మాట్లాడుతోందని చెప్పారు. గతంలో విజయశాంతి, ఆలే నరేంద్రలను బీఆర్ఎస్ నుంచి బయటకు పంపించినట్లే కవితను కూడా బయటకు పంపుతారని ఆరోపించారు. తెలంగాణ ప్రజల కోసం కవిత జైలుకు పోలేదని... లిక్కర్ స్కాం చేసి జైలుకు వెళ్లిందని విమర్శించారు. కేసీఆర్ చేసిన అప్పులు, కేటీ-ఆర్ చేసిన తప్పులను కవిత బయట పెట్టాలని డిమాండ్ చేశారు. పార్టీలో విలువ, గౌరవం లేకపోవడంతోనే కవిత మాట్లాడుతోందని అన్నారు. కరివేపాకులా కవితను బీఆర్ఎస్‌లో చూస్తున్నారని విమర్శించారు. తెలంగాణ ప్రజలు అరిగోస పడినప్పుడు కవిత మాట్లాడితే బాగుండేదని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య తెలిపారు.

## నలుగురు సమాచార కమిషనర్ల నియామకం

- సిపిఆర్వో ఆయోధ్యరెడ్డికి అవకాశం

**హైదరాబాద్, మే12( వెలుతురు):**
ఆర్టీఐ కమిషనర్లుగా కొత్తగా నలుగురిని నియమిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పీవీ శ్రీనివాస రావు , మోసిన పర్వీన్, దేశాల భూపాల్, బోరెడ్డి అయోధ్య రెడ్డిలను నియమించింది. ఏడుగురిని ఇన్ఫర్మేషన్ కమిషనర్లుగా నియమిస్తారనే వార్తలు వచ్చాయి. అయితే ప్రభుత్వం నలుగురిని నియమించింది. వీరిలో ఖమ్మం జిల్లాకు చెందిన పీవీ శ్రీనివాస్ రావు సీనియర్ జర్నలిస్టు కాగా.. యదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన అయోధ్యరెడ్డి సీఎం సీపీఆర్వోగా ఉన్నారు. మైనార్టీ కోటాలో పర్వీన్ మొహిసిని ప్రభుత్వం ఎంపిక చేసింది. మే 5న ఆర్టీఐ చీఫ్ కమిషనర్ గా చంద్రశేఖర్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. 1991 బ్యాచ్ ఐఎఫ్ఎస్ అధికారి అయిన చంద్రశేఖర్‌రెడ్డి ఏప్రిల్ 30 వరకు పీసీసీఎఫ్‌గా, అంతకుముందు సీఎంవో సెక్రటరీగా పనిచేశారు. చంద్రశేఖర్ రెడ్డి స్వస్థలం ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం బోరెగాన్ గ్రామం. గత రెండేండ్లుగా సమాచార కమిషన్‌లో కీలక పోస్టులు ఖాళీగా ఉండటంతో దాదాపు 10,688 ఆర్టీఐ అప్పీళ్లు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ ఆలస్యంపై సుప్రీంకోర్టు 2025 జనవరిలో ఆందోళన వ్యక్తం చేసి, నియామకాలను త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ క్రమంలోనే గత కొన్నేళ్లుగా ఖాళీగా ఉన్న ఈ పోస్టులను పూర్తిస్థాయిలో భర్తీ చే సేందుకు ఎంపిక చేసిన వారి జాబితాను రాష్ట్ర సర్కారు రాజ్‌భవన్‌కు పంపింది. రాజ్ భవన్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో కమిషనర్లను ప్రభుత్వం నియమించింది.

# నకిలీ మద్యంతో రాష్ట్రంలో పెరిగిన జబ్బులు

- కాలేయ, కిడ్నీ వ్యాధులు గుర్తింపు
- నకిలీ మద్యం తయారీకి జగన్ అనుమతి
- నర్సుల దినోత్సవంలో మంత్రి సత్యాకుమార్ యాదవ్




**విజయవాడ, మే12( వెలుతురు):**
మద్యం కుంభకోణం ద్వారా ప్రపంచం విస్తుపోయేలా వైకాపా నేతలు అవినీతికి పాల్పడ్డారని వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆరోపించారు. ముఖ్యమంత్రే స్వయంగా డిస్టిలరీలు పెట్టడం, సొంత బ్రాండ్లు తయారు చేయించడం లాంటి విడ్డూరం ప్రపంచంలో ఎక్కడా చూడలేదన్నారు. మద్యం కుంభకోణంలో రూ.వేల కోట్ల అవినీతి జరిగిందని చెప్పారు. అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన సదస్సులో సత్యకుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత వైకాపా ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. 2014-19 మధ్య కాలంలో 49 వేల కిడ్నీ కేసులు నమోదైతే... 2019-2024 మధ్య 91 వేలకు పెరిగాయన్నారు. కాలేయ సమస్యలకు సంబంధించిన కేసులు సైతం భారీగా పెరిగినట్లు సత్యకుమార్ తెలిపారు. న్యూరో సంబంధిత కేసులు 380 నుంచి 7,800కి పెరిగినట్లు- చెప్పారు. గత ప్రభుత్వ నేతలు నాణ్యతలేని మద్యం తయారు చేయించి లక్షల మంది ప్రాణాలతో చెలగాటమాడారని విమర్శించారు. ఇది క్షమించరాని నేరమని, బాధ్యులను కఠినంగా శిక్షించాల్సిన అవసరముందన్నారు. వైసీపీ హయాంలో లిక్కర్‌లో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆరోపించారు. ప్రభుత్వాధినేతగా ఉన్న వ్యక్తి.. గత హయాంలో సొంతంగా డిస్టిలరీలు పెట్టడం బాధాకరమని చెప్పారు. కల్తీ మద్యంతో కిడ్నీ, కాలేయ సంబంధిత వ్యాధులు పెరిగిపోయాయని అన్నారు. లిక్కర్ స్కాం అనేది క్షమించరాని నేరమని చెప్పారు. ఏపీలో మెడికల్ కాలేజీల సంఖ్య పెరుగుతోందని తెలిపారు. రాబోయే ఐదు సంవత్సరాల్లో ఇంకా కాలేజీలు, సీట్లు- పెరుగుతాయని చెప్పారు. విద్యార్థుల సమస్యలను ఎన్ఎంసీ దృష్టికి తీసుకెళ్తామని మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. ఫ్లోరెన్స్ నైటింగేల్ జయంతి సందర్భంగా అంతర్జాతీయ నర్సుల దినోత్సవం జరుపుకుంటున్నామని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. మొట్టమొదటిసారిగా నర్సులకు ఐదు విభాగాల్లో అవార్డులు ఇచ్చామని చెప్పారు. ప్రతీఏడాది 34 వేల మంది నర్సులు చదువుకుని బయటకు వస్తున్నారని తెలిపారు. ఏపీ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్‌తో ఎంఓయూ చేసుకుని 8 విదేశీ భాషలను నేర్పిస్తామని అన్నారు. పుట్టగొడుగుల్లా పుట్టు-కువస్తున్న 135 నర్సింగ్ కాలేజీలను గుర్తించామని తెలిపారు. న్యూరలాజికల్ సమస్యలు కూడా ఎక్కువగా వచ్చాయని చెప్పారు. 2024లో మాత్రమే 7800 న్యూరలాజికల్ కేసులు పెరిగాయని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు.

# యూపీలో డిఫెన్స్ కారిడార్

**లక్నో, మే12( వెలుతురు):**
భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో, భారత్ తన సైనిక సామర్థ్యాలను మరింత బలోపేతం చేసే దిశగా కీలక అడుగు వేసింది. ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని లక్నో, యూపీ డిఫెన్స్ కారిడార్‌లోని ఆరు నోడ్‌లలో ఒకటిగా, బ్రహ్మోస్ సూపర్‌సోనిక్ క్రూయిజ్ క్షిపణి తయారీ యూనిట్‌ను స్థాపించింది. రూ.300 కోట్ల పెట్టుబడితో నిర్మితమైన ఈ యూనిట్ ప్రారంభమైంది. బ్రహ్మోస్ ఏరోస్పేస్ నేతృత్వంలో ఏర్పాటైన ఈ యూనిట్, రక్షణ రంగంలో స్వావలంబనను సాధించాలన్న భారత్ లక్ష్యానికి ఒక సంచలనాత్మక ముందడుగుగా పరిగణించబడుతోంది. లక్నోలోని ఈ బ్రహ్మోస్ తయారీ యూనిట్ నిర్మాణం కేవలం 3.5 సంవత్సరాల వ్యవధిలో పూర్తయింది. ఇది రాష్ట్ర ప్రభుత్వం, బ్రహ్మోస్ ఏరోస్పేస్ సమర్థతను ప్రదర్శిస్తుంది. డిసెంబర్ 2021లో ఉత్తరప్రదేశ్ ఎక్స్‌ప్రెస్‌వేస్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ అథారిటీ ఈ ప్రాజెక్ట్ కోసం 80 హెక్టార్ల భూమిని ఉచితంగా కేటాయించింది.శ్రీహరి ప్రతాప్ షాహి ప్రకారం, రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్ట్‌ను నిశితంగా పర్యవేక్షించి, రికార్డు సమయంలో పూర్తి చేసింది. ఈ యూనిట్ బ్రహ్మోస్ క్షిపణులతో పాటు ఇతర రక్షణ పరికరాల ఉత్పత్తికి కూడా వేదికగా మారనుంది, లక్నోను రక్షణ తయారీ రంగంలో కొత్త గుర్తింపును సాధించే కేంద్రంగా నిలిపే అవకాశం ఉంది.బ్రహ్మోస్ క్షిపణి భారత్ డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ రష్యాకు చెందిన NPO మాషినోస్ట్రోయెని సంయుక్త సహకారంతో రూపొందిన అత్యంత శక్తివంతమైన సూపర్‌సోనిక్ క్రూయిజ్ క్షిపణి. ఈ జాయింట్ వెంచర్‌లో భారత్ 50.5%, రష్యా 49.5% వాటాను కలిగి ఉంది, ఇది భారత ప్రభుత్వం విదేశీ ప్రభుత్వంతో చేపట్టిన తొలి రక్షణ సహకార సంస్థగా నిలిచింది. 'బ్రహ్మోస్' పేరు భారత్ యొక్క బ్రహ్మపుత్ర నది (బలం), రష్యా మోస్క్వా నది (శాంతి) నుంచి ఉద్భవించింది. 290-400 కిలోమీటర్ల పరిధి, మ్యాక్ 2.8 వేగం, 200-300 కిలోల వార్‌హెడ్‌తో, బ్రహ్మోస్ శత్రు రక్షణ వ్యవస్థలను ఛేదించగల సామర్థ్యంతో ప్రపంచంలోనే అత్యంత ప్రమాదకరమైన క్షిపణులలో ఒకటిగా పరిగణించబడుతుంది. భారత్-పాకిస్థాన్ సరిహద్దు ఉద్రిక్తతల నేపథ్యంలో, లక్నోలో బ్రహ్మోస్ యూనిట్ స్థాపన భారత్ జాతీయ భద్రతను బలోపేతం చేసే కీలక చర్యగా పరిగణించబడుతోంది. ఈ యూనిట్ బ్రహ్మోస్ క్షిపణుల ఉత్పత్తిని వేగవంతం చేయడం ద్వారా భారత సైన్యం యొక్క సన్నద్ధతను మరింత పటిష్ఠం చేస్తుంది. అదనంగా, ఈ ప్రాజెక్ట్ ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో ఆర్థిక అభివృద్ధికి ఊతం ఇస్తుంది. ఈ యూనిట్ సుమారు 500 మంది ఇంజనీర్లు, సాంకేతిక నిపుణులకు ప్రత్యక్ష ఉపాధి అవకాశాలను కల్పిస్తుంది, అలాగే వేలాది నైపుణ్యం కలిగిన, సాధారణ కార్మికులకు పరోక్ష ఉపాధిని అందిస్తుంది. ఈ ప్రాజెక్ట్ యూపీలో ఏరోస్పేస్ పరిశ్రమను అభివృద్ధి చేయడానికి, ఆధునిక తయారీ సాంకేతికతలను రాష్ట్రంలోకి తీసుకురావడానికి దోహదపడుతుందని రాష్ట్ర ప్రభుత్వ అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.లక్నోలోని బ్రహ్మోస్ యూనిట్ ఉత్తరప్రదేశ్‌లో అధునాతన రక్షణ తయారీ రంగంలో ఒక మైలురాయిగా నిలుస్తుంది. ఈ యూనిట్ రాష్ట్రంలో ఏరోస్పేస్, రక్షణ పరిశ్రమలకు కొత్త ఊపును అందిస్తుంది. స్థానిక సంస్థలకు సాంకేతిక అభివృద్ధి, వ్యాపార అవకాశాలను సృష్టిస్తుంది. ఈ ప్రాజెక్ట్ ద్వారా యూపీ డిఫెన్స్ కారిడార్ భారత్ యొక్క రక్షణ తయారీ రంగంలో కీలక కేంద్రంగా రూపొందుతోంది, ఇది జాతీయ భద్రత, ఆర్థిక అభివృద్ధికి దోహదపడుతుంది. అదనంగా, ఈ యూనిట్ భవిష్యత్తులో ఇతర రక్షణ పరికరాల ఉత్పత్తిని కూడా చేపట్టే అవకాశం ఉంది, ఇది రాష్ట్రాన్ని రక్షణ ఆవిష్కరణల కేంద్రంగా మార్చవచ్చు.



# మాకో పదవి... నేతల కోసం నిరీక్షణ..




**కరీంనగర్, మే12( వెలుతురు):**
కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీలో పదవుల కోసం నాయకులు గాంధీభవన్, మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. పార్టీ జిల్లా అధ్యక్ష, కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జి పదవులు దక్కించుకునేందుకు ఎవరిస్థాయిలో వారు పైరవీలు ప్రారంభించారు.ఎలాగైనా అవకాశం కల్పించాలని పార్టీ అగ్రనేతలను ప్రసన్నం చేసుకునేందుకు గాంధీభవన్, మినిస్టర్ క్వార్టర్సకు పరుగులు తీస్తున్నారు. పదేళ్లపాటు ప్రతిపక్షంలో ఉండి పోరాటాలు చేసిన తమకు ఇప్పుడు తప్పకుండా అవకాశం కల్పించాలని కోరుతున్నారు. కష్టకాలంలో పార్టీలో కొనసాగిన తమకు అవకాశమిస్తే పార్టీని మరింత లోపేతం చేస్తామని ధీమాగా ఉన్నారు.అధ్యక్షుడిగా ఉన్న మనకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పదవీకాలం పూర్తయింది. కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జి వెలిచాల రాజేందర్రావు, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేసిన అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి, హౌజ్ ఫెడ్ మాజీ చైర్మన్ బొమ్మ శ్రీరాంచక్రవర్తి, మెన్నేని రోహిత్ రావు, పత్తి కృష్ణారెడ్డి, వైద్యుల ఆంజన్ కుమార్, కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి అశావహుల జాబితాలో ఉన్నారు.వీరితోపాటు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కూడా ఈ పదవి చేపట్టేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జి పురుమల్ల శ్రీనివాస్ ను పార్టీ క్రమశిక్షణ సంఘం ఇటీవలే సస్పెండ్ చేసింది. తరచుగా అగ్రనేతలపై విమర్శలు గుప్పిస్తున్నారన్న కారణంతో ఆయనపై వేటు వేసిన సంగతి తెలిసిందే.దీంతో ఈ పోస్టు ఖాళీ అయింది. ఈ స్థానం కోసం అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి, వెలిచాల రాజేందర్ రావు, ఆకారపు భాస్కర్ రెడ్డి పోటీ పడుతున్నారు. అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి ఇటీవలి గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో స్వల్ప వ్యత్యాసంతో ఓడిపోయిన నేపథ్యంలో తనకు డీసీసీ ప్రెసిడెంట్, కరీంనగర్ నియోజకవర్గ ఇంచార్జి పదవుల్లో ఏదో ఒకటి ఇవ్వాలని పట్టుదలగా ఉన్నారు.గత ఎన్నికల సమయంలో తనకు అసెంబ్లీ టికెట్ ఇవ్వలేదని, కనీసం పార్టీ అసెంబ్లీ పార్టీ బాధ్యతలు అప్పగించాలని కోరుకున్నారు. కరీంనర్ పార్టీకి నగర అధ్యక్షుడిగా కొనసాగుతున్న కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి తనకు పదవి కావాలని అధిష్టానాన్ని కోరకున్నా బాధ్యతలు అప్పగిస్తే చేసేందుకు సిద్ధంగా ఉన్నారు. పార్టీ అధికారంలో లేని కాలంలో నగర అధ్యక్షునిగా సేవలందించిన పేరు ఆయనకు ఉంది.ఇదిలా ఉంటే పార్టీ పార్లమెంట్ ఇంచార్జి వెలిచాల రాజేందర్రావుకు కరీంనగర్ అసెంబ్లీకి సంబంధించిన ఇందిరమ్మ ఇళ్ల జాబితాను సిద్ధం చేసే బాధ్యతను అప్పగించినట్లు తెలిసింది. ఆయన పార్టీ జిల్లా అధ్యక్ష పదవి ఆశిస్తున్న క్రమంలో ఈ బాధ్యతలు అప్పగించడంతో ఆయనకు పదవి ఖాయమన్న ప్రచారం జరుగుతుంది.ఇటీవల గాంధీ భవన్ వద్ద ఆయన అనుచరులు పార్టీ అగ్రనేతల ఎదుట బలప్రదర్శన కూడా చేశారు. పోటీ తీవ్రంగా నెలకొన్న నేపథ్యంలో పార్టీ పదవులు ఎవరికి దక్కుతాయన్న ఆసక్తి కాంగ్రెస్ పార్టీలో నెలకొంది.



# నాగార్జునతో ఛాన్స్ మిస్ చేసుకున్న కాజల్

టాలీవుడ్‌లో మంచి గుర్తింపు సంపాదించుకున్న నటీమణులలో కాజల్ అగర్వాల్ ఒకరు. ఇప్పటి వరకు ఎన్నో సినిమాలతో, అద్భుతమైన విజయాలు అందుకున్న ఈ ముద్దుగుమ్మ.. కేవలం తెలుగు సినిమాల్లో మాత్రమే కాకుండా ఇతర భాషలోను దాదాపు అందరు స్టార్ హీరోలతో జతకట్టింది. తన నటన అందంతో ఇండియా వ్యాప్తంగా మంచి క్రేజ్, ఫ్యాన్ ఫాలోయింగ్ దక్కించుకుంది. ఇక పోతే కాజల్ కేవలం హీరోయిన్ పాత్రలు మాత్రమే కాకుండా స్పెషల్ సాంగ్స్ కూడా చేసింది. అయితే తాజాగా ఈ అమ్మడు, నాగార్జునకు సంబంధించిన ఆసక్ఇకర వార్త ఒకటి వైరల్ అవుతుంది..టాలీవుడ్ సీనియర్ స్టార్ హీరోలలో ఒకరైనా నాగార్జున ఇంకా కాజల్ కాంబోలో ఇప్పటివరకు ఒక్క సినిమా కూడా రాలేదు. కానీ వీరిద్దరి కాంబోలో రెండు సినిమాలు మిస్ అయినట్లు- తెలుస్తోంది. నాగార్జున నటించిన 'రగడ' అనే మూవీ చూసే ఉంటారు. ఇందులో అనుష్క, ప్రియమణి హీరోయిన్లుగా నటించారు. అయితే మొదట ఈ మూవీలోని ప్రియమణి పాత్రకు కాజల్‌ను అనుకున్నారట. కానీ కొన్ని కారణాల వల్ల ఆమెను కాకుండా ప్రియమణిని తీసుకున్నారట. ఇక నాగార్జున హీరోగా రూపొందిన 'ది ఘోస్ట్' మూవీ లో కూడా మొదట కాజల్‌ను హీరోయిన్ గా అనుకున్నారట. కానీ అది కుదరకపోవడంతో ఆ సినిమాలో సోనాల్ చౌహాన్ ను హీరోయిన్‌గా తీసుకున్నారు. ఇలా రెండు సార్లు నాగార్జున తో నటించే అవకాశాన్ని కాజల్ మిస్ అయినట్లు- తెలుస్తోంది.


# బెంజ్ సినిమాలో ప్రియామోహన్

లోకేశ్ సినిమాటిక్ యూనివర్స్ నుండి ఇప్పటి వరకు త్రీ మూవీస్ వచ్చాయి. ఖైదీ, విక్రమ్, లియో ఈ మూడింటికీ లోకేశ్ కనగరాజే దర్శకుడు. కథలన్నీ ఆయనవే. కానీ ఫోర్త్ ఇన్‌స్టాల్ మెంట్ మూవీ బెంజ్‌లో కొత్త దర్శకుడికి ఛాన్స్ ఇచ్చాడు లోకీ. రోమియో అండ్ సుల్తాన్ ఫేం బక్కియరాజ్ కన్నన్‌కు బెంజ్‌ను డీల్ చేసే బాధ్యతలు అప్పగించాడు. రాఘవ లారెన్స్ హీరోగా వస్తోన్న ఈ ప్రాజెక్టుకు లోకీ స్టోరీ ఇవ్వడంతో పాటు-.. ప్రజెంటర్‌గా వ్యవహరిస్తున్నాడు. బెంజ్ ఎనౌన్స్ చేసి సిక్స్ మంత్స్ దాటింది. కానీ కూలీ ప్రాజెక్టులో బిజీగా ఉన్న నేపథ్యంలో లోకేష్ కనకరాజ్ బెంజ్ కథకు మెరుగులు దిద్దలేదని తెలుస్తోంది. ఇక ఇప్పుడు అన్నీసెట్ అవడంతో బెంజ్ ను స్టార్ట్ చేసాడు. తాజా అప్డేట్ ప్రకారం నేడు ఈ సినిమాను అధికారకంగా స్టార్ట్ చేసారు. చెన్నై లో షూటింగ్ మొదలు పెట్టారు. బెంజ్‌లో లారెన్స్‌తో పాటు- సీనియర్ హీరో మాధవన్, అలాగే మలయాళ స్టార్ హీరో నివిన్ పౌలీ మెయిన్ లీడ్స్‌గా కనిపించబోతున్నారు. కోలీవుడ్ భామ ప్రియా మోహన్ హీరోయిన్‌గా నటించబోతుంది. బెంజ్ అవుట్ పుట్ మరింత వయెలెంట్‌గా కథ నేపథ్యంలో రానుంది. ఇక ఈ సినిమాకు తమిళ్ నయా మ్యూజిక్ సెన్సేషన్ సాయి అభ్యంకర్ బాణీలు సమకూరుస్తున్నారు. దీని తర్వాత ఖైదీ2ని పట్టాలెక్కించనున్నాడు లోకీ. మరీ బెంజ్ కోసం రోలక్స్ తరహా రోల్ రీ క్రియేట్ చేశాడో, కొత్త క్యారెక్టర్ డిజైన్ చేశాడో చూడాలి.



# నందమూరి కుటుంబంలో మరో తారకరామారావు

నందమూరి హరికృష్ణ మనవడు, జానకీరామ్ కుమారుడు నందమూరి తారక రామారావు హీరోగా పరిచయమవుతున్న విషయం తెలిసిందే. నందమూరి వంశం నాలుగో తరం వారసుడిగా తారక్ ఎంట్రీ- ఇవ్వబోతున్నాడు. ప్రముఖ దర్శకుడు వైవీఎస్ చౌదరి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రం సోమవారం పూజా కార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంభమైంది. ఈ వేడుకకు నారా భువనేశ్వరి, దగ్గుబాటి పురందేశ్వరి, గారపాటి లోకేశ్వరి తదితరులు హాజరయ్యారు. నారా భువనేశ్వరి హీరో హీరోయిన్లపై క్లాప్ కొట్టి వారిని అభినందించారు. అయితే ఈ మూవీ ప్రారంభమైన సందర్భంగా.. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోషల్ మీడియా వేదికగా తారక రామారావుకు శుభాకాంక్షలు తెలిపారు. తారక రామారావు ఇండస్ట్రీలో అడుగుపెడుతున్న సందర్భంగా ఆయనకు నా హృదయపూర్వక శుభాకాంక్షలు. ఎన్టీఆర్ గొప్ప విజయాలు అందుకోవాలని కోరుకుంటున్నానని సీఎం చంద్రబాబు తన పోస్ట్‌లో పేర్కొన్నారు. మూవీ ప్రారంభోత్సవం అనంతరం హీరో తారక రామారావు మాట్లాడుతూ, మా ముత్తాత ఎన్టీఆర్, మా తాత హరికృష్ణ, మా నాన్న జానకీరామ్ ఆశీస్సులు ఎల్లప్పుడూ నాతోనే ఉంటాయని నమ్ముతున్నాను. ఈ రోజు నా కుటుంబ సభ్యులందరూ నన్ను ప్రోత్సహించడానికి ఇక్కడికి రావడం ఎంతో సంతోషాన్నిచ్చింది. ప్రేక్షకుల ప్రేమాభిమానాలే నన్ను ముందుకు నడిపిస్తాయని నమ్ముతున్నాను. ఈ ప్రాజెక్ట్ ప్రకటించినప్పటి నుంచి మీడియా ఎంతో సహకరించింది. వారందరికీ కృతజ్ఞతలని అన్నారు.




# పాన్ ఇండియా పేరుతో వంచన

## అనురాగ్ కశ్యప్ సంచలన వ్యాఖ్యలు



తన వ్యాఖ్యలతో కొత్త వివాదానికి అనురాగ్ కశ్యప్ తెరలేపాడు. ఇటీవల వస్తున్న పాన్ ఇండియా చిత్రాలు అనేవి ఒక పెద్ద స్కాం అని విమర్శించాడు. పాన్-ఇండియా సినిమాలకు కేటాయిస్తున్న భారీ బడ్జెట్‌లు, వాటి నిర్మాణానికి తీసుకుంటున్న ఎక్కువ సమయం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. మంచి కథలు చెప్పడం కంటే కేవలం పెద్ద సెట్‌ల కోసమే ఎక్కువ డబ్బు ఖర్చు చేస్తున్నారని ఆయన విమర్శించారు. 'ఉరి: ది సర్జికల్ ÷-టస్రైక్', 'బాహుబలి', 'కేజీఎఫ్' వంటి విజయవంతమైన చిత్రాల పద్ధతినే ఇప్పుడు చాలా పాన్ ఇండియన్ సినిమాలు అనుసరిస్తున్నాయని కశ్యప్ అన్నారు. ఈ ట్రెండ్ కొత్త ఆలోచనలకు అడ్డుపడుతోందని, కథను చెప్పే విధానం యొక్క నాణ్యతను తగ్గిస్తోందని ఆయన అభిప్రాయపడ్డారు. పెద్ద స్థాయిలో వినోదం అందించడం కంటే బలమైన కథాంశాలపై దృష్టి పెట్టడం చాలా ముఖ్యమని ఈ సందర్భంగా ఆయన నొక్కి చెప్పారు. చాలా సినిమాలు మంచి కథల వల్లే విజయం సాధించాయని, కేవలం 'పాన్-ఇండియా' అనే పేరు వల్ల కాదని ఆయన గుర్తు చేశారు. అయితే కొన్ని పాన్-ఇండియా చిత్రాల విజయాన్ని ఆయన అంగీకరించారు. ముఖ్యంగా ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వం వహించిన 'ఆర్ఆర్ఆర్' సినిమాను ఆయన మెచ్చుకున్నారు. అలాగే, 'స్త్రీ'వంటి సినిమాలు విడుదలయ్యే ముందు పాన్-ఇండియా చిత్రాలుగా గుర్తింపు పొందకపోయినా గొప్ప విజయాన్ని సాధించాయని ఆయన పేర్కొన్నారు. పెద్ద బడ్జెట్‌తో నిర్మిస్తున్న పాన్-ఇండియా సినిమాలలో కేవలం 1శాతం మాత్రమే బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకుంటున్నాయని కశ్యప్ ఆందోళన వ్యక్తం చేశారు. ఎక్కువ కలెక్షన్ల కోసం ఎక్కువ సినిమాలు తీయడం వల్ల సినిమా నిర్మాణ నాణ్యత దెబ్బతింటోందని ఆయన అభిప్రాయపడ్డారు.

# ఎన్టీఆర్ -నీల్ సినిమాలో శ్రద్ధా కపూర్

పాన్ ఇండియా స్టార్ జూనియర్ ఎన్టీఆర్ ప్రశాంత్ నీల్ డైరెక్షన్ లో చేస్తున్న మూవీ షూటింగ్ వేగంగా జరుగుతోంది. మొన్నటి దాకా కర్ణాటకలో ఓ షెడ్యూల్ కంప్లీట్ చేశారు. ప్రస్తుతం ఎన్టీఆర్ ఫారిన్ టూర్ లో బిజీగా ఉన్నాడు. కాగా ఈ మూవీలో హీరోయిన్ గురించి ఎప్పుడూ ఏదో ఒక న్యూస్ వినిపిస్తూనే ఉంది. ఇప్పటికే రుక్మిణీ వసంత్ నటిస్తుందనే టాక్ ఎక్కువగా వచ్చింది. ఆమె పేరుపై ఇంకా కన్ఫర్మేషన్ రాలేదు. ఈ క్రమంలోనే మరో స్టార్ హీరోయిన్ ను ఇందులోని సెకండ్ హాఫ్ కోసం తీసుకుంటున్నారంట. సెకండ్ హాఫ్ లో కీలక పాత్ర కోసం ఆమెను తీసుకుంటున్నట్టు- తెలుస్తోంది. ఆమె ఎవరో కాదు బాలీవుడ్ బడా హీరోయిన్ శ్రద్ధా కపూర్. ఆమెకు ఇప్పటికే ప్రశాంత్ నీల్ స్టోరీ గురించి చెప్పగా దాదాపు ఓకే చెప్పేసిందంట. త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన రాబోతున్నట్టు తెలుస్తోంది. శ్రద్ధా కపూర్ కు అటు- బాలీవుడ్ తో పాటు- ఇటు- సౌత్ లో మంచి ఫాలోయింగ్ ఉంది. ఆమెను ఇందులో తీసుకుంటే బిజినెస్ పరంగా కూడా కలిసొచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. శ్రద్ధా కపూర్ మొన్ననే స్త్రీ-÷-ర2 సినిమాతో భారీ హిట్ అందుకుంది. ఈ పాన్ ఇండియా సినిమాలో ఆమె నటిస్తే మూవీకి మంచి క్రేజ్ పెరుగుతుందని.. హిందీ మార్కెట్ లో ఇది బాగా కలిసి వచ్చే అవకాశాలు ఉన్నట్టు- చెబుతున్నారు.



# మదర్స్ డే రోజు ఆమెకు ప్రత్యేకం

## కవలలకు జన్మనిచ్చిన హాలీవుడ్ నటి అంబర్ హర్డ్

హాలీవుడ్ యాక్టర్ అంబర్ హర్డ్ 2025 మదర్స్ డే సందర్భంగా కవల పిల్లలకు జన్మనిచ్చింది. కుమార్తె అగ్నెస్, కుమారుడు ఓషన్‌లకు జన్మనిచ్చినట్లు- పిల్లల పాదాల



ఫోటోను షేర్ చేస్తూ..తన ఇన్‌స్టాగ్రామ్ లో ఈ శుభవార్తను తెలిపింది. 2025 మదర్స్ డే నాకు ఎప్పటికీ గుర్తుండిపోతుంది. ఎన్నో ఏళ్లుగా నేను నా కుటుంబం కంటున్న కలలు ఈ ఏడాది పూర్తయినందుకు, మాటల్లో చెప్పలేనంత సంతోషంగా ఉంది. ఈ రోజు నేను అధికారికంగా మా 'హర్డ్ గ్యాంగ్'లోకి కవలలను ఆహ్వానిస్తున్నాను. నా కుమార్తె అగ్నెస్ నా కుమారుడు ఓషన్ నా చేతులను నిండుగా ఉంచారు. నాలుగేళ్ల క్రితం నా మొదటి పాప ఊనాగ్‌కు జన్మనిచ్చినప్పుడు, నా ప్రపంచం పూర్తిగా మారిపోయింది. ఎక్కువ ఆనందంతో పొంగిపోవడం సాధ్యం కాలేదు. కానీ ఇప్పుడు నేను మూడు రెట్లు- ఎక్కువ ఆనందంతో ఉన్నాను. నా సొంతంగా నా ఇష్టానుసారం, నా సంతానోత్పత్తి సవాళ్లను అధిగమించి, తల్లి కావడం నా జీవితంలో అత్యంత అద్భుతమైన అనుభవం. ఈ విషయంలో నేను ఈ బాధ్యతను ఆలోచనాత్మకంగా ఎంచుకోగలిగినందుకు ఎప్పటికీ ఆనందంగా ఉంది. ప్రపంచంలోని తల్లులందరికీ, నా కలల కుటు-ంబంతో కలిసి నేను మీకు శుభాకాంక్షలు తెలుపుతున్నాను. ప్రేమతో మీ అంబర్' అంటూ రాసుకొచ్చింది.

# పవన్ కళ్యాణ్ అభిమానుల్లో పెరిగిన జోష్.. కారణం ఏంటంటే..!

ఒకప్పుడు స్టార్ హీరోగా ఓ వెలుగు వెలిగిన పవన్ కళ్యాణ్ ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. 2024 ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికల తర్వాత పవన్ కళ్యాణ్ జనసేన పార్టీ ఎంత ప్రభంజనం సృష్టించిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ప్రజలు ఇచ్చిన తీర్పుతో పవన్ కళ్యాణ్ డిప్యూటీ సీఎం హోదాలో పవన్ కళ్యాణ్ ప్రజలకి చాలా దగ్గరగా ఉంటూ సేవలు అందిస్తున్నారు.నిత్యం ప్రజల మధ్యే ఉంటూ బిజీ బిజీగా ఉంటున్నారు. అయితే ఎన్నికలకు ముందు తాను సైన్ చేసిన సినిమాలు పెండింగ్లో ఉన్నాయి. ఇక ప్రస్తుతం ఆ సినిమాలను పూర్తి చేసేందుకు పవన్ కళ్యాణ్ ప్రయత్నిస్తున్నారు.ఒకొద్ది రోజుల క్రితం హరిహర వీరమల్లు షూటింగ్ పూర్తి చేశారు. ఐదేళ్ల క్రితం ఈ మూవీ షూటింగ్ మొదలు కాగా, కొన్నాళ్లుగా మూవీ చిత్రీకరణ నత్తనడకన సాగుతుంది. అయితే ఎట్టకేలకి ఈ మూవీ షూటింగ్ ఇటీవలే పూర్తైంది. జూన్‌లో చిత్రాన్ని విడుదల చేయనున్నట్టు తెలుస్తుంది. ఇక పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న చిత్రం ఓజి. ఈ మూవీ కోసం ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. పవన్ ఎలక్షన్ ప్రచారంలో పాల్గొన్నప్పుడు, పలు సందర్భాల్లో బహిరంగ సభల్లోనూ ఓజీ, ఓజీ అంటూ ఫ్యాన్స్ నినాదాలు చేయగా, అప్పుడు పవన్ వారిని సున్నితంగా మందలించారు. అయితే ఇప్పుడు ఈ మూవీ షూటింగ్ తిరిగి ప్రారంభం కావడంతో వారిలో జోష్ నెలకొంది. చిత్ర నిర్మాణ సంస్థ డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్ సోషల్ మీడియాలో 'మళ్లీ మొదలైంది.. ఈసారి ముగిద్దాం.' అంటూ అధికారికంగా వెల్లడించింది. దీంతో పవన్ కళ్యాణ్ అభిమానుల్లో జోష్ నెలకొంది. 'సాహో' ఫేం సుజీత్ ఈ మూవీకి దర్శకత్వం వహిస్తుండగా ఇప్పటికే కొంత భాగం షూటింగ్ జరిగింది. ఈ వారమే ఈ మూవీ సెట్స్‌లో పవన్ జాయిన్ అవుతారనే టాక్ వినిపిస్తోంది.డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై దానయ్య 'ఓజీ' మూవీని నిర్మిస్తుండగా.. ముంబయి మాఫియా నేపథ్యంలో క్రైమ్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్నట్లు తెలుస్తోంది. పవన్ కళ్యాణ్ పవర్ ఫుల్ గ్యాంగ్ స్టర్‌గా కనిపించనున్నారు. పవన్ సరసన ప్రియాంక్ మోహన్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. బాలీవుడ్ నటుడు ఇమ్రాన్ హష్మీ నెగిటివ్ రోల్ చేస్తుండగా.. శ్రియా రెడ్డి, అర్జున్ దాస్ తదితరులు కీలక పాత్ర పోషిస్తున్నారు. చిత్రానికి థమన్ సంగీతం అందిస్తున్నారు.

# వందబెడ్స్ ఆస్పత్రిగా పరిగి కమ్యూనిటీ సెంటర్

## హాస్పిటల్ భవనం నిర్మాణానికి మంత్రి దామోదర శంకుస్థాపన



**వికారాబాద్,మే12( వెలుతురు):**
పరిగి కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను వంద బెడ్ల ఏరియా హాస్పిటల్‌గా అప్‌గ్రేడ్ చేస్తున్నట్లు ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ప్రకటించారు. ఈ ప్రాజెక్ట్‌కు సుమారు రూ.26 కోట్ల వ్యయం వెచ్చించి, రెండు సంవత్సరాల్లో కొత్త హాస్పిటల్‌ను ప్రజల సేవకోసం అందుబాటు లోకి తెచ్చే దిశగా వారు చర్యలు తీసుకుంటు-న్నారని తెలిపారు. హాస్పిటల్‌లో అన్ని రకాల స్పెషాలిటీ వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని చెప్పారు. వికారాబాద్ జిల్లా పరిగిలో హాస్పిటల్ భవనం నిర్మాణానికి ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రత్యేకంగా, కిడ్నీ పేషెంట్ల కోసం డయాలసిస్ సెంటర్‌లో బెడ్లు, మిషన్ల సంఖ్య పెంచే పక్రియను ప్రారంభించామన్నారు. హాస్పిటల్‌లో ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటు- చేయడం ద్వారా, రోడ్డు ప్రమాదాలు , ఇతర ఎమర్జెన్సీల్లో ప్రజల ప్రాణాలు కాపాడే సదుపాయాలు అందజేస్తామని చెప్పారు. అంబులెన్స్ సేవలను మరింత మెరుగుపరచేందుకు, కొత్త అంబులెన్స్‌లు తీసుకురావడంపై దృష్టి పెట్టిన మంత్రి, ముఖ్యంగా ఎమర్జెన్సీ రెస్పాన్స్ టైమ్‌ను పది నిమిషాలకు తగ్గించే లక్ష్యంతో పని చేస్తున్నట్లు- చెప్పారు.

ఇటీ-వలే 213 కొత్త అంబులెన్స్‌లను గౌరవ సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారని, భవిష్యత్తులో మరిన్ని అంబులెన్స్లు అందుబాటు-లోకి తీసుకొచ్చే వాగ్దానం చేశారు. పరిగిలో నర్సింగ్ కాలేజీ ఏర్పాటు- చేసే దిశగా పరిశీలన చేపడుతున్నట్లు- మంత్రి తెలిపారు. రాష్ట్రంలో గతేడాది 16 కొత్త నర్సింగ్ కాలేజీలను ప్రారంభించడం, అలాగే గ్రామీణ ప్రాంతాల్లో నర్సింగ్ విద్యను అందించడం, యువతకు దేశం , విదేశాలలో ఉద్యోగ అవకాశాలు అందించేందుకు ప్రోత్సహించడం జరుగుతోందని చెప్పారు. 6956 నర్సింగ్ ఆఫీసర్ పోస్టులను భర్తీ చేసినట్లు-, మరో 2300 పోస్టుల భర్తీ పక్రియ కూడా త్వరలో పూర్తి కానున్నట్లు- వెల్లడించారు. హెల్త్ క్యాంపెయిన్లు నిర్వహించడం, గ్రామీణ ప్రాంతాల్లో ఎన్‌సీడీ (నాన్-కమ్యూనికబుల్ డిసీజెస్) క్లినిక్స్ ఏర్పాటు- చేయడం, అలాగే 4 రీజనల్ కేన్సర్ సెంటర్ల ఏర్పాటు- పై కూడా దృష్టి పెట్టామని చెప్పారు. ప్రజలు తమ ఆహార అలవాట్లను సరిదిద్దుకుని, వ్యాయామం చేయడం ద్వారా వ్యాధుల నుండి రక్షించుకోవాలని సూచించారు. ప్రభుత్వ హాస్పిటళ్ల రూపురేఖలను మార్చి, వాటిని ఆకర్షణీయంగా , పేషెంట్లకు సౌకర్యవంతమైన వాటిగా మారుస్తామని, ఈ కార్యక్రమం ద్వారా మెరుగైన వైద్య సేవలు అందించబడతాయని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, ఎమ్మెల్సీ పట్నం మహేందరె రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విపత్తు సమయంలో సమయస్ఫూర్తి ముఖ్యం

- భయపడకుండా ప్రజల ప్రాణాలు కాపాడాలి
- బమాక్ డ్రిల్ నిర్వహణలో అధికారులకు అవగాహన
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ







**విజయవాడ,మే12( వెలుతురు):**
ఎలాంటి విపత్తు సంభవించినా భయాందోళనలకు గురికాకుండా.. సమయస్ఫూర్తితో వ్యవహరించి సరైన నిర్ణయాలు తీసుకొని తమను తాము రక్షించుకుంటూ ఇతరులకు ఆపన్నహస్తం అందించడం ముఖ్యమని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు... ఈ నేపథ్యంలో అత్యవసర పరిస్థితుల్లో ఎలా స్పందించాలనే దానిపై ప్రజలతో పాటు అధికారులకు అవగాహన కల్పించేందుకు సమన్వయ శాఖల భాగస్వామ్యంతో మాక్ డ్రిల్ నిర్వహించినట్లు కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు.సోమవారం విపత్తు స్పందన, అగ్ని మాపక సేవల శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో మాక్ డ్రిల్ నిర్వహించారు. కలెక్టర్ ఛాంబర్‌కు ఎదురుగా అగ్ని ప్రమాదం సంభవించింది మొదలు నిచ్చెన ఆసరాగా భవనంపైకి విపత్తు స్పందన సిబ్బంది చేరుకొని ప్రమాదంలో చిక్కుకున్న వారిని కిందకు తీసుకొచ్చి, తక్షణ వైద్య సహాయం అందించేందుకు 108 వాహనాల ద్వారా ఆసుపత్రికి తరలించడం, అగ్నిమాపక వాహనం ద్వారా నీటితో మంటలను ఆపడం వరకు మాక్ డ్రిల్ చేశారు. అదేవిధంగా ఇంట్లో గ్యాస్ సిలిండర్ నుంచి మంటలు వస్తే ఎలా నియంత్రించాలనే అంశాన్ని డెమో ద్వారా ప్రదర్శించారు. వంట నూనె ఉన్న బాండీలో మంటలు వ్యాపిస్తే భయపడకుండా వెంటనే ఆ మంటలను ఎలా నియంత్రించాలనే విషయాన్ని కూడా వివరించారు. తడి బట్ట, ప్లాస్టిక్ బకెట్, పిండి వంటివాటితో మంటలను ఆర్పే పద్ధతులను వివరించారు. రోడ్డు ప్రమాదాల సమయంలో రెండు వాహనాలు ఢీకొని వాటి మధ్య చిక్కుకున్న వారిని ప్రత్యేక పరికరాలు ఉపయోగించి బయటకు తీసే విధానాన్ని ప్రదర్శించారు. జిల్లా వైద్య శాఖ ఆధ్వర్యంలో సీపీఆర్, స్ట్రెచ్రర్ వినియోగం, అత్యవసర వైద్యం అందించడంపై అవగాహన కల్పించారు.

అగ్ని ప్రమాదాలు, భూ కంపాలు, వరదలు వంటి విపత్తుల సమయంలో ఒక అధికారిగా సామాజిక బాధ్యతతో తనను తాను కాపాడుకుంటూ ప్రజలను రక్షించడం ముఖ్యమని.. ఈ నేపథ్యంలో విపత్తును చూసి భీతి చెందకుండా సమయస్ఫూర్తితో వ్యవహరించి ఎలా ప్రజల ప్రాణాలు కాపాడొచ్చనే దానిపై మాక్ మాక్ డ్రిల్ నిర్వహించి, అన్ని శాఖల అధికారులకు అవగాహన కల్పించినట్లు- తెలిపారు. విపత్తు స్పందన, అగ్ని మాపక శాఖ అధికారులకు ఎలాగూ అవగాహన ఉంటుందని.. ఇదే విధంగా వ్యవసాయం, ఉద్యాన, పరిశ్రమలు వంటి శాఖల అధికారులు కూడా సరైన అవగాహన కలిగియుండాలనే ఉద్దేశంతో మాక్ డ్రిల్ నిర్వహించినట్లు- తెలిపారు. విజయవాడలో వరదల సమయంలో గౌరవ ముఖ్యమంత్రి కలెక్టరేట్‌లోనే ఉండి సహాయక చర్యలను పర్యవేక్షించారని.. ఆ సమయంలో జిల్లా అధికార యంత్రాంగం విశేష సేవలందించిందని, ఇప్పుడు విపత్తు స్పందనలో వారిలో నైపుణ్యాలు పెంచేందుకు మాక్ డ్రిల్ ఉపయోగపడుతుందన్నారు. అగ్నిమాపక, రెవెన్యూ, పోలీస్, వైద్య ఆరోగ్యం తదితర శాఖల అధికారులు, సిబ్బందితో పాటు- ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ వాలంటీ-ర్ల భాగస్వామ్యంతో మాక్ డ్రిల్స్ నిర్వహిస్తున్నామని, డివిజన్లలోనూ ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు-చేస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. కార్యక్రమంలో డీఆర్‌వో ఎం.లక్ష్మీనరసింహం, విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, జిల్లా అగ్నిమాపక అధికారి (డీఎఫ్‌వో) ఏవీ శంకరరావు, సహాయ డీఎఫ్‌వో కె.వినయ్, ఎస్ఎఫ్‌వో కె.నరేష్, కలెక్టరేట్ ఏవో ఎస్.శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా. కొల్లేటి రమేష్, ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీకళాశాల ఎన్‌సీసీ కోఆర్డినేటర్ డా. డి.యుగంధర్, వివిధ శాఖల అధికారులు, ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# పాక్, టిబెట్‌లలో భూకంపం

- పదికిలోమీటర్ లోతులో ప్రకంపనలు
- ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని వెల్లడి



**న్యూఢిల్లీ,మే12( వెలుతురు):**
పాకిస్థాన్, టిబెట్లలో భారీ భూకంపం సంభవించింది. పాక్‌లో రెక్టర్ స్కేలుపై భూకంప తీవ్రత 4.6 గా నమోదైంది. టిబెట్‌లోనూ భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలు పై భూకంప తీవ్రత 5.7గా నమోదు అయింది. నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీఈ విషయాన్ని వెల్లడించింది. పాక్‌లో భూకంప కేంద్రం 10 కిలోమీటర్ల లోతులో ఉన్నట్లు గుర్తించారు. దీని ప్రభావంతో మరోసారి భూప్రకంపనలు వచ్చే అవకాశం ఉందని ఎన్‌సీఎస్ వెల్లడించింది. పాకిస్థాన్‌లో భూకంపం సంభవించిన విషయాన్ని ఎన్‌సీఎస్ ఎక్స్‌లో పోస్ట్ చేసింది. 'సోమవారం మధ్యాహ్నం 1.26 గంటలకు పాకిస్తాన్‌లోని పలు ప్రాంతాల్లో భూమి కంపించింది. భూకంప కేంద్రం 10 కిలోమీటర్ల లోతులో గుర్తించడం జరిగిందని పేర్కొంది. ప్రపంచంలోనే తరచుగా భూకంపాలు సంభవించే దేశాలలో పాకిస్థాన్ కూడా ఒకటి. ఈ దేశంలోని చాలా ప్రాంతాల్లో భూకంపాలు సంభవిస్తుంటాయి. చాలా శక్తివంతమైన భూకంపాలు సంభవించే అవకాశం ఉంటుంది. పాకిస్థాన్ బౌగోళికంగా యురేషియా, భారతీయ టెక్టోనిక్ ప్లేట్స్ మధ్య విస్తరించి ఉంది. యురేషియన్ ప్లేట్ దక్షిణ అంచున బలూచిస్తాన్, గిరిజన ప్రాంతాలు, ఖైబర్ ఫంఖ్తున్ఖ్వా, గిల్గిట్-బాల్టిస్థాన్ ప్రావిన్స్‌లు ఉన్నాయి. ఇక దక్షిణాసియాలని భారత్ ప్లేట్ వాయువ్య అంచున సింధ్, పంజాబ్, పాక్ ఆక్రమిత జమ్మూ కశ్మీర్ ప్రావిన్స్‌లు ఉన్నాయి. ఈ రెండు టెక్టోనిక్ ప్లేట్స్ ఢీకొనడం వల్ల తరచూ తీవ్రమైన భూకంపాలు సంభవిస్తున్నాయని ఎన్‌సీఎస్ అధికారులు వివరించారు. ఇకపోతే టిబెట్‌లోనూ భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలు పై భూకంప తీవ్రత 5.7గా నమోదు అయింది. సోమవారం తెల్లవారుజాము 2.41 గంటలకు ఈ భూకంపం సంభవించింది. ఇప్పటి వరకు ఎలాంటి ప్రాణ నష్టం లేదని అక్కడి అధికారులు వెల్లడించారు. అర్ధరాత్రి 2.41 గంటల సమయంలో భూకంపం వచ్చినట్లు జాతీయ భూకంప పరిశోధనా కేంద్రం వెల్లడించింది. దేశవ్యాప్తంగా ప్రకంపనలు వచ్చినట్లు పేర్కొంది. మూడు రోజుల కిందట కూడా టిబెట్‌లో భూకంపం వచ్చింది. అయితే, అది రిక్టర్ స్కేల్‌పై 3.7గా నమోదైంది. ఎన్‌సీఎస్ తెలిపిన వివరాల ప్రకారం.. భూకంపం 10 కిలోమీటర్ల లోతులో సంభవించిందని, దీనివల్ల భూకంపం తర్వాత ప్రకంపనలు వచ్చే అవకాశం ఉందని సోషల్ మీడియా ఎక్స్ వేదికగా పోస్టు చేసింది. కాగా మే 8న భూకంపం వచ్చిందని, అది 3.7 తీవ్రతతో ఈ ప్రాంతాన్ని కుదిపేసిందని పేర్కొంది. ఇలాంటి భూకంపాలు భూమి ఉపరితలానికి దగ్గరగా ఎక్కువ శక్తిని విడుదల చేయడం వల్ల లోతైన భూకంపాల కంటే ప్రమాదకరమైనవని, ఇది బలమైన భూప్రకంపనలకు భవన నిర్మాణాలు కూలిపోయి.. ప్రాణ నష్టాన్ని కలిగిస్తుందని ఎన్‌సీఎస్ తెలిపింది. కాగా ఇటీ-వల కాలంలో భూకంపాలు ప్రజలకు తీవ్ర ఆందోళనలు కలిగిస్తున్నాయి. తరచూ ఏదో ఒక దేశంలో భూకంపం సంభవిస్తోంది. ఇటీవలే థాయిలాండ్‌లో సంభవించిన భూకంపం వల్ల తీవ్ర ఆస్తి, ప్రాణనష్టం కలిగింది. కొద్ది రోజుల క్రితమే భారత్, పాకిస్థాన్‌లలో భూమి స్వల్పంగా కంపించింది. అయితే ఎలాంటి ప్రాణ ఆస్తి నష్టం జరగలేదు. తాజాగా టిబెట్‌లో భూకంపం సంభవించింది. అయితే ఇప్పటి వరకు ప్రాణ నష్టం జరగలేదని తెలియవచ్చింది. పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

# ఆక్వాకల్చర్ శాస్త్రవేత్త ఆత్మహత్య

- కావేరిలో డాక్టర్ సుబ్బన్న అయ్యప్పన్ బాడీ





**బెంగళూరు,మే12( వెలుతురు):**
ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ (ఐసిఎఆర్) మాజీ డైరెక్టర్ జనరల్, ప్రముఖ ఆక్వాకల్చర్ శాస్త్రవేత్త డాక్టర్ సుబ్బన్న అయ్యప్పన్ (69) శ్రీరంగపట్నంలోని కావేరి నదిలో శవమై కనిపించారు. ఆయన కనిపించడం లేదని ఆయన బంధువులు రెండు రోజుల క్రితం విద్యారణ్యపురం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. చేపల ఉత్పత్తికి సంబంధించిన నీలి విప్లవంలో ఆయన కీలక పాత్ర పోషించారు. సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ఫ్రెష్‌వాటర్ ఆక్వాకల్చర్ డైరెక్టర్ మరియు నేషనల్ అక్రిడిటేషన్ బోర్డ్ ఫర్ టెస్టింగ్ అండ్ కాలిబ్రేషన్ లాబొరేటరీస్ చైర్మన్ వంటి పదవులను ఆయన నిర్వహించారు. 2022లో దేశం ఆయనను పద్మశ్రీతో సత్కరించింది. డాక్టర్ సుబ్బన్న అయ్యప్పన్ మైసూరులోని విశ్వేశ్వర నగర్ ఇండస్ట్రియల్ ఏరియాలోని అక్కమహాదేవి రోడ్డులో నివసిస్తున్నారు. ఆయన స్కూటర్ నది ఒడ్డున దొరికింది. ప్రాథమిక దర్యాప్తులో అతను మూడు రోజుల క్రితం శ్రీరంగపట్నంలోని సాయిబాబా ఆశ్రమం సమీపంలోని నదిలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడని పోలీసులు తెలిపారు. డాక్టర్ ఎస్ అయ్యప్పన్ మూడు రోజుల క్రితం తన ఇంటి నుండి బయటకు వెళ్లారు. అతను తిరిగి రాకపోవడంతో, అతని కుటుంబ సభ్యులు పోలీసులకు కనిపించడం లేదని ఫిర్యాదు చేశారు. తరువాత పోలీసులు గాలింపులు చేపట్టగా కావేరి నదిలో ఆయన మృతదేహం కనిపించింది. మృతదేహాన్ని పోస్ట్‌మార్టం కోసం మైసూర్‌లోని కెఆర్ ఆసుపత్రికి తరలించారు. మరణానికి కారణం ఇంకా స్పష్టంగా తెలియలేదు.

# రాష్ట్రంలో విద్యుత్ చార్జీలు పెంచం

- జగన్ హయాంలో విద్యుత్ శాఖ దుర్వినియోగం
- వి ద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



**అమరావతి,మే12( వెలుతురు):**
రాష్ట్రంలో విద్యుత్ చార్జీలు పెంచలేదని, పెంచబోమని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ చెప్పారు. కొందరు యాక్సిస్ గ్రూప్ ఫీల్డ్ ఎనర్జీ మీద దుష్ప్రచారం చేశారని, పదే పదే ప్రభుత్వం మీద బురద చల్లే పనులు చేస్తున్నారని మండిపడ్డారు. మాజీ సీఎం వైఎస్ జగన్ తప్పులు శుభ్రం చేయటానికే తమకు -టైం సరిపోతుందని, విద్యుత్ శాఖను ఆయన దుర్వినియోగం చేశారన్నారు. ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. రాయలసీమ, ప్రకాశం జిల్లా ప్రాంతాల్లో రెనేబుల్ ఎనర్జీకి పెద్దపీట వేశాం అని మంత్రి గొట్టిపాటి రవికుమార్ చెప్పుకొచ్చారు.విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ... 'విద్యుత్ చార్జీలు పెంచలేదు, పెంచబోము. కూటమి ప్రభుత్వం, సీఎం చంద్రబాబు నాయుడు కట్టు-బడి ఉన్నాం. యాక్సిస్ గ్రూప్ ఫీల్డ్ ఎనర్జీ మీద దుష్ప్రచారం చేశారు. పదే పదే ప్రభుత్వం మీద బురద చల్లే పనులు చేస్తున్నారు. వైఎస్ జగన్ తప్పులు శుభ్రం చేయటానికే మాకు టైం సరిపోతుంది. విద్యుత్ శాఖను జగన్ దుర్వినియోగం చేశారు. యాక్సిస్ ఎనర్జీకి 5.12 రూపాయలకు పీపీ చేశారు. మేం ఆ నిర్ణయాన్ని వెనక్కు తీసుకుని 4.60 రూపాయలకు పీక్ అవర్స్ లో కూడా విద్యుత్ సరఫరా చేసేలా ఒప్పందం చేశాం. జగన్ ప్రభుత్వం విద్యుత్ శాఖను తమ ఆదాయ వనరుగా మార్చుకుంది. మేం ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసేందుకు కృషి చేస్తున్నాం. రాయలసీమ, ప్రకాశం జిల్లా ప్రాంతాల్లో రెనేబుల్ ఎనర్జీకి పెద్దపీట వేశాం. రెనేబుల్ ఎనర్జీలో దేశంలో రాయలసీమ ప్రాంతం అనుకూలం. తప్పుచేసిన వారికి రెడ్ బుక్ వర్తిస్తుంది. అవసరం లేకుండా ఈ ప్రభుత్వం వారిని ఇబ్బంది పెట్టదు. గతంలో తప్పులు చేసి, అవసరం లేని పనులు చేశారో వారికే రెడ్ బుక్ వర్తిస్తుంది' అని హెచ్చరించారు.

# ద్రోణి ప్రభావంతో తెలంగాణలో వానలు

- హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడి

**హైదరాబాద్,మే12( వెలుతురు):**
ద్రోణి ప్రభావంతో తెలంగాణలో నాలుగు రోజులు వానలు పడుతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఉరుములు, మెరుపులు, భారీ ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, కొత్తగూడెం, ఖమ్మం, ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో గంటకు 40-50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని హెచ్చరించింది. ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ని జారీ చేసింది. మంగళవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, యాదాద్రి భువనగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో గంటకు 40-50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగులు వీస్తాయని.. పిడుగులతో కూడిన వానపడే అవకాశం ఉందంటూ ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది వాతావరణశాఖ.అలాగే నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, సిద్దిపేట, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాల్లో అక్కడక్కడ వానలు కురుస్తాయని తెలిపింది. ఇక బుధ, గురువారాల్లో పలు జిల్లాల్లో 50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో భారీ ఈదురుగాలులు వీస్తాయని ఐఎండీ హైదరాబాద్ హెచ్చరించింది. ఉత్తర తెలంగాణ జిల్లాలతో పాటు- హైదరాబాద్, వికారాబాద్, మెదక్, సంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వానలు పడుతాయని చెప్పింది. ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. అలాగే, పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాపాతం నమోదవుతుందని హెచ్చరించింది.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com